Largest Circulated Daily in Andhra

Simultaneously from Hyderabad & Visakhapatnam

ఈనాడు

భాషాస్వరూపం

...ాన్‌టుడే)

...డిసెంబరు 21 : మన ...ె వివాదాలు ...లెత్తి ...ర్షశతాబ్దాల పాలన నుంచి ...ను మరిన్ని వివాదాలు ...తం మన రాష్ట్రంలో ఒక ...వం ఏర్పడింది. తెలుగు ...చేతులయిందాకా రెండో ...

...ీ నూతన సంవత్సరం కేంద్ర ...ప్రదర్శించడానికి విజయవాడ ...ర్తి సగర్వ ఉపాధ్యక్షుడు శ్రీ ...ండ్ది రూపొందించిన తెలుగు ...మూనాను రాష్ట్ర ప్రభుత్వ ...మోదించింది. ఈ సమూనాలో ...ంలికి నాలుగు చేతులున్నాయి. ...చేతులున్న తెలుగుతల్లి నమూనా ...మ్మలకు గురవుతున్నది. ఆ ...లో ఆనేక లొసుగులుండటం వల్ల ...ంతల్లి ప్రాముఖ్యం తగ్గిందనే ఆరోపణలూ వినవస్తున్నాయి.

లేనే విమర్శ ఉన్నది. అదీకాక అసలు చూసిన వారికి ఎంత ఆనేదావన కలగడం లేదనే వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి.

ఏమైనా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వచ్చినున్న తెలుగుతల్లి చిత్రాల్లోనూ మహా బూట్‌నగర్ వచ్చినున్న తెలుగుతల్లి విగ్రహానికి రెండు చేతులే ఉన్నాయి. కర్నూలు నెల్లూరు, చిత్తూరు, పట్టణ జిల్లాపరిషత్ హాళ్లలోని తెలుగుతల్లి చిత్రాల్లో కూడా రెండు చేతులే ఉన్నాయి.

"మాతెలుగు తల్లికి మల్లెపూదండ" అనే పాట స్వర్గీయ శంకరంబాడి సుందరాచార్యులు ఎన్నో ఏళ్ళక్రిందట రాసినా 1976 వరకు తెలుగుతల్లి మెడలో మల్లెపూదండ పడలేదు. 1976 సంవత్సరం జూన్ 21న రాష్ట్రావతరణోత్సవ సందర్భంగా మహా బూట్‌నగర్ జిల్లాపరిషత్‌వారు తెలుగుతల్లికి ఓరూపమిచ్చి ఆపైన విగ్రహం

దీంచడానికి స్థపతి శ్రీ గణపతి స్థపతికిఅప్పగించారు. ఆయనే తెలుగుతల్లికి ప్రప్రథమంగా ఒక రూపం కల్పించారు. ఆరూపమే విగ్రహంగా రూపందిద్దుకొన్నది. శ్రీ గణపతి స్థపతి రూపొందించినరెండు చేతులతెలుగుతల్లి నమూనాను ఇతర ప్రాంతాలవారు కూడా తమచిత్రాలకు వినియోగించుకొన్నారు. శ్రీ గణపతి స్థపతి రూపొందించిన నమూనాలో తపాలాశాఖ ఒక తపాలాబిళ్లను విడుదలచేసింది. సంగతులనుపస్కరించి ప్రస్తుతం రాష్ట్ర చేతులున్న తెలుగుతల్లినమూనాను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడం వివాదాస్పదమైనది. ఇదివరలో నమూనాను రూపొందించడంకోసం ఎంతో శ్రమ

(మిగతా 24 పేజీలో)

ఉపగ్రహాల పరిస్థితి?

Bala Bandhu

ఈనాడు

భాషాస్వరూపం



ప్రచురణ

ఉషోదయా పబ్లికేషన్స్ ప్రయివేట్ లిమిటెడ్

ఈనాడు కాంపౌండ్, సోమాజిగూడా

హైదరాబాద్ - 500004

EENADU BHASHA SWAROOPAM

First Edition 1981

© Ushodaya Publications Pvt Ltd
Hyderabad 500 004

Price : Rs 25-00

Printed at :
Colorama Offset Printers
Begumpet, Hyderabad 500 016

మా మాట

అభివృద్ధిచెందిన దేశాల్లో ప్రపంచ భాషల్లో వెలువడుతున్న సుప్రసిద్ధ పత్రికలన్నీ ప్రచురణలో, భాషలో తమ తమ ప్రత్యేకతలు ప్రదర్శిస్తున్నాయి. కాని రమారమి 150 సంవత్సరాలుగా తెలుగులో పత్రికలు వస్తున్నా అవి తాము వాడే భాషలోగాని, శైలిలోగాని ఇప్పటికీ తమదంటూ ఒక విశిష్ట రూపాన్ని నిర్ణయించుకోలేదు. నిజానికి భారతదేశంలోని ఏ దేశ భాషా పత్రికా ఈ విషయం పట్టించుకోలేదు.

స్థాపించిన ఆరేళ్ళలోనే 'ఈనాడు' దినపత్రిక అనన్య ప్రచారం సాధించింది. అదే విధంగా పత్రికా భాషగా తెలుగు స్వరూపం నిరూపించటంలో కూడా ప్రథమస్థానం సంపాదించాలనే ఆకాంక్షతో ఈ పుస్తకం ప్రచురిస్తున్నది. ఇందులోని నియమాలను 'ఈనాడు' ఇకముందు పాటిస్తుంది.

ఈ నియమాలను ప్రముఖ భాషా శాస్త్రవేత్త, తెలుగు అకాడమీ సీనియరు డిప్యూటీ డైరక్టరు, డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ రూపొందించారు. వారికి మాధస్యవాదాలు.

ఇది ప్రథమ ప్రయత్నం. జీవద్భాషా వ్యవహారంలో అనుభవం సంపాదించేకొద్దీ దీనికి ఎన్నో మెరుగులు పెట్టవలసి రావచ్చు అయినా పత్రికా భాషగా తెలుగు స్వరూపం నిర్దేశించిన మొట్ట మొదటి శైలీగ్రంథం ఇదే. 'ఈనాడు' కిది గర్వకారణం.

రామోజీరావు

చీఫ్ ఎడిటర్

హైదరాబాద్
1-1-81

విషయసూచి

1.	లక్ష్యం	...	1
2.	అవసరం	...	3
3.	ప్రాథమికసూత్రాలు	...	5
4.	అనువాదపద్ధతి	...	9
5.	లేఖన సంప్రదాయం	...	12
6.	అక్షరప్రకరణం	...	17
7.	రూపవైవిధ్యం	...	20
8.	లింగం	...	25
9.	వచనం	...	28
10.	విభక్తి	...	32
11.	సర్వనామాలు	...	39
12.	విశేషణాలు	...	41
13.	అవ్యయాలు, ఇతరాలు	...	44
14.	సంధి	...	48
15.	క్రియారూపాలు	...	52
16.	పదజాలం	...	64
17.	వాక్యరచన	...	67
18.	విరామచిహ్నాదులు	...	74
	అనుబంధం(సాధారణపదాలు)	...	75
	ఆధారగ్రంథాలు	...	78

1. లక్ష్యం

రమారమి 150సంవత్సరాలుగా తెలుగు పత్రికలు వస్తున్నాయి. అప్పటప్పటి అవసరాలకు తగినట్లు అప్పటికి తోచిన పద్ధతిలో వార్తలు ప్రచురించటమే గాని వార్తా పత్రికను ఒక నియతరీతిలో ప్రచురించే ప్రయత్నాలు జరగలేదు. పత్రికా భాషను నిర్ణితశైలిలో ప్రయోగించే పద్ధతి తెలుగులోనే కాక ఏ దేశభాషలోనూ ఏర్పడలేదు.

ఒక్కొక్క వ్యక్తికి ఒక ప్రత్యేకశైలి ఉండేమాట నిజం. అయితే పత్రికా ప్రచురణ ఎవరో ఒక వ్యక్తి చేయగలిగింది కాదు. అందులోనూ దినపత్రికల విషయంలో అసలు సాధ్యంకాదు. రకరకాల అనుభవాలూ, విద్యా సంస్కారాలూ ఉన్న వ్యక్తులు పత్రికలో పనిచేస్తుంటారు. వారంతా ఒక ప్రాంతంవారుగాని, ఒక కులంవారుగాని, ఒక మతంవారుగాని కారు. విద్య, కులం, మతం, వృత్తి, ప్రాంతం వంటివన్నీ భాషలో భేదాలు తెచ్చిపెట్టేవే. భాషలో ఉన్న ఒకప్రత్యేకత వైవిధ్యంలో ఏకత్వం. భిన్నవ్యక్తులు రాసేభాషలో ఏకత్వం సాధించటం అంటే భిన్నవిధమాండలీకాలనుంచి ఒక సాధారణ భాషాలక్షణాన్ని ఏర్పరుచుకోవటమే. ఒకే పత్రిక భిన్న ప్రాంతాలనుంచి ఏక కాలంలో వెలువడేటప్పుడు ఆ పత్రికా భాషలో సాధ్యమయినంత ఏకరూపత లేకపోతే అది 'ఒకే' పత్రిక అనిపించదు. అందువల అందరూ పాటించవలసిన కొన్ని నియమాలు ఏర్పరుచుకోవాలి. ప్రపంచభాషాపత్రికలన్నింటికీ భాషా విషయకంగా కూడా కొన్ని నియమనిబంధనలున్నాయి. అలాగే 'ఈనాడు'కూ కావాలి.

నియమం చేసినంతసులభంగా పాటించడం సాధ్యపడదు. అందుకు ప్రయత్నం, సాధన అవసరం. నియమంలో గొప్ప ప్రయోజనాలున్నాయి. మొదటి ప్రయోజనం సంయమనం. రెండోది ఏకరూపత. మూడోది 'నాది'అనే భావంనుంచి 'మనది' అనే అభిప్రాయానికి మారటం. నాలుగోది బహుజనసమ్మతి. ఇలా అనేకం.

సంఖ్యాదృష్టిలో భారతీయభాషల్లో తెలుగుది రెండోస్థానం. అయితే తెలుగు వారిలో చదువుకున్నవాళ్ళ సంఖ్య తక్కువ. నూటికి ఇరవై అయిదుమందికన్నా అక్షరాస్యులు లేరు. వాళ్ళందరూ ఒకే కోవకు చెందినవాళ్ళు కారు. సాధారణ పరిజ్ఞానమున్న సామాన్యులకు వార్తలందించే పత్రిక ఎక్కువమందికి అందుబాటులో ఉన్న సులభ సరళ భాషలో ఉండాలి. పత్రికలు స్వయంగా చదవలేక చదివించుకునే వాళ్లు లక్షల సంఖ్యలో ఉన్నారు. వాళ్ళందరికీ అర్థమయ్యే భాష సులభంగా ఉంటే చాలదు. మాండలికభేదాలు వీలయినంత తక్కువగా ఉన్నది కావాలి. అధిక సంఖ్యా

కులకు విపరీతార్థాలు రాకుండా చూసుకోవాలి. లేదా పత్రికకు రాపగిసంత ప్రచారం రాదు. బాగా చదువుకున్నవాళ్లు మెచ్చుకొనే చక్కని భాషకూడా ఉండాలి. అంటే నియమబద్ధత తప్పదు.

వార్తాసేకరణ, ప్రచురణలకు కొన్నిపద్ధతులూ, సంప్రదాయాలూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నాయి. ఆ మూలసూత్రాలకు అనుగుణంగా ఉండే భాషాశైలి నిర్ణయించుకోవటం అవసరం. వాడుకభాషలోకూడా అనేకభేదాలున్నాయి. ప్రయోజనం మీద ఆధారపడి పదజాలం, ప్రయోగం మారుతుంటాయి. పత్రికా ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని అందుకు తగిన భాషారూపాలు ఎన్నుకోవాలి. పదిమంది చేసే పని కాబట్టి పదిరకాలుగా ఉంటే ప్రయోజనంకూడా పలచబారుతుంది.

పత్రికాభాషకు ప్రయోజనాత్మకమైన పద్ధతులు నిర్దేశించే ప్రాథమిక ప్రయత్నమే ఇది. అనుభవం పురస్కరించుకొని ఈ ప్రణాళికను అప్పుడప్పుడు పునర్విమర్శించుకోవలసి ఉంటుంది.

*

2. అవసరం

వార్తా సేకరణ ప్రచురణలు ఒకే సంస్థ చేయటం అరుదు. ప్రపంచంలోని భిన్న ప్రాంతాలనుంచి వ్యక్తుల, స్థలాల, సంస్థల పేర్లు వగైరా వార్తల్లో వస్తాయి. ఆయా దేశాల, జాతుల ఆచార వ్యవహార సంస్కృతులను అనుసరించి వేష భాషల్లో మార్పులుంటాయి. అనేక రంగాల్లో వచ్చిన, వస్తున్న మార్పులకు, పరిశోధనలకు వార్తల్లో స్థానముంది. అందువల్ల ఆయా వ్యక్తి స్థలాదుల పేర్లను నియతపద్ధతిలో ప్రచురించటం అవసరం. కొద్దిపాటిమార్పుతో ఒకవ్యక్తి మరోవ్యక్తి అనిపించవచ్చు. ఒకభాష మరొకటిగా భాసించవచ్చు. ఈ పొరపాటు తప్పించుకోవాలంటే ఏకరూపత (uniformity), నియతి (consistency) పాటించాలి. వీటిని నిరూపించే పట్టికలు పత్రికలకు అవసరం.

అక్షర క్రమం (spelling), సంక్షేపణాలు (abbreviations), బిరుదులు, తేదీలు, విరామ చిహ్నాదులు (punctuation) నిర్దిష్ట పత్రికాభాషకు స్థానిక సంప్రదాయానుసారం సిద్ధపరుచుకోవాలి.

ప్రపంచంలో అనేక పత్రికలు, పత్రికాభాషలూ ఉన్నా ప్రపంచ భాషగా ఉన్న ఇంగ్లిష్‌నుంచి "రాష్ట్రభాష"గా ఉన్న హిందీ/ఉర్దూనుంచి తెలుగు పత్రికలకు వార్తలందుతుంటాయి ఎక్కువగా. శతాబ్దాలుగా సవీన నాగరకతకు, శాస్త్ర విజ్ఞానానికి, వార్తా ప్రచురణకు మనం ఎక్కువగా ఇంగ్లిష్‌మీదనే ఆధారపడ్డాం. అనేక సందర్భాల్లో ఇంగ్లిష్ భాషా సంప్రదాయాలకూ, తెలుగు భాషా సంప్రదాయాలకూ భేదాలున్నాయి. టెలిప్రింటర్ మీద ఇంగ్లిష్‌లో వచ్చిన వార్తలను యాంత్రికంగా అనువదించుకొని ప్రచురించే దురభ్యాసం వల్ల దేశభాషాపత్రికలు రాసే భాషలో సహజత్వం సన్నగిల్లుతున్నది. ఈ అనువాదం కూడా కాలవ్యవధిలేక చేస్తున్నందు వల్ల మక్కీకి మక్కీ అనువాదాలు దొర్లి పత్రికాభాషలోని అనేకవిక్కృతరూపాలు పత్రికలను ప్రజలకు చూరంచేస్తున్నాయి. ఈ ప్రమాదం తప్పించుకోడానికి పత్రికా భాషకు కొన్ని నియమాలు ఏర్పరచుకోవటం అవసరం.

ఒక వాక్యంలో విడమర్చి చెప్పగల ఒకశాస్త్రవిషయాన్ని ఒకే పదంతో గుదిగుచ్చి చెప్పటం కాలధర్మాన్నిబట్టి అవసరం. పారిభాషికపదాల ప్రయోజనం ఈ సంక్షేపణమే. పత్రికలో ఎంతక్లుప్తంగా వార్తలందించగలిగితే అంతస్థలం కలిసి వస్తుంది. కాలంకూడా కలిసిపస్తుంది. అందువల్ల మరికొన్ని విశేషవార్త లందించటం గాని, ప్రకటనలకు చోటు సంపాదించటంగాని సాధ్యపడుతుంది. అంచే పత్రికల వాడుకలో అనేక రంగాల పరిభాషకు స్థానమిచ్చి, క్లుప్తంగా వార్తలందించటానికి

అత్యంత ప్రాధాన్యముంది. పరిభాష నియతంగా ఉండకపోతే ఉద్దేశించిన అర్థమొకటై వాడిన పదం మరొకటై పాఠకులకు విరుద్ధంగా అర్థపవుతుంది. కాబట్టి సర్వసాధారణంగా పత్రికలు వాడే పారిభాషికపదాల పట్టిక ఒకటి సిద్ధంచేసుకోవటం అవసరం.

*

3. ప్రాథమిక సూత్రాలు

ప్రపంచవ్యాప్తంగా పత్రికా రచన (journalism) కొన్ని సిద్ధాంతాలకు కట్టుబడివుంది. మరికొన్ని అనుభవాలు సంపాదించుకొంది. దేశ విదేశాలవారి అనుభవాలు ఆకళించుకొని, మన అవసరాలకు అన్వయించుకోవటంలోనే అభివృద్ధి ఉంది. ఏ సిద్ధాంతమూ, ఏ అనుభవమూ శాశ్వతం కావు. పదే పదే వాటిని సంస్కరించుకోవలసి ఉంటుంది. అయితే కొన్ని మూలసూత్రాలు దేశ కాలాతీతంగా ఉంటాయి. అవి గమనించాలి. ఆయా సూత్రాలను ప్రాధాన్యక్రమంలో నిర్దేశిద్దాం. అవి విధినిషేధాలు రెండూ చెప్తాయి.

1. వార్తాసేకరణలో ఆరు ప్రధానవిషయాలు గుర్తించాలి: ఎవరు (who), ఏమిటి (what), ఎప్పుడు (when), ఎక్కడ (where), ఎందుకు (why), ఎలా (how). అన్ని సందర్భాల్లోనూ ఇవన్నీ దొరకక్కపోవచ్చు. కానీ ఇవన్నీ ఉన్నది పూర్తి సేకరణ. అలాగే వార్తా ప్రచురణలో మూడు ప్రాథమిక పద్ధతులు అవలంబించాలి: పరిశీలన (checking), విశదీకరణ (clarifying), సంక్షేపణ (condensing). వచ్చిన వార్తల్లోని సత్యాసత్యాలను మొదట పరిశీలించాలి. తరువాత వార్త సలుగురికీ అర్థమయ్యే విధంగా రాయాలి. ఆ మీదట రాసిన వాక్యాలను కుదించాలి. ఈ క్రమం ప్రధానం.

2. పత్రికాభివృద్ధికి ప్రధానమైనది స్థలాన్ని, కాలాన్ని సద్వినియోగం చేయటం. అంటే వార్తలను క్లుప్తంగా చెప్పి రకరకాల వార్తలందించగలగటంలో, వీలయినంత త్వరలో వార్తలందించగలగటంలో పత్రిక సమర్థత, ప్రచారం ఆధారపడతాయి. కాబట్టి తొందరగా కుదించి వార్తలివ్వాలి. ఒక సుప్రసిద్ధ పత్రికా రచయిత కుదింపును గురించి పద్యరూపంలో ఇలా చెప్పారు:

"...Cut out all the extra trimmings
Boil it down
Skim it well, then skim the skimmings
Boil it down
When you're sure 't would be a sin to
Cut another sentence into
Send it down and we'll begin to
Boil it down."

3. వార్తాకథనం (news story)లో అనవసర విషయాలకు తావుండకూడదు.

చెప్పదలచిన విషయాన్ని ముక్కుకు సూటిగా, ఆకర్షణకరంగా చెప్పాలి. సరైన మాటలతో చిన్నచిన్న వాక్యాలతో స్పష్టంగా చెప్పవలసినంతవరకే చెప్పాలి. ఒక అమెరికన్ పత్రికా రచయిత్రి ఈ విషయాన్ని మనోహరంగా చెప్పింది :

"A press release should be the length of a woman's skirt, short enough to attract attention and long enough to cover the subject."

4. పూర్తి వార్తను శీర్షికల్లో సూచించవద్దు. పాఠకులు శీర్షికలు మాత్రమే చదివి విషయం గ్రహిస్తే, వారికి మొత్తం పత్రిక చదవాలనే ఉత్కంఠ ఉండదు. పత్రిక చదివించేటట్లు ఉండాలంటే శీర్షికల్లో పూర్తి వార్త తెలియకూడదు.

5. శీర్షికల్లోచెప్పిన విషయాలు ఉపశీర్షికల్లో(sub-heads)పునరుక్తం కాగూడదు.

6. శీర్షిక క్రియాశీలంగా ఉండాలి. స్పష్టతకోసం, మనసుకు హత్తుకొనేలా ఉండటంకోసం శీర్షికలో క్రియాపదం ఉండాలనే పాతసూత్రాన్ని పాటించటం ముఖ్యం. ఎవరో ఏదోచేసినట్లు, ఎక్కడో ఏదో జరిగినట్లు చెప్పటం చాలా మంచిది.

7. శీర్షిక సులభంగా తొందరగా చదవటానికి వీలుగా ఉండాలి. వారంతా చదివించేటట్లుండాలి.

8. శీర్షికలో సాధ్యమయినంత చిన్న మాటలు వాడాలి. శీర్షిక వీలయినంత క్లుప్తంగా కొద్ది మాటల్లో ఉండాలి.

9. వీలయితే శీర్షికలో సంక్షేపణలు (abbreviations) వాడవద్దు.

10. శీర్షికలో సందిగ్ధ వాక్యంగాని, పదంగాని పనికిరాదు.

11. శీర్షికలో అవసరమైతే పెద్దల అభిప్రాయాలు కొటేషన్లలో ఇవ్వాలి. ఇందువల్ల పత్రికాభిప్రాయం బయటపడదు.బాధ్యత తగ్గుతుంది. ప్రమాదం తప్పుతుంది.

12. శీర్షికలో ఆశ్చర్యార్థకాలు వాడవద్దు—విధిలేకపోతే తప్ప. ఆశ్చర్యార్థకం అసమర్థతకు చిహ్నం.

13. ఉపశీర్షికలో ముఖ్యాంశం మాత్రమే ఉండాలి. చిన్నదిగా ఉండాలి.

14. వివరణ (intro/lead) క్లుప్తంగా ఉండాలి. చిన్న చిన్న వాక్యాల్లో ఉండాలి. మహత్తర, బృహత్తర వంటి విశేషణాలు వాడవద్దు. మీకు మహత్తర మయింది పాఠకులకు సామాన్యమనిపించవచ్చు.

15. వాస్తవిక సంఖ్యలు, అంకెలుమాత్రమే ఇవ్వండి. వాటికి విశేషణాలు చేర్చవద్దు. వ్యక్తినిబట్టి మారే విలువలకు విశేషణాలు చేరిస్తే వార్తా కథనం అస్తవ్యస్తంగా ఉంటుంది.

16. సారాంశంగాని (**summary lead**), విషయంగాని (**body**) క్లుప్తంగా చిన్న చిన్న వాక్యాల్లోనే ఉండాలి.

17. పేరాగ్రాఫులు పది పంక్తులకు తక్కువ కాకుండా, పదిహేను పంక్తులకు మించకుండా ఉండాలి.

18. వార్తా కథనం కూడా సంక్షిప్తంగా ఉండాలి. ప్రధానాంశాలన్నీ అందులో ఉండాలి. అందువల్ల అనేకరకాల వార్తలందించటం సాధ్యమవుతుంది.

19. జరుగు వంటి (ఇంగ్లిష్‌లో **get** వంటి) క్రియలను పదేపదే వాడవద్దు. తెలుగులో చిన్న చిన్న క్రియా పదాలు అనేకం ఉన్నాయి. మార్చి మార్చి వాడాలేగాని ఒకే క్రియ వాడకూడదు.

20. కర్మణి ప్రయోగం సాధ్యమయినంతవరకు పరిహరించాలి. ఒకపనిజరిగినట్లు చెప్పటం మంచిది గాని (**active voice** లో), కర్మను కర్తగా చెప్పటం (**passive voice**లో లాగా) మంచిది కాదు. తెలుగులో ఇంగ్లిష్‌లో లాగా **active, passive voices** లేవు. మనది **middle voice.** అందువల్ల ఇంగ్లిష్‌ను అనుకరించి 'బడు' చేర్చిన రూపాలు వాడటం భాషాస్వభావానికి విరుద్ధం.

21. యత్తదర్థక ప్రయోగాలు (**relative constructions**) పరిహరించాలి ('ఎవడైతే...వాడు' వంటివి). ఇంగ్లిష్, హిందీ భాషల్లోలాగా తెలుగులో ఇవి సహజం కావు.

22. పెద్దపెద్ద మాటలు, మామూల పదాలు, 'పాతబడ్డమాటలు' వాడకూడదు. నెలకొను, కైకొను, (విద్య) గరపు, పలువురు మొదలైనవి ఈనాటి వ్యవహారంలో లేని పాతమాటలు.

23. సుదీర్ఘ సమాసాలు, కవితాభాష విధి లేనప్పుడుతప్ప వాడవద్దు.

24. బొమ్మలకిచ్చే వివరం (**caption / legend**) సంగ్రహంగా చిన్నమాటల్లో ఉండాలి.

25. సుదీర్ఘసమాసం చదవటానికి పట్టేకాలంలో నాలుగైదు చిన్నమాటలు చదివి అర్థం చేసుకోవటం సాధ్యం. అందువల్ల చిన్నమాటల్లో చెప్పటమే మేలు.

26. గౌరవ వాచకాలు వాడవద్దు.క్రియాపదం బహువచనంలో ఉంటే సరిపోతుంది. విరుదులు, శ్రీ, శ్రీమతి, కుమారి వంటి ఉపపదాలు వాడవద్దు. అందరి విషయంలోనూ ఈ వివరాలు తెలియవు. తెలుగులో క్రియాపదంద్వారా కావలసినంత గౌరవం చూపవచ్చు.

27. సమాసాలను ఒక్కమాటగానే భావించి ఎడంలేకుండా ముద్రించాలి. 'భారత దేశం' అని ముద్రించవద్దు. మొత్తం మీద ఎన్నోపంక్తుల స్థలం వృథా అవుతుంది. చదివితే ఎక్కడెక్కడకు ఆపుతామో అంతవరకూ ఒక్కమాటగా భావించి ముద్రించాలి. ఒకచోట చెప్పిన వార్తనే మరోచోట చెప్పవద్దు. ఒకే రోజు రెండుమూడుసార్లు భిన్నప్రాంతాలనుంచిగాని, వ్యక్తులనుంచి గాని ఒకే వార్త కొద్దిపాటి మార్పులతో గాని,సవరణలతోగాని వచ్చినాసరే—అంతా ఒకేచోట ప్రచురించాలే గాని భిన్నశీర్షికలతో రెండుమూడు చోట్ల ఒకే వార్త ప్రచురించకూడదు.

29. సంపాదకుల/పత్రికాధిపతుల ఆమోదం/అంగీకారం లేకుండా సొంత అభిప్రాయాలను, దృక్పథాలను ప్రచురించవద్దు. అది నేరం. ప్రమాదం. ఉద్యోగికే కాదు, పత్రికకు కూడా. *

4. అనువాద పద్ధతి

అనువదించటం ప్రధానంగా రెండు విధాలు. ఇతర భాషల నుంచి (source languages) తెలుగులోకి (target language)అనువదించటం సర్వసాధారణమైన మొదటి పద్ధతి. ఇందులో మొదటి భాషను రెండోది అనుసరిస్తుంది. ఒకే భాషలోని జటిలమైన భాషను సులభభాషగా మార్చటం కూడా అనువాదమే. అయితే ఇది మొదటి పద్ధతికన్నా కష్టమేగాని దోషరహితం. మొదటి పద్ధతి పరిశీలిద్దాం.

అనువాదం చేసే వ్యక్తికి రెండు భాషల్లోనూ సమానమైన పరిజ్ఞానం ఉంటే తప్ప అది సరళంగా సాఫీగా జరగదు. సమానత అనేది ఆదర్శమేగాని సాధ్యం కాదు. రెండు భాషలూ ఒకే భాషాకుటుంబానికి చెందినా, ఆయాభాషల వ్యవహర్తల సామాజికసంస్కృతి, విద్యాబుద్ధులూ సమానమైనా– కనీసం సన్నిహితంగా ఉన్నా– అనువాదం సమగ్రంగా సాధ్యం కాదు. అనువాదకుడు మానవుడు కాబట్టి అతని ఆలోచనలు, అనుభవాలు, అభిరుచులూ మూలరచయిత లక్షణాలకన్నా విభిన్నంగా ఉండక తప్పదు. అందువల్ల అనువాదంలో ఆత్మాశ్రయత (subjectivity), కొంత కృతిమత్వం ఉంటుంది. అంటే సిద్ధాంతరీత్యా ఏ మానవుడూ నిర్దుష్టంగా అనువదించలేడు.

భిన్నభాషల్లోని ధ్వనులూ, వర్ణక్రమం, పదజాలం, పదబంధాలు, పద నిర్మాణం, సంధిపద్ధతి, పదక్రమం, వాక్యరచనా అన్నిటా ఒక్కటిగా ఉండవు. భిన్న భాషా వ్యవహర్తల ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంఘిక వ్యవస్థల్లో ఎన్నో విభేదాలుంటాయి. అందువల్ల అనువాదం ఎప్పుడూ సహజంగా ఉండదు. ఆలోచన సరళిలో ఉన్న వైవిధ్యంవల్ల అనువాదం ఎప్పుడూ అతుకుల బొంతగానే ఉంటుంది. భిన్నభాషల పదజాలం మధ్యగాని, పదసంఘటనలోగాని పూర్తి పోలిక ఉండదు. అందువల్ల ఏ వ్యక్తి చేసిన అనువాదమైనా మూలానికి దగ్గరగా ఉంటుందేమోగాని అన్నివిధాలా సమానంగా ఉండదు.

ఆధునికసిద్ధాంతాల ప్రకారం అనువాదం యంత్రసాధ్యమేగాని వ్యక్తి సాధ్యంకాదు. ‘No man ever translates; he always transcreates’ అనేది సిద్ధాంతం. సిద్ధాంతరీత్యా అనువాదం యంత్రసాధ్యమైనా ఈనాటికి లభ్యమైన ఏ అనువాదయంత్రమూ (translating machine) ఆచరణలో నిర్దుష్టం కాలేదు. ఇటువంటి అనేక కారణాలవల్ల ఒక భాషనుంచి మరో భాషకు ఎవరు ఎంత బాగా అనువాదం చేశారనుకున్నా సహజత్వం అసాధ్యంగానే ఉంది.

అన్యభాషలో వచ్చిన వార్తలను కావలసినంత సమయం తీసుకొని చేసే

అనువాదాల విషయంలోనే పైన చెప్పిన అసాధ్యత, కృత్రిమత్వం కొట్టవచ్చినట్లు కనిపిస్తుంటే పరుగులమీద చేసే పత్రికేయుల అనువాదం సంగతి చెప్పనక్కర లేదు-వారెంత మహనీయులైనా. అంచే అనువాదేతరమైన మరోమార్గం అన్వేషించక తప్పదు.

నాగరకభాషలని, ప్రపంచభాషలని, వైజ్ఞానిక భాషలని పేరు మోసిన అంతర్జాతీయభాషల్లో దేంట్లోనయినా చెప్పగలి భావాలను ఆటవిక భాషలని, అనాగరకభాషలని, అలిఖిత భాషలని చెప్పే ఏసామాన్యభాషలోనైనా చెప్పగలమని భాషాశాస్త్రజ్ఞులు నిరూపించారు. ఏ కొత్త భావాన్నయినా, ఎంత జటిలమైన సమస్య నయినా ఒక వ్యక్తి తన మాతృభాషలో పరమసమర్థంగా వ్యక్తికరించగలడు. అందుకొక్కటే అతనికి కావలసిన లక్షణం: అది తన మాతృభాష తనకు రావటం మాత్రమే. పది పన్నెండేళ్ళ వయసొచ్చిన ప్రతిసాధారణవ్యక్తికీ తన మాతృభాషలో విస్పష్టంగా, నిర్దుష్టంగా మాట్లాడగల శక్తి సామర్థ్యాలుంటాయి. వయసు, అనుభవం పెరిగే కొద్దీ నేర్చుకొనేవి కొత్త మాటలు, చేసేవి కొత్త ఆలోచనలూ.

ఒక వ్యక్తి తాను మాతృభాషలో మాట్లాడేటప్పుడు తప్పులు చేయడు. రాసేటప్పుడు చేయవచ్చు. అందువల్ల రాసినదాన్ని సరిచూసుకోవటం ఎంతో అవసరం. స్వతంత్రరచన చేసిన మహాకవులు కూడా (ఉదాహరణకు గోల్డ్‌స్మిత్, గెథే, గురజాడలు) తమ రచనలకు ఎన్నోసార్లు మెరుగులు దిద్దుకొన్నట్లు మనకు తెలుసు. పునారచన సిగ్గుచేటు పనికాదు; గర్వకారణం.

సిద్ధాంతం వదలిపెట్టి, ఇతరభాషల్లో వచ్చిన వార్తలు స్వతంత్రరచన లనిపించేటట్లు రాసే పద్ధతులు, వాటి ఆచరణయోగ్యత పరిశీలిద్దాం. కింద సూచించిన క్రమం పాటిస్తే అనువాదక్లేశం తగ్గి స్వతంత్రరచనలాగా పత్రికాభాష భాసిస్తుంది.

1. టెలిప్రింటర్‌మీద వచ్చిన అన్యభాషా వార్త చదువుతూ మొదట అందులోని ముఖ్యాంశాలు రాసుకోవాలి.
2. రెండోసారి చదివి అందులో ఏమైనా పారిభాషిక పదాలుంటే గుర్తు రాసుకోవాలి.
3. ఇతరభాషలోని ముఖ్యాంశాలను, పరిభాషను మాత్రం అనువదించుకోవాలి.
4. వార్తలోని సారాంశం ఇప్పుడు తెలుసు కాబట్టి, దాన్ని తామే చెపుతున్నట్లు తెలుగులో రాయాలి. ఇందువల్ల మూలంలోని ప్రతిపదానికీ, పదబంధానికీ అనువాదం వెతుక్కోవటం, మూలభాషావాక్యాల్లోని పదక్రమాన్ని (word order) మాతృభాషాపదక్రమంలోకి మార్చుకోవటం అనే బాధలు పోయి

తెలుగు వాక్యరీతి సహజంగా ఉంటుంది. ఒక్క పారిభాషిక పదాలకు మాత్రమే అనువాదం ఉంటుంది. రోజువారీ వాడుకలో వచ్చే పారిభాషిక పదాల పట్టిక సిద్ధం చేసుకొనివుంటే మూలపదాల స్థానంలో తెలుగు మాటలు ప్రయోగించటం తేలిక అవుతుంది.

5. మూలభాషలోని పారిభాషిక సాంకేతికపదాల తర్జుమా కోసం కాలం వృథా చేయవద్దు. మనపట్టికలో ఉన్న మాటలను వాటి స్థానంలో తరవాత ఉంచ వచ్చు. లేనివాటిని తెలుగు లిపిలో రాయవచ్చు.

6. ఒకసారి అనువదించిన తరవాత మూలంలోని ప్రధానాంశాలు వచ్చాయో లేదో సరిచూసుకోవాలి. అంతేగాని మూలంలోని ప్రత్యక్షరం, ప్రతిపదం, పదబంధం తెలుగులోకి వచ్చాయో లేదో పరిశీలించటం, రాకపోతే మక్కీకి మక్కీగా వాటిని తేవాలని ప్రయత్నించటం వృథాశ్రమే కాక అర్థరహిత చర్యకూడా. ఆ తరవాత మూలాన్ని తిరిగి చూడకూడదు.

7. తెలుగులో ఈవిధంగా స్వతంత్రంగా రాసిన వాక్యాలను మరోసారి చదివి భిన్నవాక్యాలుగా మార్చడం, సరైన మాటలు సమకూర్చటం, విషయాన్ని వీలయినంత సంక్షిప్తంగా, సంగ్రహంగా చిన్నమాటల్లో చెప్పటం తరవాతి చర్య. ఈ పని చేసేటప్పుడు మరోభాషలో వచ్చిన వార్తను పోల్చుకో డానికైనా తిరిగి చూడగూడదు.

8. వార్తను పైవిధంగా తెలుగులో తీర్చిదిద్దిన తరవాత శీర్షిక నిర్ణయించాలి. శీర్షికలో వార్తలోని ప్రధాన విషయమేగాని వివరాలు చెప్పగూడదు. శీర్షికా లక్షణాలు మూడో అధ్యాయంలో చూడవచ్చు. *

5. లేఖన సంప్రదాయం

తెలుగులిపి ఉచ్చారణకు చాలావరకు సన్నిహితంగా ఉన్నా కొన్నిధ్వనులకు అక్షరాలు లేవు. కొన్నిటి విషయంలో చాలామంది పొరపాటు పడుతుంటారు. ఒక వరసలో వీటిని పరిశీలిద్దాం.

1. ఉ, ఊ, ఒ,ఓ లకు బదులు వు, వూ, వొ, వోలు కొందరు రాస్తారు. అలాగే ఇ, ఈ, ఎ, ఏ లకు బదులు యి, యీ, యె, యేలు కొందరు రాస్తున్నారు. 'వెనక'ను 'ఎనక' అనుకొని 'యెనక' అని రాస్తున్నారు.ఉచ్చారణలో య, వలు వినిపిస్తాయి గాని రాతలో అచ్చులు వాడటమే మంచిది. య,వ లతో మొదలయ్యే మాటలను అచ్చులతో మొదలు పెట్టి రాసే సంప్రదాయం లేదు కాబట్టి, అందుకు విరుద్ధంగా అచ్చులతో మొదలయ్యే మాటలను య, వలతో రాయటం కూడా మానాలి. అందువల్ల పదస్వరూపం సరిగా నిరూపించటంతో బాటు స్థలంకూడా కలిసివస్తుంది.

2. ఋ, ౠ, ఌ, ౡలు అక్షరమాలలో ఉన్నాయిగాని ఉచ్చారణలో వాటి నెవరూ అచ్చుల్లాగా పలకటం లేదిప్పుడు. ఉచ్చారణలో 'ఋ'ను 'ర్'గానో, 'రు'గానో పలుకుతున్నారు. కృష్ణుడు, ఋషి వంటివి సంస్కృతపదాలని సూచించడానికితప్ప 'ఋ'రాయటంలో మరో ప్రయోజనం లేదు.సంస్కృత మూలం సరిగా తెలీనందువల్ల 'ధృవపత్రం'(ధ్రువపత్రం అనాలి)మొదలై న తప్పురాతలు రాస్తున్నారు. తెలుగు మాటని తెలియక 'కృంగిపోయింది' ('కుర్రింగి' అనాలి: 'కుంగి' అంటే నేటి తెలుగు) మొదలుగా రాస్తున్నారు. అలాగే'రుజువు'(= proof)అనేది పర్షియన్ శబ్దమని తెలియకసంస్కృతీ కరించి 'ఋజువు'అని తప్పుగా రాస్తున్నారు. స్పష్టంగా సంస్కృత శబ్దమని, అందులో అచ్చు 'ఋ' ఉందని తెలియనప్పుడు 'రు' వాడటమే మంచిది. ౠ,ఌ లు ఉన్న మాటలు నేటి తెలుగు వాడుకలోనే లేవు. 'ళ్ళ' ఉన్న ఒకే శబ్దాన్ని పండితులు కూడా 'క్లుప్తం' అనే శతాబ్దాలుగా రాస్తున్నారు.

3. ఐ, ఔల స్థానంలో అయ్, అవ్‌లను తెలుగు మాటల్లో వాడవచ్చు. సంస్కృత పదాల విషయంలోతప్ప ఎలారాసినా ఉచ్చారణలో కొద్దిపాటిభేదం ఉంటుందే గాని అర్థంలో భేదం రానేరాదు. 'ఐంది' అని రాసే బదులు 'అయింది' అని రాయటం మేలు. ఐత్వ, ఔత్వాల ద్వితీయరూపాలు (secondary forms) అచ్చులో పంక్తి కిందికి వచ్చి పంక్తుల మధ్య ఎక్కువ స్థలం తీసుకొంటూ అవి, అవి సాధించే మరో ప్రయోజనం లేదు. కాబట్టి సాధ్యమయినంతవరకు ఐ,

ఔ -ల స్థానంలో అయ్,అవ్-లు రాయటమే మంచిది.వా స్తవానికి 'ఐరావతం' అనే సంస్కృత శబ్దాన్ని 'ఆయ్రావతం'అని రాసినప్పే పలుకుతాం. కేవలం అభ్యాసబలం పల్లనే ఐ, ఔ-లు రాస్తున్నామని గమనించాలి.

తెలుగువారి ఉచ్చారణలో ఉండి అక్షరమాలలో లేని ముఖ్యమైన అచ్చు ఇంగ్లిష్‌లోని 'ఱ'అనే ధ్వని. క్రీ.శ. 11వ శతాబ్దంనుంచీ ఈధ్వని వాడుకలో ఉండటానికి స్పష్టమైన నిదర్శనాలున్నాయి. రోజువారీ వాడుకలో వినిపించే అనేక ఇంగ్లిష్ మాటలవల్ల దీని వాడుక పెరిగింది. 'ఱ' సూచించటానికి రచయితలు మూడురకాల లిపి వాడుతున్నారు. 'ఏ, ఆ, ్య'. ఉదాహరణకు 'చెప్పిరి' అనే క్రియాపదానికున్న నేటి రూపాన్ని 'చెప్పారు, చెప్పేరు'అనీ, 'bank' వంటి ఇంగ్లిష్‌మాటలను 'బాంకు,బేంకు, బ్యాంకు'అనీ రాస్తున్నారు. కొందరి ఉచ్చారణలో హిందీ పద్ధతిన 'బ్రైంక్' అనే వాడుక కూడా ఉంది. 'ఎ, ఏ' లలో సందర్భాన్ని బట్టి ఏదో ఒకటి వాడి,కించ గీత గీసి 'ఱ' ధ్వని సూచించటం భాషావేత్తలు చేస్తున్న పని. ఇది సర్వోత్తమ మార్గం.

'చెప్పారు' అని రాయటమే 'చెప్పేరు' అని రాయటం కన్నా మేలు. ఎందుకంటే కొన్ని ప్రాంతాల్లో 'చెప్పేరు' అనే మాటకు భూతకాలార్థంకాక భవిష్యత్కాలార్థముంది. విపరీతార్థం రాకుండా 'చెప్పారు' అని రాయటమే మంచిది. 'బ్యాంకు' అని రాసినవాళ్లు కూడా 'చెప్యారు' అని రాయటం లేదు. సౌలభ్యం కోసం 'బాంకు' అని రాయడమే మంచిది. 'బేంకు' అని కిందగీతతో సహా రాయటం దినపత్రిక ముద్రణలో ఇబ్బందిగా ఉంటుంది- ఎంత శాస్త్రీయ పద్ధతయినా.

అరసున్న వాడసక్కర లేదు. నిండుసున్నతో వాక్యం మొదలు కాదు. పంక్తి మొదట సున్న రాదు-రాయకూడదు. ఉదాహరణకు 'దేశ'అన్నంతవరకూ ఒక పంక్తి చివర రాసి, రెండో పంక్తి మొదట 'ంలో' అని రాయవద్దు.

చ, జ-అనే రెండక్షరాలనూ వాచనే వద్దు. వాటికి బదులు చ, జ-లు చాలు.

య,వ-లతో మొదలయ్యే మాటలు తప్ప అచ్చులతో మొదలయ్యే మాటలను య,వ-లతో మొదలు పెట్టి రాయవద్దు. కొందరి వాడుకలో'వచ్చు,వొచ్చు, ఒచ్చు' అని ఒకేపదాన్ని మూడు రూపాలతో రాయటం కద్దు. సంధి లేనప్పుడు 'వచ్చు'అని రాయండి. సంధిలో దాన్ని 'ఒచ్చు'తో సమానంగా భావించి 'చేయొచ్చు' అని కూడా రాయొచ్చు. అయితే 'చేయవచ్చు' అని రాయటమే మంచిది.సంస్కృత పదాల విషయంలో ఈ సూత్రం పనికిరాదు.

8. బండిరా (= ఐ) వాడనేవద్దు. 'గ్రంథం' వంటి మాటల్లో కూడా బండిరా రాయనక్కరలేదు.

9. 'ళ' వచ్చే మాటల సంఖ్య తక్కువ. అది ఒత్తుగా వచ్చేవి కొంచెం ఎక్కువ. 'ళ్ళ' ఒత్తు బదులు 'ల్ల' ఒత్తు రాసినా ఉచ్చారణలో పెద్ద భేదం గాని, అర్థంలో మార్పుగాని రాదు. ఉదా : నీళ్ళు-నీల్లు; వాళ్ళు-వాల్లు. ఒకఒత్తు తగ్గుతుంది.

10. కోస్తాలో 'శ, స' లకు, తెలంగాణాలో 'శ, ష' లకు ఉచ్చారణలో పెద్దభేదం లేదు. 'దేశం' అనే మాటను తెలంగాణాలో 'దేషం' అని పలుకుతారు. కాని 'దేశం' అని రాయటమే మంచిది. అలాగే 'భాష'ను 'భాస' అని రాసినా తప్పు లేదుగాని 'బాశ' అంటే మాత్రం తప్పే.

11. 'ష' అనే అక్షరానికి ప్రత్యేకమైన ఉచ్చారణ ఉంది. 'క్ష'అనే సంయుక్తాక్షరానికీ దీనికి ఉచ్చారణలో పెద్ద భేదముంది. కాబట్టి పలకటంలోని మార్పును రాతలో సూచించాలి. ఉదాహరణకు 'ఎలక్షన్, రిక్షా'ను 'ఎలక్షన్, రిక్షా' అని రాయకూడదు. అలాగే 'పక్షం, సాక్షి'వంటి మాటలను 'పక్షం, సాక్షి' అని రాయకూడదు.

12. 'జ్ఞ' అనే సంయుక్తాక్షరాన్ని రాసిన తీరులో ఎవరూ పలకటంలేదు.రకరకాల ఉచ్చారణ ఉంది కాబట్టి 'జ్ఞ' అనే రాసి, ఎవరి అలవాటు ప్రకారం వారు పలకటం మంచిది.

13. ఇంగ్లిష్, హిందీ/ఉర్దూల నుంచి తెలుగులోకి వచ్చిన ఎరువు మాటలను వీలయినంతవరకు అజంతంగా రాయాలి. వ్యక్తుల,స్థలాల పేర్ల విషయంలో వ్యవహారాన్ని బట్టి సంయుక్తాక్షరాలతో ముగిసే వాటిని అజంతాలుగా, ఇతరాలను హలంతాలుగా రాయవచ్చు.

14. ఇంగ్లిష్, హిందీ/ఉర్దూల నుంచి వచ్చిన మాటల ఉచ్చారణలో ఉండి తెలుగులిపిలో లేని మరో ప్రధాన ధ్వని 'f'. దీన్ని పండితులు 'ఫ/ప' అని రెండురకాలుగా రాస్తున్నారు. ముద్రణలో ఇబ్బంది లేకుండా కింది చుక్కనో సున్నానో తొలగించి 'ఫ' లాగా నియతంగా రాయాలి.ఉచ్చారణ సందర్భాన్నిబట్టి పాఠకులే గ్రహిస్తారు.

15. పొల్లుహల్లును పంక్తిమొదట రాయవద్దు. ఉదా : 'పిటిష' అన్నంతవరకు మొదటిపంక్తిలో రాసి, రెండో పంక్తి మొదట 'న్‌లో' అని రాయకూడదు. ఒకవేళ చివరి పొల్లుహల్లుకు మీది పంక్తిలో స్థలం లేకపోతే 'న్లో' అని మొదలుపెట్టండి.

16. తెలుగులో పదాదిన ఙ, ఞ, ణ, ళ-లు రావు. సున్న రాదు.

17. రాతలో సున్న చివర ఉన్న పదాలన్నీ మకారాంతాలే. 'క్లెయిం,గులాం' మొదలైన మాటల తరువాత బహువచన ప్రత్యయం 'లు' చేర్చవలసి వస్తే 'క్లెయిములు, గులాములు' అని రాయాలి. సున్న తరువాత 'లు' రాయటం సరికాదు.

18. లిపిలోని 'సున్న'కు ఉచ్చారణలో స్థానాన్నిబట్టి విలువ మారుతుంది. క, ఖ, గ, ఘ-ల ముందు 'ఙ'లాగా, చ, ఛ, జ, ఝ-ల ముందు 'ఞ'లాగా, ట,ఠ,డ,ఢ-ల ముందు 'ణ' లాగా, త, థ, ద, ధ-ల ముందు 'న'లాగా, ప, ఫ, బ, భ-ల ముందు 'మ' లాగా సున్నకు ఉచ్చారణ ఉంది. కాని కొన్ని అన్య దేశ్య పదాల్లో ఈ సూత్రం సరిపోదు. ఉదాహరణకు. 'చమ్కీ' అనే రాయాలిగాని 'చంకీ' అని కాదు.

19. ఙ కారం 'వాఙ్మయం' వంటి కొన్ని మాటల్లోనే వస్తుంది. 'ఙ,్మ' లుగా విడిగా కంపోజ్ చేయొద్దు.

20. 'ణ' కారం కింద 'ణ' ఒత్తు రాయనక్కరలేదు. 'న' రాసినా సరిపోతుంది. ఉదా : వాణ్ణి/వాణ్ని.

21. ఒత్తక్షరాలు (మహాప్రాణాలు) రెండురకాలు. సంస్కృతంవంటి ఇతర భాషాపదాల్లో వినిపించేవి : 'ఖడ్గం, ఘోరం, ఛత్రపతి, ప్రతిష్ఠ, ధర్మల్ స్టేషన్/యథాతథం, ఫలం, భారతదేశం'. కొన్ని తెలుగు మాటలను నొక్కి చెప్పటానికి ఖ, ఘ-మొదలైన ధ్వనులను వాడటం, రాయటం లేకపోలేదు. 'పేద్ద' మొదలైనవి ఇటువంటివి. ఈ రకం రూపాలు వాడవద్దు. సంస్కృత పదాల్లో కూడా మహాప్రాణంలేనిచోట్ల వాటిని పలకటం కద్దు. ఉదా: ఖర్మ, స్థంభం మొ. వీటిని కూడా 'కర్మ' మొదలుగానే రాయాలి.

22. థ, ధ-లకు రాతలోనూ పలకటంలోనూ దగ్గరి పోలికలున్నాయి. శబ్దస్వరూపం తెలిస్తేనేగాని ఇవి సరిగా రాయలేము. 'కథ' అనాలిగాని 'కధ' కాదు. 'బాధ' అనాలి గాని 'బాథ' అనరాదు. సంస్కృత పద్ధతిలోనే సరిగా రాయాలి. నిఘంటువులు సరైన రూపమిస్తాయి. అర్థం = భావం, డబ్బు, మొదలైనవి అర్ధం= సగం.

23. చ, జ-ల తరవాత ఆ, ఆ, ఊ, ఊ-లు వస్తే ఉచ్చారణ ఒకవిధంగాను, ఇ,ఈ, ఎ,ఏ-లు వస్తే మరోరకంగానూ కోస్తాలో మాత్రమే వినిపిస్తుంది. ఈ భేదం రాతలో చూపనక్కరలేదు. సందర్భాన్నిబట్టి పాఠకులు

గ్రహిస్తారు. "చక్రం/చెక్రం, జడ/జెడ" వంటిచోట్ల రాతలో రెండు రూపాలూ ఉన్నాయి. అందుకు తెలుగువారి భాషా స్వభావాలు రెండూ కారణం కాబట్టి ఎలా రాసినా తప్పులేదు. త (థ) - ద(ధ)ల తరవాత యకారం ఒత్తుగా వచ్చినప్పుడు ఉచ్చారణలో అవి చ (ఛ), జ (ఝ)-ల లాగా వినిపిస్తాయి - కొన్ని ప్రాంతాల వాడుకలో. ఉదా: సత్యం/సచ్యం, పథ్యం/పఛ్యం, పవ్యం/పజ్యం, బాధ్యత/బాఝ్యత : రాతలో మొదటి రూపాలే వాడాలి.

24. ఒత్తులు సక్రమంగా పలకటానికీ, రాయటానికీ భాషాజ్ఞానం కావాలి. కొంపరు చదువుకున్నవాళ్ళ రాతలోనూ 'బాధ్యత'కు బదులు 'భాద్యత', 'బాధ'కు బదులు 'భాద', 'భేదం' అనడానికి 'బేధం', 'బీభత్సుడు'కు మారు 'భీబత్సుడు'వగైరా కనిపిస్తాయి. నిఘంటువులు చూసి దిద్దుకోవాలి.

25. పొల్లుహల్లులు ఉచ్చారణలో మాటచివరవస్తే రాతలో కూడా అలాగే రాస్తే స్థలం కలిసివస్తుంది. ఉన్నాయ్/ఉన్నాఁయి; వస్తాం/వస్తాము (చివరి ఉదాహరణలోని సున్నకు 'మ్' అనే ఉచ్చారణ).

26. సంస్కృతపదాల్లో మాత్రమే వచ్చే విసర్గ ఉచ్చారణలో హకారంతో సమాసమైనా రాతలో నిలపాలి. ఉదా : ముఃఖం, మనఃక్లేశం. *

6. అక్షర ప్రకరణం

ఏ ఇద్దరు వ్యక్తులూ అన్ని సమయాల్లోనూ ఒకే రకంగా పలకరు. ఏ ఒక్క వ్యక్తి ఒకే ధ్వనిని అన్ని సందర్భాల్లోనూ ఒకేరకంగా పలకడు. పలికేటప్పుడు చేసేనాదాన్ని 'ధ్వని' అంటారు. భాషలో అనంతంగా ఉండే ధ్వనులన్నీ రాయటం సాధ్యంకాదు. పలికే ధ్వనులవల్ల అర్థంలోమార్పు వస్తే, ఆ విధంగా అర్థ భేదం కల్పించిన'ధ్వని'ని 'వర్ణం' అని పిలుస్తారు. మచ్చుకు 'కనుక- కానుక; కల-కళ; కలిక - కలికి' అనే జంట మాటల్లోని మొదటి 'అ-ఆ'లు, రెండో 'ల-ళ'లు, మూడో 'అ-ఇ'లు ప్రత్యేక వర్ణాలు. కొన్ని జంటల్లో ఈ మార్పులవల్ల అర్థ భేదం లేకపోవచ్చు. ఉదా : అతడు - ఆతడు, పొక్క-బొక్క మొదలైనవి. అచ్చులని, హల్లులని విడివిడిగా ఉన్న ధ్వనులను కలిపి పలికినా, రాసినా దాన్ని 'అక్షరం' అంటారు. ఉచ్చారణపరంగా అక్షరానికి 'syllable' అని అర్థం; లేఖనపరంగా 'letter' అని అర్థం.

పత్రికాభాష వ్యావహారికమే అయినా వ్యవహారంలో భిన్నవిధాలుగా ఉన్న ధ్వనులన్నిటినీ రాయటం సాధ్యం కాదు కాబట్టి సాధ్యమయినంతవరకు ఉచ్చారణ లోని వర్ణాలకు (ధ్వనులకు కాదు) దగ్గరగా ఉండేటట్లే రాయాలి. రాతలో వచ్చే సాధారణ సమస్యలు కొన్ని పూర్వ ప్రకరణంలో చర్చించాం.ముఖ్యంగా అన్యదేశ్య శబ్దాలను తెలుగులో రాసేటప్పుడు పాటించవలసిన కొన్ని ప్రధాననియమాలివి:

1. ఇంగ్లిష్ తప్ప మిగిలిన యూరపియన్ భాషల్లోను, చైనీస్, జపనీస్ భాషల్లోనూ ట, డ, ణ, ష - అనే వర్ణాలు లేవు. వీటిని తెలుగు లిపిలో త, ద, న, స - లతో సూచించాలి. స్థలాల, వ్యక్తుల పేర్లలో ఈ సూత్రం ముఖ్యంగా పాటించాలి. ఉదా: 'స్టాలిన్' కాదు-స్తాలిన్; 'వోడ్కా'కాదు-వోద్కా; 'గెటే' కాదు- 'గెథే'; 'కరాటే' కాదు-'కరాతే'; 'బాండుంగ్' కాదు-'బాందుంగ్.'

2. పై భాషల మామూలుపదాలు ఇంగ్లిష్ ద్వారా వచ్చాయి కాబట్టి ఇంగ్లిష్ ఉచ్చారణ ప్రాతిపదికగా తీసుకొని ఈ ట,డ,ణ,ష-లను సాధారణ పదాల్లో వాడవచ్చు. ఉదా : 'మదాం' కాదు- మేడమ్ (కాని 'మదాం చాంగ్‌కై షేక్' అనే రాయాలి); 'మెఖికో/మెషికో' కాదు-మెక్సికో; 'దూప్లే'కాదు'డూప్లే'.

3. ఇంగ్లిష్ మాటలను ఆ భాషలోని ఉచ్చారణ ప్రకారమే రాయాలి. లిపి మీద ఆధారపడి రాయకూడదు. ఉదా : 'షికాగో' అనేగాని 'చికాగో' అని రాయవద్దు.

4. ఇంగ్లిష్‌లో నిజానికి అర్థ భేదం కల్పించే హ్రస్వ దీర్ఘ భేదం అచ్చుల్లో లేదు. ఊనిక (stress), తాసం (tone) ఉన్న హల్లిస్వాచ్చులు మనకు దీర్ఘాచ్చుల్లాగా వినిపిస్తాయి. ఉదా: 'ఇంగ్లిష్' అని రాయాలి– 'ఇంగ్లీష్' కాదు.

5. ఇంగ్లిష్ మాటలను తెలుగులోకో, సంస్కృతంలోకో మార్చి చాలాకాలంగా పండితులు వాడి ఉంచే ఆ రూపాలనే వాడవచ్చు. ఉదా: ఆంగ్లం.

6. ఇంగ్లిష్‌తో సహా యూరపియన్ భాషల్లో ద్విత్వ/ద్విరుక్త హల్లులు లేవు. పొల్లు హల్లు చివర ఉన్న ఇంగ్లిష్ మాటలు మాత్రమే సంస్కృత పదాల్లాగా తెలుగులో ద్విత్వాంతాలవుతాయి. ఉదా: **Goddard** అనే వ్యక్తి పేరును 'గొడార్డ్' అని మాత్రమే రాయాలి; 'గొడ్డార్డ్' కాదు.

7. ఇంగ్లిష్ లేఖనంలో సంయుక్తాక్షరాలుండి ఉచ్చారణలో లేకపోయినా, తెలుగువారి వాడుకలో ప్రాంతీయ భేదాలవల్ల ఈ రెండు రకాల ధోరణులూ వినిపించినా, రాతలో అన్ని అక్షరాలూ రాయాలి. చదివేటప్పుడు తమ అభ్యాసం ప్రకారం పాఠకులు చదువుకుంటారు. ఉదా: **judge** 'జడ్జి' అని రాయాలి. 'జజ్' అని పలికేవారు అలాగే పలుకుతారు. ఈ సూత్రం శాస్త్ర సాంకేతిక పదాలకు వర్తించదు. 'పెరోకార్పా'అనాలి. 'ప్టెరోకార్పా' (pterocarpa) కాదు.

8. ఐత్వ, ఔత్వాల వాడుక తగ్గించి, రెంటికీ మించిన ఒత్తులుంటే వాటిని విడదీసి, అన్యదేశ్యాలను తెలుగులోరాయాలి. **Cain** పట్టణం పేరు 'కెయిను' అని రాయాలి గాని 'కైన్' అని కాదు. **County**ని 'కౌంటి' అనికాక 'కవుంటి'అని రాయండి. అలాగే **Gertrude, Shakespeare** వంటి పేర్లను 'గెర్ట్రూడు, షేక్స్పియరు' అని రాయాలి. గెర్ట్రూడ్, షేక్స్పియర్– అని రాయవద్దు. ముద్రణలో పంక్తుల మధ్య స్థలం ఎక్కువవుతుంది.

9. తెలుగులో కొన్ని బంధుత్వ బోధక పదాల్లో తప్ప దీర్ఘాచ్చు తరవాత ద్విరుక్త హల్లు రాదు. ఉదా: నాన్న, బామ్మ మొ.

10. మాటచివర కొన్ని అన్యదేశ్యాల్లో తప్ప సాధారణంగా దీర్ఘాచ్చు రాదు. ఉదా: రేడియో, క్యూ.

11. సమాసాల్లో తప్ప విడిగా స్త్రీవాచకాలు దీర్ఘాంతంగా ఉండవు. ఉదా:కమలా టీచర్, ఇందిరాగాంధి – విడిగా కమల, ఇందిర.

12. తెలుగు మాటల మొదట ద్విత్వహల్లుగాని, సంయుక్తహల్లుగాని రావు.

ఉదా: 'క్రొత్త, గ్రద్ద, త్రుప్పు, ప్రక్క, బ్రతుకు' మొదలైనవి నేటిభాషలో 'కొత్త, గద్ద, తుప్పు, పక్క, బతుకు' అనే రాయాలి. 'వ్రాత'ను 'రాత' అని పలికినట్లే రాయాలి.

13. మొదటి రూపంలో ద్విత్వహల్లున్న మాటలు తద్ధితరూపంలో ఒకహల్లుతోనే ఉంటాయి. ఉదా: 'పరిశుద్ధం' అనే మాటను తద్ధితరూపంలో 'పారిశుధ్యం' అంటే చాలు; మరో ధకారం రాయనక్కరలేదు. అలాగే 'విరుద్ధం-వైరుధ్యం' (వైరుద్ధ్యం-అని రాయవద్దు).

14. చివరి వర్ణం పరుషమైతే (క, చ, ట, త, ప-ల్లో ఏదో ఒకటైతే)మూడక్షరాల తెలుగు మాటల్లోని రెండో అక్షరం కూడా పరుషమే అవుతుంది. ఉదా: 'బతుకు' అనాలిగాని 'బదుకు' అనకూడదు.

15. ఇంగ్లిష్‌లోని 'ఞ' వంటి తాలవ్యధ్వనిని తెలుగులో సూచించేటప్పుడు పీలయినచోట్ల ఆ ధ్వనికి ముందున్న తాలవ్యేతరవర్ణాలను తాలవ్యాలుగానే రాయాలి. ఉదా: 'చేసాడు, చేసేడు' అనికాక 'చేశాడు' అని రాయాలి. ఇది వర్ణసన్నిహితంగా రాసినట్లవుతుంది.

16. పైసూత్రం ఇతరతాలవ్యాచ్చుల విషయంలో, సంస్కృత పదాలవిషయంలో సరిపోదు. ఉదా. 'నివసించు' అనేగాని 'నివశించు' అని రాయకూడదు. అలాగే 'చేసి' అనేగాని 'చేశి' అని రాయకూడదు. *

7. రూప వైవిధ్యం

1. భాషలో రూపవైవిధ్యానికి అనేక కారణాలున్నాయి. ప్రాంత, కుల, మత, వృత్తి భేదాలవల్ల రూపభేదాలు రావటం ఒక తీరు. చారిత్రక కారణాల వల్ల రూపభేదాలు రావటం మరోతీరు. ఉపయోగభేదంవల్ల భిన్నరూపాలు కలగటం ఇంకో తీరు. ఉదాహరణకు 'వచ్చాడు, వచ్చిండు, వచ్చినాడు, ఒఱిపొచ్చాడు' మొదలైన రూపాలు ప్రాంతీయ భేదాలు సూచిస్తాయి. 'లేచాడు, లెగిశాడు' వంటివి కులభేదం సూచించేవి. 'నాకు చెప్పాడు, నాకీ చెప్పాడు', 'దారం తెగింది, దారం విరిగింది' మొదలైనవి మతభేదం సూచిస్తాయి. 'బెండకాయ, మరచక్రం; నాగలి, మడక; పునాది/బునాది/గునాది మొదలైనవి భిన్నకాలాల్లో భిన్నభాషలనుంచిగాని, భిన్నానుభవాలనుంచిగాని పదాలను ఎరువు తెచ్చుకోవటం, సృష్టించుకోవటం అనే చారిత్రక కారణాలవల్ల వచ్చిన రూపభేదాలు. అలాగే చదువుకున్నవారు ఉపయోగించిన పద్ధతిని తార్కికంగాగాని, అతార్కికంగాగాని ఇతరులు పాటించినందువల్ల రూప వైవిధ్యం వస్తుంది. మచ్చుకు సంస్కృతంలోని 'చణక' శబ్దంనుంచి వచ్చిన 'చెనగ' అనే మాట ఎక్కువమంది మాట్లాడుతున్నా 'సెనగ' అనే పండిత వ్యవహారంలో ఉంది; కాని 'చాప' అని చదువుకున్నవారంటే 'సాప' అని ఇతరులంటున్నారు.

2. ఇన్నిరకాల కారణాలవల్ల మాతృభాషలోనే రూపవైవిధ్యం కనిపిస్తుండగా అన్యభాషాప్రభావంవల్ల మరికొన్ని రూపభేదాలు కలుస్తున్నాయి. మచ్చుకు '-దార్' అనే ప్రత్యయం పర్షియన్ నుంచి వచ్చింది. హిందీ/ఉర్దూ పదాలకే చేరుతుంది. ఇప్పుడు కొన్ని తెలుగు మాటలకు కూడా చేరుతున్నది. ఉదా: అమ్మకందారు, కొనుగోలుదారు. అలాగే - వంతం అనే సంస్కృతప్రత్యయం నామవాచకాలను విశేషణాలుగా మార్చడానికి వాడవలసింది (గుణం-గుణవంతం). అయితే దాన్ని తప్పుగా విశేషణాలమీద కూడా కొందరు వాడుతున్నారు(సమర్థం-సమర్థవంతం). తెలుగు బహువచనప్రత్యయం -లు. కొన్ని ఇంగ్లిష్ మాటలను ఎరువు తెచ్చుకొన్నప్పుడు ఆ భాషలోని '-s' అనే ప్రత్యయాన్ని కూడా తెచ్చుకున్నాం. అయితే కొన్ని సందర్భాల్లో ఇందువల్ల అర్థభేదం వస్తుంది. ఉదా:

అ) వాడు రూళ్లు గీస్తున్నాడు- 'రూల్సు' అనకూడదు.
వాడు రూల్సు మాట్లాడుతున్నాడు- 'రూళ్లు' అనకూడదు.

ఆ) రూపాయినోట్లు- 'నోట్సు' కాదు.
నోట్సు రాస్తున్నాడు- 'నోట్లు' కాదు. (ఇక్కడ నోట్సు బహువచన

రూపమని నిర్ధారణగా చెప్పలేం;
'నోట్' అని ఏకవచన రూపమే
వాడితే అర్థం మారుతుంది)

3. పైపిగాక తెలుగులోనే ప్రాంతభేదాలపల్లకూడా కొన్ని రూపాలకు వ్యాకరణార్థ భేదం కలుగుతున్నది. ఉదా: 'చెప్పేను' అని రాస్తే కోస్తాలో నేను వాడు తరవాతి కాలంలో చెప్పవచ్చును అని అర్థం. అన్ని ప్రాంతాల్లో ఆ అర్థం రాదు. 'వస్తున్నది' అంటే రావటం జరుగుతున్నదనే అర్థం. కొన్నిచోట్ల 'వస్తోంది' అంటేగాని ఆ అర్థం రాదు. వాక్యాల్లో కూడా ఈ కష్టముంది. 'నాకు చెప్పాడు/ నాకు అన్నాడు'. రెండోవాక్యం కొన్నిచోట్ల మొదటివాక్యం అర్థంలోనే వాడ్తారు. ఇతరప్రాంతాల్లో ఆ వాక్యం తప్పు. కొన్నిచోట్ల సహజంగా ఉండే కొన్ని మాండలిక పదాలు ఇతర ప్రాంతాల్లో అశ్లీలమనిపిస్తాయి. ఉదా: గుంట, దొబ్బు, ఎత్తు ('గుడ్డ లెత్తండి'), సరుకు మొదలై సవి. వీటిని వాడకూడదు.

4. శబ్దస్వరూపం, అర్థం – ఈ రెంటికీ ఉన్న సంబంధం తెలియసందువల్ల చేసే అప ప్రయోగాలవల్ల వచ్చే రూపవైవిధ్యం అపారంగా ఈనాడు పత్రికాభాషలో కనిపిస్తున్నది. వ్యవహారం రెండు రకాలు: (1) శిష్టవ్యవహారం (ఇది అనేక గ్రంథాలు చదివినవారి వాడుక), (2) లోకవ్యవహారం (ఇది చదివీ చదవనివారి వాడుకేగాని ఇందులో అంతులేని అనుభవం ఉంది). లోకం, శాస్త్రం చూసిన, చదివిన వాడే పండితుడు. వ్యవహారజ్ఞానలోపంవల్ల, వచ్చీరాని సంస్కృతపదం వాడితే గంభీరంగా ఉంటుందనే దుర్బ్రమవల్ల వచ్చిపడ్డ రూపవైవిధ్యం అంతటినీ ప్రపర్శించటం సాధ్యంకాదుగాని, వందల వేలసార్లు తప్పుగా ప్రయోగిస్తున్న కొన్నిమాటలు, వాటి సరైనరూపాలు కొన్ని ఉదాహరించటం సాధ్యమే.

5. ఈ విధమైన వైవిధ్యం అనంతం. అందువల్ల ఏరూపం ప్రామాణికమనే ప్రశ్న సహజంగా వస్తుంది. 'పదుగురాడు మాట పాటియై ధరజెల్లు' ననే పద్యం ఇందుకు సరైన సమాధానం.లోకవ్యవహారం గ్రహించి దురర్థంగాని, విపరీతార్థంగాని, ఇతరార్థంగాని రాకుండా మాటలు ప్రయోగించాలి. ఒకభాష వాడుకలో ఉండగా ఆనుక్షణం మారుతూ ఉంటుంది. అందువల్ల ఏవో కొన్నిసూత్రాలు రాసి భాషను నిబంధించటం సాధ్యపడదు. భాషలో ప్రస్తుతం చదువుకొన్నవారి వ్యవహారధోరణిలో ఉన్న సాధారణలక్షణాలు సూచించటం సాధ్యం. అందుకు లోకశాస్త్ర వ్యవహారాలే ప్రమాణం.

6. ఈనాడు పత్రికల్లో సాధారణంగా వస్తున్న కొన్ని 'రూపవైవిధ్యాలు' (= శబ్దార్థదోషాలు) చూపి వాటిలో ఏది ప్రామాణికమో సూచిస్తున్నాం. (ప్రతి

సందర్భంలోనూ కారణాలు వివరించటం భాషా చరిత్రను నిరూపించినంత విస్తృతం కాబట్టి ఆ పని చేయటం లేదు).

ప్రయోగం	...	ప్రామాణికం
ఉత్సవ వేడుకలు	...	ఉత్సవాలు/వేడుకలు
యాత్రీకులు	...	యాత్రికులు
నావికాదళం	...	నౌకాదళం
పటిష్టత	...	పటిష్ఠత
అధిష్టానవర్గం	...	అధిష్ఠానవర్గం
స్థంభం	...	స్తంభం
స్థంభన	...	స్తంభన
ప్రతిష్థంభన	...	ప్రతిష్టంభన
స్వతంత్రం	...	స్వతంత్రత/స్వాతంత్ర్యం
దినవేడుకలు	...	దినోత్సవాలు
ఉధృతం	...	ఉద్ధతి; తీవ్రత
నూతన మెళకువ	...	కొత్త మెళకువ
యజమాన్యం	...	యాజమాన్యం
రాష్ట్ర వ్యాపితం	...	రాష్ట్ర వ్యాప్తం
జనాభావిస్ఫోటకం	...	జనవిస్ఫోటనం
మృత్యుకౌగిలి	...	చావుకౌగిలి/మృత్యు పరిష్వంగం
ఐక్యత	...	ఐక్యం/ఏకత
ఆఘాతం	...	ఆఘాతం
శిక్షణాకేంద్రం	...	శిక్షణకేంద్రం
ప్రశ్నాపత్రాలు	...	ప్రశ్నపత్రాలు
ఉదహరించు	...	ఉదాహరించు
సాంప్రదాయం	...	సంప్రదాయం
ధృవపరుచు	...	ధ్రువపరుచు
విద్యుద్ఘాతం	...	విద్యుదాఘాతం
కైవశం	...	కైవసం/అధీనం
విదురుడు	...	విధురుడు (=భార్యలేనివాడు)
ప్రయాణీకులు	...	ప్రయాణికులు
వివక్ష	...	విచక్షణ
అధిష్టించు	...	అధిష్ఠించు
జాతీయకరణ/జాతీయం	...	జాతీయీకరణ
మోహమాటం	...	మొహమాటం/(మొగమోటమి)
మరమ్మత్తు	...	మరమ్మతు
మంజూరీ	...	మంజూరు

విచక్షణారహితం	...	విచక్షణరహితం
ముమ్మర సహాయం	...	అధిక సహాయం
స్వయం పరిశ్రమలు	...	సొంత పరిశ్రమలు
నిర్ధిష్టం	...	నిర్దిష్టం
సుష్టు	...	సుష్ఠు
సౌష్టవం	...	సౌష్ఠవం
సభాకమిటీ	...	సభాసంఘం
ఉద్దేశ్యం	...	ఉద్దేశం
వయోపరిమితి	...	వయఃపరిమితి
మనోక్లేశం	...	మనఃక్లేశం
ఏకఛత్రాధిపత్యం	...	ఏకచ్ఛత్రాధిపత్యం
సెషన్	...	సెక్షన్
ఎలక్షన్	...	ఎలక్షన్
భూమిస్వాధీనం	...	భూస్వాధీనం
చారిత్రాత్మకం	...	చరిత్రాత్మకం/చారిత్రకం
జలదిగ్బంధం	...	జలమయం
ప్రతిష్టాపన	...	ప్రతిష్ఠాపన
పరస్పరమార్పు	...	మార్పిడి/వినిమయం
సామాగ్రి	...	సామ్రగి
అధికార ఆశ్రద్ధ	...	అధికారనిర్లక్ష్యం
కించుత్తు	...	కించిత్తు/కొంచెం
విల్లంబులు	...	విల్లమ్ములు
జ్యోతిష్కుడు	...	జోస్యుడు/జ్యోతిషుడు
పునర్విలీనం	...	పునరేకీకరణ/ఏకీకరణ
సాంఘికవ్యతిరేకం	...	సంఘవ్యతిరేకం
శక్తివంతం	...	శక్తిమంతం
గౌరవనీయ(ం)	...	మాన్య(ం)/ గౌరవప్రద(ం)
భీభత్సం	...	బీభత్సం
సమర్థవంతం	...	సమర్థం
తాత్కాస్థాయి	...	తాత్కాలికం
కుటుంబీకులు	...	కుటుంబికులు
ఘటన	...	సంఘటన
శోభన(పు)కార్యం	...	శోభనం/కార్యం
ఆధిక్యత	...	ఆధిక్యం/అధికత
ఉదాశీనం	...	ఉదాసీనత/ఔదాసీన్యం
విద్యుత్తీగలు	...	విద్యుత్తంత్రులు
పదకం	...	పథకం

వర్గకీచులాటలు	...	వర్గవైషమ్యాలు
స్వాతంత్రతదినం	...	స్వాతంత్ర్యదినం
సంచయిక పథకం	...	సంచయన/సంచాయక పథకం
పరాకాష్ట	...	పరాకాష్ఠ
నిరక్షతా నిర్మూలన	...	నిరక్షరాస్యతానిర్మూలన *

8. లింగం

తెలుగులో లింగం అర్థభేదం మీద ఆధారపడ్డదేగాని వ్యాకరణసిద్ధంకాదు. పురుషలను చెప్పే మాటలు 'మహత్తులు'; తక్కినవి 'అమహత్తులు'. కేవలం స్త్రీలను సూచించేవి 'మహతీవాచకాలు . కొన్ని మాటలు ముఖ్యంగా బహువచనంలో స్త్రీ పురుషవాచకాలు. వాటిని 'మహన్మహతీవాచకా' లంటారు.ఇంగ్లిష్,సంస్కృతం, హిందీ వంటి భాషల్లోని లింగప్రణాళిక మరోవిధం. ఇంగ్లిష్‌లో దేశవాచకాలు స్త్రీలింగంలో, జర్మన్‌లో పుంలింగంలో ఉంటాయి. తెలుగులో అవి అమహత్తులు. ఇంగ్లిష్‌లో moon, ship స్త్రీలింగపదాలు. సంస్కృతంలో మొదటిది పుంలింగం. రెండోది స్త్రీలింగం. తెలుగులో మొదటిది మహత్తు. రెండోది అమహత్తు. ఒకే అర్థంలో వచ్చే 'భార్యా, దారః, కళత్రమ్' అనే సంస్కృతపదాలు క్రమంగా స్త్రీపుంనపుంసక శబ్దాలు. తెలుగులో ఇవన్నీ అమహత్తులే. తెలుగులోని లింగ లక్షణాల్లో ముఖ్యంగా గుర్తించవలసినవి ఇవి :

1. కొన్ని సందర్భాల్లో తెలుగుమాటల ప్రయోగం లింగం మార్పుతో ఉంటుంది. ఉదా : ప్రభుత్వం నిర్ణయించింది : ప్రభుత్వంవారు నిర్ణయించారు. కర్త లింగాన్నిబట్టి క్రియారూపం తెలుగులో మారుతుంది. కాబట్టి మొదటి వాక్యంలోని 'ప్రభుత్వం' అమహత్తు. రెండో వాక్యంలో అది మహన్మహతి. రెండూ సరైన ప్రయోగాలే. 'కుక్క మొరిగింది' అంటాం. అయితే వెక్కిరింతకో, వేళాకోళానికో 'కుక్కగారు' అనివాడితే క్రియాపదం 'మొరిగారు' అని మార్చితీరాలి.

2. కొన్ని వాడుక మాటల్లో మొదట లేకపోయినా ఇటీవల అర్థభేదం వచ్చి లింగం మారింది. ఉదా: టీచర్ = పంతులమ్మ (టీచర్ వచ్చింది/వచ్చారు - ఏక బహువచనాల్లో). ఇక్కడ 'వచ్చారు' గౌరవవాచకమేగాని కేవలం బహువచనం కాదు.

3. నామవాచకం, దాని విశేషణం ఒకే లింగంలో ఒకే వచనంలో ఉండాలన్న నిబంధన సంస్కృతానికేగాని తెలుగుకు పూర్తిగా వర్తించదు. ఈ నియమం పాటించేవాళ్లు పాతకాలపువాళ్లు. ఉదా : ఆ విద్య ఉత్తమ; ఆ విద్య ఉత్తమం (రెండోవాక్యం ఇప్పటి వాడుకలోది). 'ఉత్తమమైన విద్య' అని రాయటం నేటి తెలుగు పద్ధతి. 'ఉత్తమ అయిన విద్య' కాదు. 'సీత శృంగారిణి' అని సంస్కృత పద్ధతిలో చెప్పనక్కరలేదు. 'సీత శృంగారి' అంటే తెలుగులో చాలు. '-అయిన' ముందు చేర్చకుండా నామాఖ్యాతం (noun predication) చేయవచ్చు. ఉదా: అది ఉత్తమ విద్య/ ఆ విద్య ఉత్తమం.

4. కర్తగా ఉన్న నామవాచకం ఏకవచనంలో ఉన్నా, స్త్రీవాచకమైనా, మహత్తయినా వాక్యంలోని క్రియ బహువచనంలో రాయటం మర్యాద. ఉదా: నెహ్రూ ఇలా అన్నారు. ఇందిర కాదన్నారు. క్రియాపదంలోని బహువచనం లింగభేదం సూచించదు కాబట్టి స్త్రీపురుషవాచకాలను మర్యాదపూర్వకంగా చెప్పగలం.

5. శ్రీ, శ్రీమతి, కుమారివంటి ఉపపదాలను అందరి విషయంలోనూ – ముఖ్యంగా విదేశీయుల విషయంలో–అన్ని సమయాల్లోనూ సూచించటం సాధ్యపడదు. కాబట్టి నిరుపపదంగా వ్యక్తి నామధేయం ఏకవచనంలో రాసి, క్రియాన్వయంలో మహన్మహతీ బహువచనం వాడి, లింగ విచక్షణ మరుగున పెట్టటం మంచిది. మర్యాదకు లోపం రాదు కాబట్టి ప్రమాదం లేదు. ఉపపదాలు వాడి లింగనిర్దేశం చేయవద్దు. తప్పుగా రాయటం కన్నా రాయకపోవటమే మేలు.

6. 'మహత్తు' అని సూచించడానికి చాలా తెలుగు మాటలకు ఏప్రత్యయమూ చేరదు. సందర్భమే లింగనిర్దేశం చేస్తుంది. ఉదా: తండ్రి, అన్న, అయ్య.

7. కొన్ని మాటలకు–ముఖ్యంగా సంస్కృతంనుంచి వచ్చిన ఎరువు మాటలకు డు,వు ప్రత్యయాలు మహత్తులని సూచిస్తూ చేరుతాయి. ఉదా: రాముడు, విష్ణువు. అయితే 'అమ్మడు' మొదలైనవి అమహత్తులేనని గుర్తించాలి. 'అమ్మ' వంటి అమహత్ ప్రత్యయాలు చేరికూడా పురుషవాచక శబ్దాలు ఏర్పడటం కద్దు. ఉదా: కృష్ణమ్మ. కొన్ని కులాల స్త్రీలపేర్ల చివర 'రావు' వంటి పురుషవాచకాలు కూడా చేరవచ్చు. ఉదా: చిన్నమ్మారావు (ఆమె 'రావు'గారి భార్యకారు; ఆమె పేరే అది).

8. హిందీ/ఉర్దూ నుంచి తెలుగులో ప్రవేశించిన మహత్తుల చివర డు-వు-లు చేర్చటంగాని, సంస్కృత పద్ధతిలో స్త్రీప్రత్యయాలు చేర్చటంగాని తగదు. ఉదా: 'జమీందార్'అనండి గాని 'జమీందారుడు' అనవద్దు. 'జమీందారిణి' వంటి స్త్రీవాచకం వినిపిస్తుందిగాని 'అమ్మకందారిణి' వంటి మాటలు వాడుకలో లేనేలేవు.

9. 'ప్రధాని, మంత్రి' వంటి కొన్ని పదాలిప్పుడు స్త్రీపురుషవాచకాలుగా వాడుతున్నారు. 'ప్రధానమంత్రిణి, మంత్రిణి' వంటి రూపాలు వాడవద్దు.

10. సమాసాల్లో లింగభేద సూచకంగా స్త్రీవాచకాలను చెప్పనక్కరలేదు. ఉదా: విద్యార్థినీవిద్యార్థులు, సోదరసోదరీమణులు ఇత్యాది. విద్యార్థులు, సోదరులు అంటే చాలు.

11. ఆలు ప్రత్యయం చేర్చకుండానే వీలయినచోట్ల స్త్రీవాచకాలు వాడాలి. ఉదా: 'దాసురాలు' అనకుండా 'దాసి' అంటే చాలు.

12. స్త్రీలపేర్లు చెప్పేటప్పుడు - విదేశీయులతోసహా - మొదట పూర్తిగా రాసి తరువాత పేరుమాత్రం (ఇంటిపేరు/భర్తపేరు లేకుండా) రాయటం మేలు. ఉదా: ఇందిరా గాంధి మొదట-తరవాత ఇందిర ; జాక్వెలిన్ కెనెడీ మొదట-తరవాత జాక్వెలిన్.

13. గారు, వారు-వంటి గౌరవవాచకాలను అమహత్తులను మహత్తులుగా మార్చేటప్పుడు తప్ప వాడనక్కరలేదు (క్రియాపదం ద్వారా ఎటూ గౌరవం సూచిస్తారు కాబట్టి). ఉదా: రైతు సంఘంవారు, ప్రభుత్వంవారు అనండి కాని ఎల్లయ్యగారు వగైరా రాయవద్దు; ఎటూ 'ఎల్లయ్య చేస్తారు' అని రాస్తారుకదా. *

9. వచనం

కొన్నిమాటలకు ఏకవచనంలోనే, మరికొన్నిటికి బహువచనంలోనే వాడుక ఏకవచనంలోనే ప్రయోగించే మాటలు కొన్ని సాధారణంగా విశేషణాలుగా ఉండి, బహువచనంలో నామవాచకాలుగా మార్తాయి. ఉదా: కంది (ఏ.)–కందులు (బహు.). నామవాచకాలయినప్పుడవి ఎప్పుడూ బహువచనంలోనే వాడాలి. కొన్ని మాటలకు బహువచన ప్రత్యయం చేరినప్పుడు అర్థం మారుతుంది (చూ. రూపవైవిధ్యం). కొన్ని మాటల రూపమే మారుతుంది బహువచనంలో. ఉదా : పొయ్యి (ఏ.)–పొవ్వులు (బ.). ఏకవచనంలో వాడినా కొన్ని మాటలకు సమూహార్థమే ఉంది. ఉదా: వంద విస్తరి లేచింది; లక్ష ఇటిక పట్టింది. ఇంగ్లిష్‌నుంచి వచ్చిన 'స్/సు', కొన్ని మాటల్లో మాత్రమే వినిపించే 'ము' కూడా 'లు' లాగా బహువచన ప్రత్యయాలే. వచనం విషయంలో గుర్తించవలసిన ప్రధాన విషయాలివి కొన్ని.

1. అ, ఉ, ఎ–లు చివర వచ్చే తెలుగు మాటలకు, ఇతర భాషలనుంచి వచ్చిన దీర్ఘాంతపదాలకూ 'లు' చేరేటప్పుడు మార్పురాదు. ఉదా : అన్న ⟶ అన్న–లు; గొడుగు ⟶ గొడుగు–లు; కోడె ⟶ కోడె–లు; బాబా ⟶ బాబాలు; లంగా ⟶ లంగాలు; రేడియో ⟶ రేడియో–లు.

2. కొన్ని స్త్రీవాచకశబ్దాలు ఏకవచనంలో '–ఇ' తో పూర్తయినా బహువచన ప్రత్యయం చేరినప్పుడు 'ఈ'అనే రూపం పొందుతాయి. ఉదా : దాసి ⟶ దాసీ–లు.

3. కొన్ని మహత్తులు కూడా బహువచనంలో దీర్ఘాంతా లవుతాయి గాని ఏక వచనంలో హ్రస్వదీర్ఘాంతాల్లో ఏవైనా కావచ్చు. ఉదా : మేస్త్రి/మేస్త్రీ ⟶ మేస్త్రీలు, చప్రాసి/చప్రాసీ ⟶ చప్రాసీలు. ఏదో ఒక రూపం నియతంగా వాడాలి.

4. సున్న(= –మ్)తో అంతమయ్యే అమహత్తులకు బహువచనం చేరినప్పుడు సున్నకు ముందున్న ఇవర్ణేతరమైన అచ్చు దీర్ఘమవుతుంది. ఉదా: దేశం ⟶ దేశాలు; కళ్లెం ⟶ కళ్లేలు ('కళ్లాలు' అనవద్దు. అది (పంట)'కళ్లం' అనేదానికి బహువచనరూపం).

5. ఎరువుమాట చివరి సున్నకు ముందు 'ఇ' ఉంటే బహువచనంలో సున్న స్థానంలో 'ము' వస్తుంది. ఉదా : క్లెయిం ⟶ క్లెయిములు; బాక్టీరియం ⟶ బాక్టీరియములు; ముస్లిం–లు ⟶ ముస్లిములు.

6. –యి చివర వచ్చే తెలుగు మాటలకు బహువచనప్రత్యయం –లు చేరి

నప్పుడు మార్పురాదు. కొన్ని అన్యదేశ్యాల విషయంలో '—యి' అనేది '—యు'గా మారుతుంది. ఉదా : అమ్మాయి-లు, అబ్బాయి-లు; స్థాయి —→స్థాయు-లు.

7. —యి/య్యి అనే రెండు రూపాలున్న జంటమాటలకు 'లు' చేరినప్పుడు వాటి స్థానంలో దీర్ఘాచ్చు ముందున్న 'తు'వస్తుంది. ఉదా : చేయి/చెయ్యి —→ చేతులు; నూయి / నుయ్యి —→నూతులు; గోయి / గొయ్యి —→గోతులు. ఏకవచనరూపాలు వాడేటప్పుడు ఏదో ఒకటి నియతంగా వాడాలి.

8. 'పాలు, నీళ్లు, పేలాలు, కందులు, ఉసుళ్లు, ప్రజలు' మొదలైనవి సాధారణంగా నిత్యబహువచనాలు. 'సీసు, ప్రజ' వంటి ప్రయోగాలు కొద్ది మంది వాడుకలో మాత్రమే వినిపిస్తాయి కాబట్టి అలా వాచనక్కరలేదు. 'ఎదువు, నూనె, మందు' మొదలైన మాటలు 'లు' చేరినప్పుడు 'రకాలు' అనే అర్థమిస్తాయి. జాతివాచకాలవుతాయి.

9. కొన్ని తెలుగు మాటల చివరి అక్షరం 'లు' చేరినప్పుడు లోపిస్తుంది. ఉదా: పేను - లు —→ పేలు, చేను - లు —→చేలు, పూవు - లు —→పూలు. ఆవు మొదలైన నపుంసకశబ్దాల చివర అటువంటి లోపం రాదు. ఉదా: ఆవు-లు —→ఆవులు.

10. ఒక మాట మహత్తును సూచించే 'డు', బహువచనంలో 'లు' చేరినప్పుడు లోపిస్తుంది. కాని అమహత్తుల చివరి'వ్వ' లోపించదు. ఉదా: రాముడు-లు —→ రాములు; రుతువు-లు —→ఋతువులు.

11. కొన్ని సంస్కృత పదాలకు 'ము' చేరిన రూపం, చేరని రూపం ఉంటాయి. కర్త, చరిత్ర వంటి మాటలు 'ము' లేకుండా తక్కినవి 'ము'తో వాడాలి. వీటిని గుర్తించటానికి లోకవ్యవహారమే శరణ్యం.

12. 'లు' చేరేటప్పుడు 'ల, డ, ట, ర' లు కాక ఇతరహల్లులున్న మాటల చివరి ఇకారం ఉకారంగా మారుతుంది. ఉదా : గది-లు —→గదులు, గిరి-లు, —→గిరులు, కాకి-లు —→కాకులు, మనిషి-లు —→మనుషులు, సమితి —→సమితులు.

13. పైరకంమాటల్లో కొన్నిటికి ఏకవచనంలో దీర్ఘాచ్చుతో హ్రస్వాచ్చుతో రెండు రూపాలుండి బహువచనంలో 'లు'కు ముందు దీర్ఘమే నిలిస్తే మాట చివరి ఇకారం ఉకారంగా మారదు. ఉదా : బోయి/బోయీ —→ బోయిలు ; బాల్చి / బాల్చీ —→బాల్చీలు ; కాణి / కాణీ —→కాణీలు. ఇవన్నీ అన్యదేశ్యాలు. ఏకవచనంలో వీటిని హ్రస్వాంతాలుగా, బహువచనంలో దీర్ఘాచ్చుతో రాయాలి.

14. ద్విరుక్తంగాని, అద్విరుక్తంగాని అయిన డి/డు, ద్విరుక్తమైన డి/డు అనే అక్షరాలు చివరున్న మాటలకు బహువచన ప్రత్యయం చేరినప్పుడు చివరి అచ్చు లోపిస్తుంది. ఉదా : కోటి-లు⟶కోట్లు; దాటు-లు⟶దాట్లు; తొట్టి-లు⟶తొట్లు ; మెట్టు - లు⟶మెట్లు; బుడ్డి-లు⟶బుడ్లు; గొడ్డు-లు⟶గొడ్లు.

15. బహువచన ప్రత్యయానికి ముందున్న ద్విత్వహల్లు ఒంటిహల్లవుతుంది. ఉదా: చెట్టు⟶చెట్లు.

16. 'ర్రి, ల్లి' చివరఉన్న మాటలు బహువచనంలో 'ర్రు, ల్లు' గా మారతాయి. ఉదా: మర్రి⟶మర్రులు; చిల్లి⟶చిల్లులు. 'ర్రు, ల్లు' చివర ఉన్న మాటల స్వరూపంలో బహువచన ప్రత్యయానికి ముందు మార్పు రాదు. ఉదా : గొర్రు-లు⟶గొర్రులు ; పొల్లు-లు⟶పొల్లులు.

17. 'డి డు, లి' -లు చివరఉన్న మాటలకు బహువచనప్రత్యయం చేరినప్పుడు అచ్చు లోపిస్తుంది; ముందున్న హల్లు ళకారంగా మారుతుంది. ఉదా: గడి-లు⟶గళ్ళు; గూడు-లు⟶గూళ్ళు; మొసలి-లు⟶మొసళ్ళు ; చాలు-లు⟶చాళ్ళు.

18. 'రి,రు'- లు చివరున్న మాటలకు బహువచనంలో రెండు రూపాలున్నాయి. ఏదో ఒకటి నియతంగా వాడండి. ఉదా : దారి-లు⟶దారులు / దార్లు; గోరు- లు⟶గోర్లు/ గోళ్ళు. ఈ రూపాలను వ్యవహారంలో గ్రహించాలి.

19. సున్నముందున్న 'డి,డు'- లున్న మాటలకు 'లు' చేరినప్పుడు చివరిఅచ్చు లోపించి ముందున్న హల్లు 'ళ' గా మారీ, మారకా, రెండు రూపాలున్నాయి. ఉదా : బండి-లు⟶బళ్ళు/బండ్లు; పండు-లు⟶పళ్ళు/పండ్లు. ఏదో ఒకరూపం నియతంగా వాడాలి.

20. 'న్ను' చివరున్న మాటలకు బహువచనంలో వచ్చే మార్పులు వ్యవహారంలో తెలుస్తాయి. ఉదా: కన్ను-లు⟶కళ్ళు; పన్ను (=tax)-లు⟶పన్నులు; పన్ను (=tooth) - లు ⟶పళ్ళు.

21. బహువచనప్రత్యయం చేరినప్పుడు మూడక్షరాలున్న ఇకారాంతపదాలమధ్యనున్న ఇకారం ఉకారమవుతుంది. ఉదా: కొలికి-లు⟶కొలుకులు; చెలిమి-లు⟶చెలుములు.

22. పెండ్లి / పెళ్ళి అనే మాటలకు బహువచనంలో పెండ్లిళ్లు / పెళ్ళిళ్ళు అనే రూపాలున్నాయి. ఇటువంటివాటిని వ్యవహారంబట్టి గుర్తించాలి. ఇటువంటివే

రాత్రిళ్లు (/ రాత్రులు), ఎడ్లు (/ ఎద్దులు) మొదలైన శబ్దాలు.

23. వ్యక్తిస్థలనామాలను (proper nouns) బహువచనంచేర్చి సామాన్య నామాలుగా (common nouns) వాడవచ్చు. ఉదా: *గాంధీలు* ఎందరున్నా ఈ దేశమింతే; *ఢిల్లీలు* ఎన్నిఉన్నా ఈదేశం పల్లెపట్టే.

24. సర్వనామాల బహువచనరూపాలు 'రు' చేరికూడా ఏర్పడవచ్చు. ఉదా వాడు- లు⟶వారు/వాళ్లు. వీటిలో మొదటిరూపం గౌరవవాచకం. రెండోది సాధారణపదం.

25. 'రూపవైవిధ్యం'లో సూచించిన అర్థభేదాలు గమనిస్తూ బహువచనంలో 'లు' కు బదులు 'సు/స్' ప్రత్యయంగా అన్యదేశ్యాల్లో వాడవచ్చు. ఉదా: స్టూడెంట్సు స్ట్రయిక్ చేస్తున్నారు/ స్టూడెంట్లు...; జమిందార్లు/ జమీందార్సు.

26. అన్యదేశ్యాలను బహువచన రూపంలోనే తెలుగుపరిత్యయం చేర్చకుండా వాడవచ్చు. ఉదా: సేల్స్‌మెన్ సమావేశమవుతున్నారు (సేల్సుమన్లు- అనవద్దు).

27. సర్వనామపదాలు బహువచనరూపాలు కిందివిధంగా ఉంటాయి: నేను⟶మేము/ మేం; మనము/ మనం (ఇదెప్పుడూ బహువచనరూపమే); నీవు/ నువ్వు⟶మీరు/ తమరు (రెండోది గౌరవవాచకం); వాడు, వారు/వాళ్ళు (మొదటిది గౌరవవాచకం); అతడు, ఆయన, ఆమె⟶వారు; నన్ను⟶మమ్ము/మమ్మల్ని ; నిన్ను⟶మిమ్ము/మిమ్మల్ని; మనం⟶మనల్ని. రెండు రూపాలున్నప్పుడు సందర్భోచితంగా ఏదో ఒకటి నియతంగా వాడాలి.

28. పునరుక్త బహువచనాలు వాడవద్దు—అవహేళనలో తప్ప. ఉదా: స్వాముల వారు, ప్రభువులుం గారు, దొరసానమ్మ గారు. *

10. విభక్తి

భాషలో నామవాచకాలను క్రియలతో అన్వయించి వాక్యంలోని భావాన్ని స్పష్టపరిచేవి విభక్తులు. నామవాచకాలకు చేరేవి నామవిభక్తులు; క్రియాపదాలకు చేరేవి క్రియావిభక్తులు. నామవాచకాలకు విభక్తి ప్రత్యయాలు చేరేటప్పుడు కొన్ని తెలుగు మాటలకు ప్రథమావిభక్తి బహువచనరూపంనుంచి సప్తమీ బహువచనంవరకూ మరికొన్ని ప్రత్యయాలు మధ్యలో చేరుతుంటాయి. వీటిని 'ఉపవిభక్తు' లనీ, ఇవి చేరిన మాటలను 'ఔపవిభక్తికా' లనీ అంటారు. కొన్ని సందర్భాల్లో వీటికి రెండు రూపాలుకూడా ఉండవచ్చు. కొన్ని సమయాల్లో ఉపవిభక్తులు చేరటం, చేరకపోవటం ప్రాంతీయ లక్షణం కావచ్చు. వ్యవహారం గుర్తించి ప్రయోగించాలి. మొదట ఔపవిభక్తికాల విషయంలో ముఖ్యలక్షణాలు నిర్దేశించి తరవాత ఏయే అర్థాల్లో ఏ విభక్తి ప్రత్యయాలు వాడాలో నిరూపిస్తాం. ఈ ఉపవిభక్తులు అమహత్తులమీదనే చేరుతాయి.

1. ప్రథమావిభక్తి ఏకవచనరూపంలోకూడా ఉపవిభక్తులు చేరిన మాటలు చాలా కొద్దిగాఉన్నాయి. వాటిని చారిత్రకదృష్టితో సవరించి వాడవద్దు. ఉదా: ఒకటి (ఒకడు– అనవద్దు), అరటి (అరడు – అనవద్దు).

2. ద్వితీయాది విభక్తులు చేరేటప్పుడు కొన్నిమాటల చివరిఅచ్చును తొలగించి దాని స్థానంలో '–ఇ' చేరుతుంది. ఉదా : ఊరు ⟶ ఊరి; కూతురు ⟶ కూతురి; వారు ⟶ వారి; తరవాత ⟶ తరవాతి ; ఎక్కడ ⟶ ఎక్కడి; కింద ⟶ కింది.

3. కొన్ని మాటల చివరి అక్షరానికి బదులు 'టి' చేరుతుంది. ఉదా: తాడు ⟶ తాటి; ఏరు ⟶ ఏటి; రోలు ⟶ రోటి.

4. కొన్ని మాటల చివరి అక్షరానికి బదులు 'టి' చేరవచ్చు– చేరకపోవచ్చు. ఏదో ఒకరూపం నియతంగా వాడాలి. ఉదా: రోకలి/రోకటి; నాగలి/నాగటి.

5. కొన్ని మాటల చివర 'టి' పెచ్చుగా వచ్చి చేరుతుంది. అప్పుడు మాట చివరి'ఉ'కారం అకారంగా మారుతుంది. ఉదా: రేపు ⟶ రేపటి; ముందు ⟶ ముందటి ; అన్ని ⟶ అన్నిటి ; మునుపు ⟶ మునపటి (ఇందులో ఉకారం అకారంగా మారటం 'టి'కి ముందున్న అచ్చు విషయంలోనేకాక, దానికి ముందున్న అచ్చు విషయంలో కూడా జరుగుతుంది).

6. కొన్ని మాటల చివరి హల్లు (లు) తొలగించి 'ంటి' చేరుతుంది. ఉదా : కన్ను ⟶ కంటి; పన్ను (=tooth) పంటి; విల్లు ⟶ వింటి; ఇల్లు ⟶ ఇంటి.

7. 'టి' గాని 'ంటి' గాని కొన్ని మాటలకు చేరి రెండు రూపాలు ఏర్పడతాయి. ఏదోఒకటి మాత్రం నియతంగా వాడాలి. ఉదా: రెండు⟶రెంటి/రెండిటి; ఏడు⟶ఏడిటి/ఏడింటి.

8. కొన్ని మాటల చివరి అక్షరాన్ని తొలగించి 'టి' గాని, పెచ్చుగా చేరి 'ంటి' గాని విభక్తిగా చేరుతుండి. ఉదా: నూరు⟶నూటి/నూరింటి.

9. కొన్ని మాటల చివరి 'యి'కి బదులు 'తి' వస్తుంది. ఉదా: చేయి⟶చేతి.

10. నామవాచకం ప్రథమావిభక్తి ఏకవచనంలో మార్పులేకుండా ఉంటుంది. ఉదా: రాముడు, గుర్రం.

11. ద్వితీయా విభక్తినుంచి ప్రత్యయాలు చేరేటప్పుడు నామపదంలో కొన్ని మార్పులు వస్తాయి. మకారం (సున్న) చివరున్న మాటల చివరి మకారం లోపించి, దానికి ముందున్న 'అ, ఎ'-లకు దీర్ఘం వస్తుంది. ఉదా: దేశం-ని ⟶దేశాని(కి), పందెం-ని⟶పందేని(కి) వగైరా. ద్వితీయలో 'ని' ద్విరుక్తమవుతుంది. ఉదా: దేశం-ని⟶దేశాన్ని.

12. బహువచనంలో 'లు' ప్రత్యయం చివరి ఉకారం అకారంగా మారిన తరవాత ద్వితీయాది ప్రత్యయాలు చేరతాయి. ఉదా:పుస్తకాలు-ను/ని →పుస్తకాలను/పుసకాలని.

13. పై మార్పు బహువచన ప్రత్యయం కాని 'లు' ఉన్న మాటల్లో కూడా రావచ్చు. ఉదా: పాలు-ను⟶పాలను.

14. మాట చివరి మకారంలోపించి, దానికి ముందున్న అచ్చు దీర్ఘమైన రూపాలు 'కు' అనే ప్రత్యయం ముందు కూడా వస్తాయి. అప్పుడు 'ని' అనేది పెచ్చుగా వచ్చి చేరుతుంది. ఉదా: దేశం-కు/కి⟶దేశానికి.

15. పై మార్పు ఇతర ప్రత్యయాలముందు జరగదు. ఉదా: దేశం-లో⟶ దేశంలో; గుర్రం-మీద⟶గుర్రంమీద.

16. ద్వితీయాదులు చేరేటప్పుడు చివర 'డు, ను, రు, లు' ఉన్నమాటల చివరి ఉకారం మనుష్యవాచకాల్లో నిత్యంగాను, ఇతరశబ్దాల్లో వైకల్పికంగాను ఇకారంగా మారుతుంది. ఉదా: తమ్ముడు-కి⟶తమ్ముడికి; అల్లుడు-చేత⟶ అల్లుడిచేత; వారు-కి⟶వారికి; ఊరు-తో⟶ఊరితో; చెల్లెలు-ని⟶ చెల్లెలిని; కోడలు-వల్ల⟶కోడలివల్ల. అమహత్తుల్లో: చేను-కి⟶చేనికి; కాని చేను-లో⟶చేలో (చేనిలోకాదు).

17. నేటి భాషలో ఔపవిభక్తికత పూర్వంలాగా నిత్యంకాదు. వ్యవహారం

గు ్తించి వాడాలి. ఉదా: రోకలి-పాట ⟶ రోకటిపాట/రోకలిపాట;చేయి-లో ⟶చేతిలో/చెయ్యిలో. రెండు రూపాలున్నప్పుడు ఏదో ఒకటి నియతంగా వాడండి.

18. ద్వితీయా విభ ్తి ప్రత్యయం 'ని/ను'. ఇకారాంత పదాల తరవాత 'ని', ఇతరత్రా 'ను'. ఉదా: రాముడు-ని ⟶ రాముడిని, దేశం-ని ⟶ దేశాన్ని (పూర్వసూత్రాలవల్ల). హలంతాలైన అన్యదేశ్యాల తరవాత 'ని,కి' మాత్రమే వస్తాయి. ఉదా: దేశాయ్-ని/కి ⟶ దేశాయిని, దేశాయికి.

19. వాక్యంలో 'కర్మ' (object)గా ఉన్న పదం మానవవాచక మయితే ద్వితీయా ప్రత్యయం నిత్యంగాను, జడవాచకమైతే వైకల్పికంగాను చేరుతుంది. ఉదా: అతడు ప్రజలను పీడించాడు; వాడు ఏనుగెక్కాడు/ ఏనుగును ఎక్కాడు.

20. ఒక వాక్యంలో ఒకటికి మించిన పదాలు 'కర్మ'గా ఉన్నప్పుడుగాని, 'కర్మ'గా ఉన్నమాట క్రియాపదానికి దూరంగా ఉన్నప్పుడుగాని జడవాచకాల విషయంలో కూడా ద్వితీయా ప్రత్యయం వాడవచ్చు. ఉదా: గుర్రాల్నీ గాడిదలనూ ఒకే గాటికి కట్టవద్దు; ఈరోజుల్లో మాటమంచినీ మనసుమంచినీ అందరూ గు ్తించటం లేదు. పర్యాయంలో గుర్రాలూ, గాడిదలూ ఒకేగాటికి కట్టవద్దు; ఈరోజుల్లో అందరూ మాటమంచీ మనసుమంచీ గు ్తించటంలేదు.

21. నా, నీ, మా, మీ- అనే సర్వనామరూపాల తరవాత 'ను' మాత్రమే వస్తుంది; 'ని' రాదు. అప్పుడు మాటల్లో ఈ మార్పులు వస్తాయి. ఉదా: నా-ను ⟶ నన్ను; నీ-ను ⟶ నిన్ను; మా-ను ⟶ మమ్ము/ మమ్మల్ని; మీ-ను ⟶ మిమ్ము/ మిమ్మల్ని. రెండురూపాలున్నప్పుడు ఏదోఒకటి నియతంగా వాడండి.

22. 'మన'కు ద్వితీయలో 'మనని/మనల్ని' అనే రూపాలున్నాయి. ఏదోఒకటి నియతంగా వాడండి.

23. 'చే(త), తో' అనే ప్రత్యయాలు తృతీయావిభ ్తిలో చేరతాయి. చేత స్వతంత్ర శబ్దంగా కూడా వాడుకలో ఉంది. కర్మణి ప్రయోగంలో (passive construction) 'చేత' క ్రర్తగా ఉన్న మాటకు చేరుతుంది. కాని అసాధారణస్థితిలో తప్ప కర్మణి వాక్యాలు రాయకూడదు. రాయటం తెలుగు భాషకు సహజం కాదు. ఉదా: 'చేత వెన్నముద్ద—'లో 'చేత పర్యాయం కాదు; స్వతంత్ర శబ్దం. ఆ పని వాడు చేశాడు (సహజ వాక్యం) — వాడి చేత ఆపని చేయబడింది/జరిగింది (అసహజం).

24. 'తో' అనే తృతీయాప్రత్యయం అనేకార్థాల్లో వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఈ ప్రత్యయం వాడకుండా సమాసాలు చేయవచ్చు. అలా చేస్తే సహజంగా ఉంటుంది. ఉదా :

అ) పని జరగటానికి సాయపడిన, ఉపయోగపడిన వస్తువులను సూచించేటప్పుడు:

'కర్రతో చేసిన కుర్చీ'/కర్రకుర్చీ (రెండోది మేలు)

'పిండితో చేసిన రొట్టె'/పిండిరొట్టె (,,)

ఆ) 'కలిసి' అనే అర్థంలో: వాడితో వీడు; వాడితో ఆమె లేచిపోయింది.

ఇ) 'సాధనాలు' చెప్పటంలో : నోటితో మాట్లాడుతారు; కట్టెతో కొడతారు.

ఈ) 'పద్ధతి' సూచిస్తూ: శ్రద్ధతో పనిచేస్తాడు/శ్రద్ధగా (రెండోది నయం).

ఉ) 'చెప్పు' మొదలైన అర్థాలున్న క్రియలకు ఆముఖ్యకర్మగా : ఆమెతో మాట్లాడాను; వాడితో చెప్పాను ('వాడికి'అంటే మెరుగు).

ఊ) 'కర్త' లక్షణాలు చెబుతూ : ఆమె సిగ్గుతో తలవంచుకుంది; వాడు దిగులుతో కుంగిపోయాడు; పిల్లవాడు ఆకలితో ఉన్నాడు ('ఆకలిగా' అంటే మంచిది).

ఎ) క్రియాప్రతిక్రియలు సూచిస్తూ: రష్యాతో యుద్ధం వచ్చింది; పొరుగు దేశాలతో పోట్లాట.

25. ఇవ్వటం (సంప్రదానం) మొదలైన అనేకార్థాల్లో 'కి/కు' (ద్వితీయా-) చతుర్థీ ప్రత్యయంగా వస్తుంది. ఉదా :

అ) 'గమ్యం' సూచిస్తూ : ఊరికి వెళ్లాడు/ఊరు వెళ్లాడు (రెండోది మెరుగు)

ఆ) 'కారణం' చెబుతూ :పిల్లికి భయపడతాడు/పిల్లిని చూసి-(మొదటిది మేలు)

ఇ) 'కోర్కిక' చెబుతూ, 'అని' వచ్చినప్పుడు : నాకు పోవాలని ఉంది/నేను పోవాలని ఉంది. ఏదో ఒకటి.

ఈ) 'యజమానిని' సూచిస్తూ 'ఉండు' వాడినప్పుడు : ఆయనకు లక్షలున్నాయి.

ఉ) 'మనస్సు, శరీరం తీరు' సూచిస్తూ : నాకు కోపంగా ఉంది/నేను కోపంగా ఉన్నాను (కోపానికి ప్రాముఖ్యమిస్తే మొదటిది, తనకు ప్రాముఖ్య మిచ్చుకుంటే రెండోది).

ఊ) 'ఆమ్మకం, కొనటం, మార్పిడి' చెప్పదలిస్తే : రూపాయికి నూరుపైసలు/నూరు పైసలు రూపాయి (రూపాయి విలువ చెప్పదలిస్తే మొదటిది; పైసల లెక్క చెప్పదలిస్తే రెండోది).

ఎ) 'సంబంధం, చుట్టరికం' చెబుతూ : ఆమెతో నీకేం పని ?; ఆయనకు నలుగురు పిల్లలు.

ఏ) 'ప్రయోజనం' చెప్పదలిస్తే : కొంతకు కొంత మేలు; చల్లకు వచ్చి ముంత దాచటం ఎందుకు?

ఒ) క్రియ 'దానం' సూచించేటప్పుడు: వాడికి పది రూపాయలిచ్చాను.

ఓ) 'కాలపరిమితి' సూచిస్తూ : రేపటికిగాని ఈపని కాదు (మాండలికంగా 'రేపటివరకు'అవి ప్రయోగిస్తారు తెలంగాణాలో; 'రేపటిలోగా' వంటి ప్రయోగాలు కూడా కద్దు).

క) 'సామాన్య లక్షణం' సూచిస్తూ : ఆవుకు నాలుగు కాళ్లు ('ఆవు నాలుగు కాళ్లు కలిగి వుంది' వంటి ప్రయోగాలు అసహజం; చేయవద్దు).

ఖ) 'జ్ఞానం' సూచించే క్రియలతో : ఆయనకు చదువు లేదు - ఆమెకు గర్వం లేదు.

26. 'కొరకు, కోస(ర)ం, గురించి' మొదలైన అనుబంధాలు (post-positions) చతుర్థీ విభక్తి అర్థంలోనే వస్తాయి. 'నాకొరకు, నాకోస(ర)ం/ నాకోసరానికి' అనవచ్చు. కాని 'నాగురించి/నన్ను గురించి' అని రెండు రూపాలున్నాయి. ఏదో ఒక రూపం మాత్రమే నియతంగా వాడాలి. 'కోసం' ఒక్కటే అన్ని మాండలికాల్లోనూ ఉంది (ఉదా : నాకోసం, పనికోసం, ఆలోచనలకోసం). 'ఎదురుచూడటం' అనే అర్థంలో వస్తుంది. నన్ను గురించి, చదువు గురించి...'వెతుక్కోవటం, నేర్చుకోవటం' అనే అర్థాల్లో.

27. వదలటం (అపాదానం) మొదలైన అర్థాల్లో పంచమీ ప్రత్యయాలు చేరతాయి. 'వల్ల, కంటే/కన్నా, నించి/నుంచి, మీద, కింద, పక్క, పైన, బట్టి' మొదలైనవి రకరకాల అర్థచ్ఛాయల్లో ఈ విభక్తి అర్థం సూచిస్తాయి. 'వలన, కంటె, నుండి, క్రింద, ప్రక్క' మొదలైనవి పాతకాలపు రూపాలు.

వాటిని వాడవద్దు. 'నుంచి' కింది అర్థవిశేషాల్లో వాడవచ్చు.

అ) 'కారణం' చెబుతూ : నీనుంచి ఈ కష్టాలు వచ్చాయి (నీవల్ల - అంటే మెరుగు).

ఆ) 'మూలాధారం' సూచిస్తూ : చెట్టునుంచి పళ్లు రాలాయి.

ఇ) 'దేశకాలాలు' సూచిస్తూ : ఊరినించి వచ్చాడు; నిన్నటినుంచి చూస్తున్నాను.

ఈ) 'కాలపరిమితి' చెబుతూ : పదేళ్ళనుంచి పనికాలేదు.

28. 'దృష్ట్యా, పట్ల, పై' ఈనాడు సందర్భశుద్ధి లేకుండా వాడుతున్న అనుబంధాలు. 'దృష్ట్యా' కింది అర్థాల్లో మాత్రమే వాడాలి:

అ) 'గుర్తించి' అనే అర్థంలో : పై కారణాల దృష్ట్యా (ఆదృష్ట్యా, ఈదృష్ట్యా, ఇందిర దృష్ట్యా మొదలైనవి అపప్రయోగాలు;వాడవద్దు).

ఆ) 'కారణం' సూచిస్తూ: ఆర్థిక పరిస్థితి దృష్ట్యా/వల్ల(రెండోది నయం).

29. 'పట్ల'అనే అనుబంధాన్ని (ద్వితీయా-)చతుర్థీ విభక్తి, పంచమి అర్థంలో వచ్చే ప్రత్యయాలకు బదులుగా వాడవద్దు. ఉదా. ఆమె పట్ల ప్రేమ (ఆమె మీది ప్రేమ/ఆమె అంటే ప్రేమ- ఏదో ఒకటి వాడాలి). ఉద్దేశాల పట్ల విచారం (ఉద్దేశాలకు విచారం, ఉద్దేశాలంటే విచారం- ఏదో ఒకటి వాడాలి). 'పట్ల' వాడకపోవటమే సహజం.

30. 'పై' అనేది 'ని/ను, కి/కు' లకు బదులు తప్పుగా వాడవద్దు. ఉదా: ఇందిరపై విచారణ జరుపుతారు (ఇందిరను విచారణ చేస్తారు/విచారిస్తారు); గోదావరిపై వంతెన (గోదావరికి వంతెన).

31. షష్ఠిలో 'యొక్క' వాడవద్దు. దీనికి అర్థం స్పష్టం చేయటానికి తప్ప రచనలో ప్రయోజనం లేదు. ద్వితీయాది విభక్తి ప్రత్యయాలు చేరే పదరూపమే షష్ఠీవిభక్తి అర్థమిస్తుంది. మరో నామవాచకానికి ముందుంటే విశేషణంగా ఉపయోగిస్తుంది. ఉదా: నామాట ('నాయొక్క' కాదు: మాటకు 'నా' విశేషణం). జాతి ప్రయోజనం ('యొక్క' అక్కరలేదు).

32. సప్తమీ ప్రత్యయాలుగా 'అందు, లోపల' మొదలైనవి వాడవద్దు. అవి పాతకాలానివి. ఉదా: దేశమందు ('దేశంలో' అనాలి): రాష్ట్రం లోపల ('రాష్ట్రంలో' అంటే చాలు).

33. సప్తమీ పరిత్యయం 'లో' కింది అర్థ విశేషాల్లో వస్తుంది. ఉదా:

అ) 'కాలం' సూచిస్తూ : ఈనాడు 1974 లో స్థాపించారు.

ఆ) 'వాతావరణం' సూచిస్తూ : ఢిల్లీలో చలి ఎక్కువ; సెప్టెంబరులో తుపాను లెక్కువ.

ఇ) 'విషయజ్ఞానం' చెబుతూ : ఆమెకు వైద్యంలో ప్రవేశముంది.

ఈ) 'నిర్ధరించి' చెప్పేటప్పుడు : సూపర్‌బజారులో వస్తువు లుండవు; పాలలో నీళ్లు కలుస్తాయి.

ఉ) 'వ్యాప్తి' సూచిస్తూ : ఇండియాలో దరిద్రముంది; సముద్రంలో చేపలుంటాయి.

ఊ) 'అంటిపెట్టుకోవటం' చెబుతూ : నీటిలో చేపలుంటాయి ; సిసాలో మందుంది.

ఎ) 'విడదీసి' చెప్పటంలో : లక్షమందిలో ఒక పండితుడుంటాడు.

34. కర్మణి ప్రయోగంలోనూ, ప్రేరణార్థంలోనూ కర్తకు చేత, తో(టి) చేరుతాయి ఉదా: గూండాలచేత చంపించారు.రాళ్ళతో(టి) కొట్టించారు. (ఇవి ప్రేరణార్థంలో వాడవచ్చు). వీలైతే కర్మణిలో వాక్యాలే రాయవద్దు.

*

11. సర్వనామాలు

1. నామవాచకాలను ఒకసారి వాడిన తరవాత కనీసం ఆ పేరాలో మళ్ళీ వాటిని వాడవద్దు. వాటికి బదులు సర్వనామాలు వాడాలి. వాటిలో రూప భేదమిది: నేను, నా; మేము/మేం, మా; మనము/మనం, మన; నీవు/నువ్వు, నీ; మీరు,మీ; వాడు/ అది, వారు/వాళ్ళు/ఆమె/వారి; ఆయన, వారు/వాళ్ళు; తాను ('తను' కాదు), తన; తాము ('తము' కాదు), తమ. ఔపవిభక్తి కాలయిన సర్వనామాల, సంఖ్యావాచకాల రూపాలు ముందు ప్రకరణంలో సూచించాం. 'నా,మా' మొదలైన షష్ఠీవిభక్తి రూపాలన్నీ విశేషణాలుగా కూడా ప్రయుక్తమవుతాయి.

2. సంఖ్యావాచకాలయిన సర్వనామాల్లో మాండలికంగా కొన్ని రూపభేదాలున్నాయి. ఉదా: పదిహేను/పదైదు/పదహైదు; నూరు/వంద - మొదలైనవి. ఏదో ఒక రూపాన్నే నియతంగా వాడాలి.

3. లెక్కించేటప్పుడు అమహత్తులకు ముందు సంఖ్యావాచకాలకు మార్పులేదు. విశేషణరూపాలు మాత్రం వాడతారు. ఉదా: ఒకకుక్క, రెండు గుర్రాలు వగైరా.

4. మహత్తుల పరిగణనలో 'మంది/గురు' అనే ప్రత్యయాలు భిన్నప్రాంతాల్లో భిన్నసంఖ్యలనుంచి మొదలవుతాయి. ఉదా: ఒకరు, ఇద్దరు, ముగ్గురు, నలుగురు/నాలుగుమంది, అయిదుగురు/అయిదుమంది, ఆరుగురు/ఆరు మంది, ఏడుగురు/ఏడుమంది, ఎనమండుగురు/ఎనిమిదిమంది, తొమ్మండుగురు/తొమ్మిదిమంది, పదుగురు/పదిమంది. ఇలా ఇరవై తరవాత పదుల సంఖ్యలో నూరువరకు 'మంది' మాత్రమే వస్తుంది; నూరుగురు/నూరుమంది, రెండువందలమంది/ఇన్నూరుగురు, మూడువందలమంది/మున్నూరుగురు, నాలుగుమందలమంది/ననూరుగురు, అయిదువందల మంది/అయ్నూరుగురు (అయిన్నూరుగురు), ఆరువందలమంది/ఆర్నూరు గురు, ఏడువందలమంది/ఏణ్నూరుగురు, ఎనిమిదివందలమంది/ఎనమన్నూరుగురు; తొమ్మిదివందలమంది/తొమ్మన్నూరుగురు. కాని 'వేయిమంది' మాత్రమే. 'పది'నుంచి 'మంది' మాత్రమే వాడండి. 'ఇన్నూరు' వంటివి వాడవద్దు.

5. 'ఆయన,ఆమె' తప్ప తక్కిన పురుషవాచక, స్త్రీవాచక సర్వనామాలు

వాడవద్దు. కావ్యభాషలో ఉన్న రూపాలేవీ పత్రికాభాషలో అక్కర్లేదు. బహువచనంలో 'వారు' చాలు. ఇతర రూపాలు వాడవద్దు.

6. సంఖ్యావాచకాలకు చివర 'ఓ' చేర్చి విశేషణాలు కల్పించవచ్చు. పాత వాడుకలోని 'అవ' వాడవద్దు. ఉదా : ఒకటో, రెండో, మూడో మొ. ఒకటవ, మొ. వాడవద్దు.

7. 'ఓ' చేర్చినప్పుడు 'నూరు' శబ్దమేగాని 'వంద' శబ్దం వాడరు. ఉదా: నూరోసారి ('వందోసారి' కాదు).

12. విశేషణాలు

1. ఆ, ఈ, ఏ - అనేవి ప్రాథమికవిశేషణాలు. వీటికి మరో ప్రత్యయం చేరదు. ఉదా: ఆపని, ఈనాడు, ఏదేశం.

2. షష్ఠీవిభక్తిలోని నామ, సర్వనామ, సంఖ్యావాచక రూపాలన్నీ విశేషణాలే. ఉదా: సీత మనసు, వాడి పని, రెండు మాటలు, అయిదుగురు పెద్దలు.

3. 'అగు' ధాతువు భూతకాలికరూపం 'అయిన' చేరిన ప్రతిపదమూ విశేషణమవుతుంది. ఉదా: కుదురయిన ముఖం, తెలివయిన మనిషి.

4. తద్ధర్మార్థక ప్రత్యయం 'ఏ(టి), శ్రతర్థక ప్రత్యయం 'తున్న' చేరిన రూపాలు కూడా విశేషణాలే. ఉదా: వచ్చే వాడు, చేసే(టి) పని; నడుస్తున్న చరిత్ర, పోతున్న వయస్సు. వీలయినంతవరకు 'ఏ' రూపాలే వాడాలి. 'ఏటి' రూపాలు వాడవద్దు.

5. అసమాపకమైన వ్యతిరేక క్రియారూపం విశేషణమే. ఉదా: చేయని పని, రాని డబ్బు.

6. 'అటువంటి/టటువంటి' అనే అనుబంధం కొందరి వాడుకలో ఉన్నా ఈ డొంకతిరుగుడు ప్రయోగం మానాలి. ఉదా: 'చేసేటటువంటి' కాదు; 'చేసే' చాలు.

7. మంచి, చెడ్డ, పెద్ద, చిన్న-మొదలైనవి సహజవిశేషణాలు. ఇవి నామ వాచకాలకు ముందే వస్తాయి. ఉదా : మంచిపని ('పనిమంచి' కాదు). ఒక్కొక్కప్పుడు స్థానం మార్పిడివల్ల అర్థం మారుతుందని గుర్తించాలి. ఉదా: చెట్టుపండు, పండుచెట్టు. ఈ రెండు ప్రయోగాలూ సరయినవేగాని అర్థం మారింది. మొదటి సమాసంలో 'చెట్టు' విశేషణం. రెండో దాంట్లో 'పండు' విశేషణం.

8. కొన్ని మాటల చివర విశేషణాలుగా ప్రయోగించేటప్పుడు 'ని/టి' అనే ప్రత్యయాలు వికల్పంగా చేర్తాయి. ఉదా: కమ్మని గాలి; వెచ్చని నీరు/వెచ్చటినీరు. 'ని' ఉన్న రూపాలు ప్రాచీనాలు. సాధ్యమయినంతవరకు వాడవద్దు.

9. 'ని/టి'లు చేర్చకుండా కొన్నిటిని విశేషణాలుగా వాడవచ్చు. మరో శబ్దం వాడి కూడా ఈ ప్రత్యయాల వాడుక తగ్గించవచ్చు. ఉదా: పుల్లని/పుల్లటి, పుల్ల/పులి - మజ్జిగ, వెచ్చని/వెచ్చటి నీరు/వేడి నీరు.

10. మరో నామవాచకం ముందు విశేషణంగా వాడే నామవాచకం చివరి 'ము' వర్ణం 'పు'గా మారుతుంది. ఉదా: సరసపు వచనం, వచనపు సరసం. ఈవాడుక నేటి తెలుగులో వికల్పం. సమాసం చేసి దీనివాడుక మానటం మంచిది. ఉదా: సరస వచనం, వచన సరసం.

11. మహత్తులను స్త్రీవాచకాలుగా మార్చేటప్పుడు మాటచివరి 'డు' వర్ణం 'రు' గా మారి ఆలుశబ్దం కలుపుకొంటుంది. ఉదా: గుణవంతుడు → గుణవంతురాలు.

12. పైవిధంగా 'రాలు' చేరని రూపాలు తెలుసుకొని వాడితే స్థలం కలిసివస్తుంది; భాష బాగుంటుంది. ఉదా: గుణవంతురాలు → గుణవతి; ఉపాధ్యాయురాలు → ఉపాధ్యాయిని. 'జవరాలు, ముద్దరాలు' వగైరా తెలుగుమాటలు తాతల నాటివి. వాడవద్దు.

13. 'పడకటిల్లు, దుక్కి-టెద్దు, రేపటిరోజు, కిందటేడు' మొదలైన సమాసాల్లో 'టి' నిత్యంగా చేరుతుంది. వ్యవహారం గ్రహించి వాడాలి.

14. కొన్ని సమయాల్లో సంధిగతరూపాలు వాడేటప్పుడు విశేషణం చివర '-టి' నిత్యంగా వాడతారు. ఉదా : వాడేటప్పుడు. 'వాడేప్పుడు' అని పూర్వ రూపసంధి చేయవచ్చుగాని తెలుగులో ఇది సహజం కాదు-ప్రచురమూ కాదు.

15. మానార్థకంలో 'ఎడు' ప్రత్యయం చేరిన నామవాచకాలు విశేషణాలవుతాయి. ఉదా: పుట్టెడు బియ్యం, గంపెడు దుఃఖం, జానెడు పొట్ట.

16. క్రియాపదాలమీద భావార్థంలో 'డు' ప్రత్యయం చేరిన శబ్దాలు విశేషణాలుగా వాడ్తారు. ఉదా: పెంపుడు చిలక, చూపుడు వేలు.

17. కొన్ని వాక్యాలనే నామవాచకాలకు విశేషణాలుగా ప్రయోగిస్తారు. వాటిని విశేషణ వాక్యాలంటారు. వాటిలోని క్రియ విశేషణంగా మారేటప్పుడు విభక్తులు కూడా లోపిస్తాయి. ఈ విధమైన రచన తెలుగుభాషకు సహజం. ఉదా: వాడు పని చేశాడు → వాడు చేసిన పని, ఆమె పూలుకొన్నది → ఆమె కొన్న పూలు.

18. క్రియావిశేషణాల మీద కొన్ని అవ్యయాలు చేరినప్పుడుకూడా క్రియా విశేషణాలో, వాక్య విశేషణాలో ఏర్పడతాయి. ఉదా: చేసే(టి)— అందుకు → చేసేటందుకు/చేసేందుకు; ఆమె విన్న —అప్పుడు → ఆమె విన్నప్పుడు; నీవు అన్న —అట్లు → నీవన్నట్లు.

19. క్రియావిశేషణాల తరవాత 'వాడు' అనే సర్వనామమేగాని 'వీడు' అనేది

రాదు. ఉదా: పోయిన-వాడు (-'వీడు' కాదు).

20. విశేషణాల తరవాత 'వీడు,ఇది'అనే సర్వనామాలు రావు. ఉదా:మంచివాడు ('మంచివీడు' కాదు). చిన్న-అది⟶చిన్నది ('చిన్నిఇది' వాడుకలోలేదు).

21. విశేషణాలనుంచి నామవాచకాలూ సర్వనామరూపాలూ కల్పించవచ్చు. వాటి వాడుక తెలుగుభాషకు సహజం. ఉదా : ఆ పిల్ల మంచిది (మంచి-అది), ఈ బొమ్మ నాది (నా-అది)

22. 'అని' చేర్చిన కొన్నివాక్యాలు ప్రధానవాక్యానికి విశేషణాలవుతాయి. ఉదా: ముద్దు చేయలేదని బిడ్డ అలిగింది, మాట్లాడవద్దన్నానని కోపం వచ్చింది.

23. ఉపవాక్యానికి 'అది' చేర్చి క్రియను విశేషణంగా మార్చవచ్చు. ఉదా: వారు ఊరు వెళ్లారు-అది⟶వారు వెళ్ళింది ఊరు, చెప్పింది మాట, చేసింది పని.

24. పైరకం రూపాలవల్ల కొన్ని సందర్భాల్లో అర్థం మారవచ్చు. గ్రహించి వాడాలి. ఉదా: నువ్వు చేసింది నాకు తెలుసు = (1) ఏం చేశావో తెలుసు, (2) చేశావని తెలుసు. *

13. అవ్యయాలు, ఇతరాలు

1. అప్పుడు, ఇప్పుడు, ఎందుకు, ఇందుకు-మొదలైన సర్వనామాలు అవ్యయాలుగా ప్రవర్తిస్తాయి కొన్ని సందర్భాల్లో. ఉదా : వచ్చేటప్పటికి, వచ్చేప్పుడు, చేసేటందుకు.

2. క్రియావిశేషణాల చివర ఇవి చేరినప్పుడు కొన్ని సమయాల్లో క్రియావిశేషణాలుగా కాని వాక్యవిశేషణాలుగా కాని ఉపయోగపడవచ్చు (చూ. 17–18
విశేషణాలు: ~~22, 23~~).

3. క్రమేణ, క్రమేపి, చిరాయ, చిరేణ, యథా, ఏతావతా, పదే పదే మొదలైన ప్రాచీన సంస్కృతరూపాలు సాధ్యమయినంతవరకు వాడవద్దు.

4. 'వృథా' ఒక్కటే స్వతంత్రశబ్దంగా వాడదగ్గ సంస్కృతావ్యయం. ఉదా: ~~ఆ~~ ఈ పని వృథా.

5. యథాతథం, యథావిధి మొదలైనవాటికి చివర 'గా' చేరి వాక్యంలో అవ్యయం ప్రయుక్తమవుతుంది. వాక్యాంతంలోనయితే 'గా' విధిగా చేరదు. ఉదా : చేసినపని యథాతథంగా ఉంది/ఈపని యథాతథం.

6. పిదప, కనుక, మరియు, దనుక మొదలైన పాతకాలపు అవ్యయాలు వాడవద్దు.

7. మారుమూల అవ్యయీభావసమాసాలు(=అవ్యయంతో ఏర్పడినసమాసాలు) పిలయితే వాడవద్దు. ఉదా : యథాసంభవం. కానీ 'వృథా ప్రయాస, ప్రయాస వృథా' వంటివి వాడవచ్చు.

8. మాటచివరి అచ్చును దీర్ఘం చేసి రెండు మాటలను కలపవచ్చు. అందుకు 'మరియు' మొదలైన అవ్యయాలు వాడటం తెలుగు తీరుకాదు. ఉదా : వాడూ. వీడూ ('వాడు మరియు వీడు' కాదు).

9. సందేహం సూచించటానికి పదం చివర 'ఓ' చేరుతుంది. ఉదా : అవునో కాదో, వాడో వీడో, అదో ఇదో, రాముడో భీముడో, మంచో చెడో.

10. మాట చివర 'ఓ' చేర్చి సందేహమేగాక ప్రశ్న, విషయార్థాలు కూడా సూచించవచ్చు. వ్యవహారం గుర్తించి భేదం గమనించాలి. ఉదా : (సందేహం) వాడేంచేస్తున్నాడో ఎవరికి తెలుసు?. (విషయం) వాడెందుకు వెళ్ళాడో నాకు తెలుసు (=వాడు వెళ్ళిన పని నాకు తెలుసు). (ప్రశ్న) ఆమె ఏమంటున్నదో చూడు.

11. సందేహార్థంలో అదనంగా 'ఏమో' చేర్చవచ్చు. ఉదా: వాడేం మనిషో ఏమో, పాడుపని చేశాడు. 'ఏమో' లేకుండా రాస్తే నయం.

12. ప్రశ్నార్థక శబ్దంలేని వాక్యాల్లో 'ఏమో' వాడి విషయం సూచించవచ్చు. ఉదా: ఆమె ఉందేమో చూడు, అది బాగుంటుందేమో నాకు తెలీదు.

13. రెండు ప్రశ్నార్థక వాక్యాలు వెంటవెంటనే రాస్తే అవి సముచ్చయార్థం ఇవ్వవచ్చు. వికల్పార్థమివ్వవచ్చు. వ్యవహారం గమనించి ప్రయోగించాలి. ఉదా: (సముచ్చయార్థం) ఆమె ఎక్కడుంది? ఏం చేస్తుంది?; (వికల్పార్థం) వాడు వస్తాడా? రాడా?

14. 'కాని, కాబట్టి, అయితే' వంటికొన్ని అవ్యయాలు రెండు వాక్యాలను కలపటానికి ఉపయోగిస్తాయి. హిందీ, ఇంగ్లిషుల్లోలాగా రెండు వాక్యాలు కలిపే సముచ్చయార్థకాలూ (and, **और** వంటివి), వికల్పార్థకాలు (or, **या** వంటివి) తెలుగువారి వాడుకలో సహజంగా లేవు. ఉదా: ఆమె చక్కనిది. కానీ గర్వం లేదు; ఆయన విద్వాంసుడు. కాబట్టి తప్పురాయడు; వాడు దొంగ. అయినా అబద్ధం చెప్పడు; ఆమె పనిక త్తె. అయితే ఒళ్ళు దాచుకుంటుంది.

15. ప్రశ్నార్థకంగా మాటచివరి అచ్చు దీర్ఘమవుతుంది. లేదా మాటచివర 'ఆ' చేరుతుంది. ఉదా: వచ్చాడూ/వచ్చాడా; చేసిందీ/చేసిందా. 'గుండా చెరువా?' వంటి చోట్ల మొదటిమాట చివరి అచ్చు తాలవ్యంగా వినిపిస్తుంది. రెంటు రూపాలుంటే ఏదో ఒకటి నియతంగా వాడండి.

16. దీర్ఘాచ్చు చివర ఉన్న మాటల తరవాత ప్రశ్నార్థంలో 'ఆ' వస్తే, ఆ రెండు అచ్చుల మధ్యా 'న' పెచ్చుగా వస్తుంది. ఉదా: వాడే-ఆ→ వాడేనా ?

17. మొదటిమాట చివరి అచ్చూ రెండో మాట మొదటి అచ్చూ 'ఆ' అయితే సంధిలో ప్రాంతీయంగా 'న' గాని, 'య' గాని వస్తాయి. ఉదా: వాటా-ఆ→వాటానా ?/వాటాయా? ; పేనా-ఆ→పేనానా? /పేనాయా ?. ఏదో ఒకటి నియతంగా వాడండి.

18. ఇకారం చివర ఉన్న పదాల తరవాత ప్రశ్నార్థకంగా 'ఆ' వస్తే ఉచ్చారణలో 'ఈ' వినిపిస్తుంది గాని రాతలో 'ఆ' రాయాలి. ఉదా: అదా? ఇదా? ; గాలా? ధూళా ?

19. సందేహం, వినికిడి మొదలై నవి సూచించటానికి వాక్యం చివర వైకల్పి

కంగా 'అట' చేరుతుంది. దీర్ఘాచ్చుల తరవాత 'అట' చేరితే ముందు 'స' పెచ్చుగా వస్తుంది. ఉదా: చేశాడు-అట⟶చేశాడట/చేశాడు-ట; అంతే-అట ⟶అంతేనట/అంతేట. 'అట'కు ముందు 'డు' ఉంటే సంధిలో రెండూ కలిసి 'ట్ట' అనే రూపం వస్తుంది. ఉదా : వస్తాడు-ట⟶వస్తాట్ట. ఇకార ఉకారాంతాల తరవాత 'అట' చేరితే వై కల్పికంగా 'అ' లోపించి 'ట' మాత్రం మిగులుతుంది. ఉదా : వస్తుంది-అట⟶వస్తుంటట/వస్తుంది-ట; రావచ్చు-ట⟶రావచ్చట/రావచ్చుట. ఏదో ఒకటి నియతంగా వాడాలి.

20. నొక్కి చెప్పదలచినప్పుడు మాట చివర 'ఏ' చేరుతుంది. ఉదా: అది-ఏ⟶అదే; వాడు-ఏ⟶వాడే. కొందరివాడుకలో 'ఏను'చేరుతుంది. ఉదా: అది-ఏను⟶అదేను; వాడు - ఏను⟶వాడేను. ఏదో ఒకరూపం నియతంగా వాడాలి. సున్న చివర ఉన్న మాటలకు 'ఏ(ను)' చేరితే సున్న రాయవద్దు. మకారం రాయాలి. ఉదా : దేశం-ఏ⟶దేశమే. 'ఏ(ను)' బహువచన రూపాల మీదకూడా చేరుతుంది. ఉదా : ప్రజలు—ఏ(ను)⟶ప్రజలే(ను). —ను లేకుండా రాయటం మెరుగు. క్రియాపదాల చివరకూడా 'ఏ' చేరుతుంది. ఉదా: వినే ఉంటాడు : తినకనే రోగం రాదు.

21. ఆక్షేపణలో క్రియాపదం చివర 'గా' చేరుతుంది. ఉదా : చేశాడుగా ఘన కార్యం! ఉన్నాడుగా మీ మిత్రుడు!

ఆక్షేపణలో, సందేహంలో, నిర్ధారణలో, ప్రశ్నవాచకంగా కూడా మాట చివర 'కదా/గదా' చేరుతుంది. ఉదా : వాడుగదా ఇందుకు కారణం? చేశావుకదా నిర్వాకం?. కొందరి వాడుకలో 'కచూ/గచూ' వినిపిస్తుంది. ఉదా : అన్నావుగదూ? పిల్లికదూ పాలు తాగింది!

23. తెలుగు భాషలో తరతమబోధ (**degrees of comparison**) సూచించే ప్రత్యయాలు లేవు - ప్రత్యేకపదాలు లేవు. సంస్కృతంనుంచి ఎరువుగా వచ్చిన మాటల్తోనే ఈబోధ సాధ్యం. వాక్యరచనద్వారా మాత్రమే తెలుగులో ఇది సాధ్యం. ఉదా: 'మేల్తరం' (మేలుతరం) వంటివి కొందరి వాడుకలో ఉన్నా తెలుగుకు సహజం కాదు. సంస్కృతంలోని నిజ (**positive**), తర (**comparative**), తమ (**superlative**) వాచక ప్రత్యయాలను తెలుగులో ఆభేదం గమనించకుండానే వాడుతున్నాం మచ్చుకు, "పటుః...పటీయాన్...పటిష్ఠః, గురుః...గరీయాన్...గరిష్ఠః" మొదలైనవాటికి "ఈ పనిపటువు, ఈ రెండు పనులూ పటీయాంసాలు, ఈ పనులన్నీ పటిష్ఠాలు" అనే వాడుక లేదు. తమవాచకాన్ని నిజ

వాచకంగా వాడుతున్నాం. 'ఇది పటిష్ఠమైన పని, చాలా పటిష్ఠం' వగైరా. 'గుణవంతం, గుణవత్తరం, గుణవత్తమం' అనవలసినచోట్ల తరతమ వాచకాలను సరిగా వాడటం అభ్యసించాలి.

24. తరతమలక్షణాలు వివక్షించటంలో 'కంటె/కన్న' వాడుకలో ఉన్నాయి. మొదటిది పాతరూపం. రెండోది ఇప్పటిది. ఉచ్చారణలో ఈ ప్రత్యయం చివర దీర్ఘం వస్తుంది. రాతలో రెండో రూపం వాడాలి. దాని చివర దీర్ఘం రాసినా రాయకపోయినా ఇబ్బంది లేదు. ఏదో ఒకపద్ధతి నియతంగా పాటించాలి. ఉదా: వాడికన్న వీడునయం, చెప్పేకన్నా చేయటం మెరుగు.

25. సమాపక క్రియల చివర ఆశ్చర్యార్థకంగా '-ఏ' చేరుతుంది. ఉదా: వచ్చావే! విన్నానే !

26. నిరాదరణ, అనిశ్చయం సూచిస్తూ పదాల చివర 'లే' చేరుతుంది. సందర్భాన్నిబట్టి అర్థం గ్రహించి వాడాలి. ఉదా : అన్నాడులే, వస్తాలే (వీలయితే). *

14. సంధి

మామూలుగా రెండు విడిమాటలు కలియటం సంధి. అప్పుడు రెండో మాట మొదటి అచ్చునిలిస్తే అది పరరూపసంధి. తెలుగులో ఇది సహజం. మొదటిమాట చివరి అచ్చు నిలిస్తే అది పూర్వరూపసంధి. తెలుగులో ఇది తక్కువ. ఒక్కొక్కప్పుడు పూర్వరూపసంధివల్ల మాటల అర్థం కూడా మారవచ్చు. కొన్ని సమయాల్లో ప్రత్యయాలు (స్వతంత్రంగా వాడటానికి వీలులేని పదభాగాలు) చేరినప్పుడు స్వతంత్ర శబ్దం కొన్ని మార్పులు పొందుతుంది. దాన్ని పదమధ్య సంధి అంటారు. ఈ సంధి నామవాచకాల్లోనేగాక క్రియల్లో, ఇతర భాషాభాగాల్లో కూడా జరగవచ్చు. కొన్నిసమయాల్లో ప్రత్యయాలు కూడా రూపభేదం పొందవచ్చు. ముఖ్యమైన సంధి భేదాలు పరిశీలిద్దాం.

1. రెండు అచ్చులు (ముఖ్యంగా మొదటి అచ్చు 'అ, ఉ, ఎ'—లలో ఒకటైతే) దగ్గరకువస్తే మొదటిది లోపిస్తుంది, రెండోది మిగులుతుంది. ఉదా: అమ్మ-ఉంది⟶అమ్ముంది ; తమ్ముడు-ఏమన్నాడు ? ⟶తమ్ముడేమన్నాడు? ; గుండె-ఎండిపోయింది⟶గుండెండిపోయింది.

2. మొదటి అచ్చు తాలవ్యమైతే (ఇ, ఈ, ఏ, ఏ-లలో ఒకటైతే) రెండోది తాలవ్యం కాకపోయినా సంధిలో తాలవ్యంగా పలుకుతాం; రాతలో సహజ రూపమేరాస్తాం. ఉదా:కోడి-ఆ?⟶కోడా?(చూ. పూర్వప్రకరణం 15,18).

3. రెండో అచ్చు ప్రత్యయం మొదటి షర్ణమైతే సంధి నిత్యం. ఉదా: జాన-ఎడు⟶జానెడు; రామ-అయ్య⟶రామయ్య; మేన-అత్త⟶మేనత్త.

4. దగ్గరకు వచ్చిన రెండు మాటల్లో మొదటిది తెలుగు బహువచన ప్రత్యయంతో ఉండి రెండోది సంస్కృత పదమైనా, మొదటిది తెలుగై రెండోది సంస్కృతపదమయినా సంధిచేయవద్దు. ఉదా : ప్రజల-అభీష్టం⟶ప్రజల అభీష్టం (ప్రజలాభీష్టం- కాదు); అన్ని-ఉద్యోగాలు⟶అన్ని ఉద్యోగాలు (అన్నుద్యోగాలు- కాదు).

5. సుదీర్ఘ సమాసమయితే తప్ప సంస్కృతశబ్దాల విషయంలో కూడా సంధి పాటించాలి. అయితే సంధి చేసినందువల్ల ఉచ్చారణ కష్టమనిపిస్తే విడదీసి రాయాలి. ఇందువల్ల లేఖనంలో ఒత్తులు కూడా తక్కువవుతాయి. ఉదా: అనైక్యం, దేశోన్నతి, అత్యున్నతపదవి, వయఃపరిమితి/వయస్సు పరిమితి (వయోపరిమితి- కాదు),మనఃక్లేశం (మనోక్లేశం-కాదు), శిఖరాగ్ర చర్చలు (శిఖర అగ్ర చర్చలు- కాదు).

6. గుణ, వృద్ధి, సవర్ణ దీర్ఘ, యణాదేశ, విసర్గ, అనునాసిక సంధులవంటివి సంస్కృతపదాలను కలిపేవి. ప్రయోగాలు గ్రహించి విసంధిగానో సంధితోనో రాయాలి. ఉదా: *గుణసంధి*: దేశ-ఉన్నతి⟶దేశోన్నతి; వృద్ధి:దేశ-ఔన్నత్యం⟶దేశౌన్నత్యం; *సవర్ణదీర్ఘం*: దేశ-అభివృద్ధి⟶దేశాభివృద్ధి; *యణాదేశం*: పరి-అవేక్షణ⟶పర్యవేక్షణ; *విసర్గసంధి*:అయః-మార్గం⟶అయోమార్గం, అతః-పూర్వc⟶అతఃపూర్వం,ఇతః-అధికం⟶ఇతోధికం; *అనునాసిక సంధి*:వాక్-మయం⟶వాఙ్మయం; *విసంధిగా*: కేంద్రం ఆదేశం (కేంద్రాదేశానికి బదులు); తాత్కాలిక ఉద్యోగాలు (తాత్కాలికోద్యోగాలకు బదులు);శాశ్వత అనుబంధప్రతిపత్తి (శాశ్వతానుబంధ ప్రతిపత్తికి బదులు); ఉత్తుంగ ఉష్ణవాయు తరంగం (దీనికి అర్థమేదైనా- ఉత్తుంగోష్ణవాయు తరంగానికి బదులు). అయితే 'ఘోర అగ్ని ప్రమాదం/ఘోరాగ్ని ప్రమాదం' అనేకన్నా 'ఘోరమైన అగ్నిప్రమాదం' అనటమే మేలు. అలాగే 'గదాకారం' అనేకన్నా 'గద ఆకారం' అనటం మంచిది. కాని 'ఆహార ఉత్పత్తి' కన్నా 'ఆహారోత్పత్తి'నయం. విరుపువల్ల అర్థబోధ సులభమవుతుందో లేదో నిర్ణయించుకోగలగటమే ప్రమాణీకరించటం. 'స్వయముపాధికల్పన' వంటివి సంధి తప్పులు కావు; తప్పు సమాసాలు, అర్థరహితాలు (స్వతంత్రోపాధికల్పన, స్వకీయోపాధికల్పన/స్వీయోపాధికల్పన అనాలి). అలాగే ఏక-ఛత్ర-ఆధిపత్యం⟶ఏకచ్ఛత్రాధిపత్యం అనాలేగాని మాటమాటదగ్గరా విరవవద్దు. మరో ముఖ్య విషయం. రెండు సజాతీయమైన మహా ప్రాణాలు సంధిగత రూపాల్లో కాని. ఒకే మాటలో ద్విత్వంగా గాని రావు. అలా సన్నిహితంగా వచ్చినప్పుడు మొదటి మహా ప్రాణం రాతలో ఉచ్చారణలో అల్పప్రాణ మవుతుంది. ఉదా: ఏకఛ్ఛత్రం/ఏకఛ్ఛత్రం అనే రూపాలు రావు. 'ఏకచ్ఛత్ర' మే అవుతుంది. భీభత్సుడు, బుద్ధి, భేధం, భాధ వంటి రూపాలుండవు. 'బీభత్సుడు, బుద్ధి, భేదం, బాధ' అనే రాయాలి.

7. మొదటిమాట చివరి దీర్ఘాచ్చుల పక్కన రెండో మాట మొదటనున్న ఇ, ఈ, ఎ, ఏ –లు వస్తే మాటల మధ్య 'య' చేరుతుంది; ఉ, ఊ, ఒ, ఓ-లు వస్తే 'వ' చేరుతుంది.ఉదా: నా-ఇల్లు⟶నాయిల్లు; ఆ- ఈగ⟶ఆయీగ; ఈ-ఎలక్షన్⟶ఈయెలక్షన్;మా-ఊరు⟶మావూరు; ఏ-ఓడ⟶ఏవోడ. విడిగా అచ్చులే రాసినా తప్పులేదుగాని ఏదో ఒకటి నియతంగా పాటించాలి.

8. కొన్నిచోట్ల పూర్వస్వరసంధి వచ్చి దీర్ఘాచ్చులు నిలిచినప్పుడు అర్థభేదం కూడా రావచ్చు. ఉదా: మా-అమ్మ⟶మామ్మ (మాయమ్మ అనే రూపం

కొన్ని ప్రాంతాల్లో ఆతేపకం). 'మా అమ్మ' అనటమే మేలు. అలాగే నా-అన్న → న్నాన్న, మా-అయ్య → మా అయ్య వగైరాలు. వ్యవహారం గుర్తించాలి.

9. మాటచివరి దీర్ఘాచ్చు తరవాత వచ్చే ప్రత్యయగతమైన హ్రస్వాచ్చు నిత్యంగా లోపిస్తుంది. ఉదా:వినే-అప్పుడు → వినేప్పుడు;పో-అక → పోక; రా-అని → రాని.

10. దీర్ఘాచ్చు తరవాత దీర్ఘాచ్చుతో మొదలయ్యే ప్రత్యయం వస్తే మాండలికంగా 'న,య, వ'-లు పెచ్చుగా చేర్తాయి. 'య' వాడటమే మంచిది. ఉదా : పోటి-ఆ → పోటీయా (పోటీనా, పోటీవా); అమెరికా-ఆ → అమెరికాయా (అమెరికానా, అమెరికావా). 'అమెరికాయేనా?' అని 'ఏనా' చివర చేర్చి రాయటం మంచిది.

11. మొదటిమాట చివరి అచ్చు ~~హల~~ాదిపదాలముందు సాధారణంగా లోపిస్తుంది. అజాదిపదాలముందు నిలుస్తుంది. మరోవిధంగా చెప్పాలంటే ప్రతి తెలుగు మాటకూ రెండు రూపాలుంటాయి. అచ్చుల ముందు హలంతంగా, హల్లులముందు అజంతంగా. ఉదా: రాముడు–ఉన్నాడు/రాముడ్-ఉన్నాడు; రాముడు–వచ్చాడు.

2. స్వరలోపం హల్లులముందు కూడా జరిగినప్పుడు ఒకేవర్గానికి చెందిన పరుషాలు సంధిలో ద్విత్వమవుతాయి. పరుషసరళాల్లో రెండోది ద్విరుక్తమై నిలుస్తుంది. ఉదా: కాపు-పిల్ల → కాప్పిల్ల; చేతి-తప్పు → చేత్తప్పు; భారత-దేశం → భారద్దేశం; పిరికి-గుండె → పిరిగ్గుండె.

13. మొదటిహల్లు ల, న-ల్లో ఒకటయి, తరవాతిహల్లు దంత్య (త, ద -లు), తాలవ్య (చ,జ,య -లు), దంతమూలీయ (స,న,ల,ర- లు), మూర్ధన్య (ట,డ,ణ,ళ- లు) వర్ణాల్లో ఒకటయితే స్వరలోపం జరుగుతుంది. ఉదా: కాలు-తో → కాల్తో; కాని-ది → కాన్ది/కాంది; మాటల -చేత → మాటల్చేత; నూలు-జుబ్బా → నూల్జుబ్బా; నూలు-సంచీ → నూల్సంచీ; పిల్ల-నాగు → పిల్నాగు; చేతుల-లో → చేతుల్లో; కాల-రాసి → కాల్రాసి;పాల-డబ్బా → పాల్డబ్బా; మాటలు-రావు → మాట్లారావు వగైరాలు. సంధి చేయకుండా రాస్తే స్పష్టంగా ఉంటుంది.

14. మొదటిమాట చివరిహల్లు మూర్ధన్యమయి, రెండోమాట మొదటిహల్లు దంతమూలీయమైనా స్వరలోపం జరుగుతుంది. ఉదా: వాడి-ని → వాణ్ని; బూటు-తో → బూట్తో.

15. మొదటిమాట చివరిహల్లు దంత్యమయి (త,ద-లు), రెండోమాట మొదటి హల్లు చజల్లో ఒకటైతే మధ్యనున్న అచ్చు లోపిస్తుంది. ఉదా: రాతి-చిప్ప ⟶రాచ్చిప్ప.

15. క్రియారూపాలు

1. తెలుగులో క్రియలు అకర్మకాలు (intransitives), సకర్మకాలు (transitives), ప్రేరణార్థకాలు (causatives) అని ప్రధానంగా మూడు రకాలు. అకర్మక క్రియలు వాడినప్పుడు వాక్యంలో కర్మ ఉండనక్కరలేదు. సకర్మకాలు క్రియను అపేక్షిస్తాయి. ప్రత్యక్ష పరోక్ష కర్మలు రెండూ ఉన్నప్పుడు ప్రేరణార్థకాలు వాడాలి. సకర్మకాలుగా అకర్మకాలుగా రెండు విధాలా వాడదగిన క్రియలు కొన్నిమాత్రమే ఉండగా విడివిడిగా త్రివిధక్రియలు ప్రత్యేక ధాతువులతో ఉన్నాయి. అకర్మకాలను సకర్మకాలుగా, ప్రేరణార్థకాలుగా మార్చే ప్రత్యయాలున్నాయి. వ్యవహారాన్నిబట్టి వీటిని గుర్తించవచ్చు. ఉదా :

(అ)	అకర్మకం	సకర్మకం	అకర్మకం	సకర్మకం
	పెరుగు	పెంచు	కలియు	కలుపు
	చూచు	చూపు	కాలు	కాల్చు
(ఆ)	సకర్మకం	ప్రేరణం	సకర్మకం	ప్రేరణం
	అను	అనిపించు	తిట్టు	తిట్టించు
	కాల్చు	కాల్పించు	మార్చు	మార్పించు

2. అకర్మకాలను సకర్మకాలుగా మార్చడానికి కొన్ని పద్ధతులున్నాయి :

అ. —ఇంచు చేర్చి : దిగు - ఇంచు → దించు

ఆ. —చు చేర్చి : కాలు -చు → కాల్చు, పడు - చు / పరుచు

ఇ. చివరివర్ణాన్ని 'పు'గా మార్చి:కలియు → కలుపు; చూచు → చూపు

ఈ. ఇంచు చేర్చి: బిగియు-ఇంచు → బిగించు;కురియు-ఇంచు → కురిపించు

ఉ. చేయు అనుబంధంగా చేర్చి : తెలియు-చేయు → తెలియజేయు

ఊ. వేయు అనుబంధంగా చేర్చి : ఆరు-వేయు → ఆరవేయు

ఎ. కొట్టు అనుబంధంగా చేర్చి : పగులు-కొట్టు → పగలగొట్టు

ఏ. తీయు అనుబంధంగా చేర్చి : అరుగు-తీయు → అరగదీయు

ఒ. పెట్టు అనుబంధంగా చేర్చి : కాగు-పెట్టు → కాగబెట్టు

'కొట్టు, తీయు, చేయు' మొదలైనవి 'గొట్టు, దీయు, జేయు'లుగా నిత్యంగా మార్తాయి. అకర్మక ధాతువు చివరి ఉకారం అకారంగా మారుతుంది. ఈ విషయం గమనించాలి. కొట్టు, తీయు వంటివి చేరినప్పుడు అకర్మకం సకర్మకంగా మారటమేగాక కొన్నిసందర్భాల్లో అర్థంలో కొద్దిపాటి మార్పుతో

పాటు క్రియావ్యాపారబోధకూడా సూచితమవుతుంది. ఉదా: అరగదీయు–అరగగొట్టు; విరగదీయు–విరగగొట్టు. ఈ జంటల్లోని అర్థభేదం వ్యవహారాన్నిబట్టి గుర్తించాలి.

3. '–కొను' ధాతువును ఇతర ధాతువులకు అనుసంధించి భిన్నప్రయోజనాలు సాధించవచ్చు. ఉదా :

అ. అకర్మకం⟶సకర్మకం: తెలియు–కొను⟶తెలుసుకొను. మొదటి ధాతువు చివరి యకారం సకారంగా మారటం గుర్తించాలి.

ఆ. వాక్యంలో ఒకటికి మించిన కర్తలుంటే 'కొను' చేరిక 'అన్యోన్యం' అనే అర్థమిస్తుంది ఉదా: తిట్టుకొను, కొట్టుకొను.

ఇ. వాక్యంలో ఒకేకర్త ఉన్నప్పుడు 'స్వార్థం' సూచిస్తుంది. ఉదా : (తన్నుతాను) తిట్టుకొంటున్నాడు వగైరా.

ఈ. ఇప్పటి భాషలో కొన్నిధాతువులు 'కొను' చేరినప్పుడే ప్రయుక్తమవుతాయి. ఉదా: పడుకొను, ఒప్పుకొను, తేరుకొను మొదలైనవి.

4. తెలుగు క్రియలను సమాపకాలు (**finite verbs**), అసమాపకాలు (**nonfinite verbs**) అని విభజించవచ్చు. సమాపకక్రియలకు సాధారణంగా కాలబోధకాలయిన ప్రత్యయాలు చేర్తాయి. పురుషవాచక ప్రత్యయాలు చేర్తాయి. అసమాపకాలకు కాలబోధకత ఉండవచ్చు. లేకపోవచ్చు. అవి ఉపవాక్యాల చివరగాని ప్రధానవాక్యంలో పదబంధం (**phrase**) స్థానంలోగాని వస్తాయి. క్రియద్వారా సూచించదలచిన వ్యాపారం పూర్తి అయితే సమాపకం. కాకపోతే అసమాపకం. అసమాపక క్రియల ద్వారా వాక్యాన్ని అనంతంగా పెంచవచ్చు. సమాపకాలద్వారా అది అసాధ్యం.

5. చేయు మొదలైన అనుబంధాలు చేర్చి నామవాచకాదులనుంచి క్రియలు నిష్పన్నం చేయవచ్చు. ఉదా: భయం⟶భయపడు, భయపెట్టు; పని⟶పనిచేయు; ఎరుపు⟶ఎర్రబడు; లో⟶లోబడు; వెంట⟶వెంటపడు.

6. ఇంచు చేర్చి సంస్కృత నామపదాదులకు తెలుగులో క్రియారూపాలు సాధించవచ్చు. ఉదా : సంతోషం⟶సంతోషించు.

7. 'ఆనా' చివర ఉన్న హిందీ, ఉర్దూ/ క్రియారూపాలకు దాని స్థానంలో⟶'ఇంచు' చేర్చి తెలుగు క్రియలు సృష్టించవచ్చు. ఉదా : పిలానా⟶పిలాయించు, బజానా⟶బజాయించు.

8. ఇంగ్లిష్ నామపదాదులకు 'చేయు' వగైరా అనుబంధాలుగా చేర్చి తెలుగు వాడుకలో క్రియారూపాలు సిద్ధం చేయ వచ్చుగాని, -ఇంచు మొదలైన ప్రత్యయాలు చేరవు. ఉదా : కాపీ→కాపీచేయు, బాట్/బాటింగ్→బాట్/ బాటింగ్ చేయు (cherish→చెరిషించు, perish→ పెరిషించు వంటి క్రియారూపాలు కవితలో కొందరు మొదటవాడి తరవాత తామే మానివేశారు. ఆలా సృష్టించవద్దు. తెలుగుకు అసహజం). హిందీ/ ఉర్దూ పదాలకు -చేయు చేర్చవచ్చు. ఉదా : ఖరాబ్-చేయు, రుబాబ్-చేయు.

9. అసమాపక క్రియా రూపాలూ, ప్రత్యయాలూ ఆయా అర్థాల్లో కిందివిధంగా ఉన్నాయి :

భావక్రియారూపం (Positive)			వ్యతిరేక క్రియారూపం (Negative)		
అర్థం		ప్రత్యయం	అర్థం		ప్రత్యయం
క్త్వార్థం	...	ఇ	...	హేత్వర్థంలో కాలపరిణామ బోధకంగా	అక
			...		
			...	వ్యాపార బోధకంగా	అకుండా
శత్రర్థం	...	తూ/తా	...		అకుండా
చేదర్థం	...	(ఇ)తే	...		అకపోతే
అప్యర్థం	...	(ఇ)నా	...		అకపోయినా
నఞ్యర్థం	...	(అ)న్	...		...
భావార్థం	...	అటం/అడం	...		అకపోవడం/పోవటం

10. పైవాటిలో భావార్థకం తప్ప తక్కినవన్నీ ఉపవాక్యం పూర్తి అయినట్లు సూచిస్తాయి.

11. ఆయా ప్రత్యయాలు చేరినప్పుడు ధాతువు చివరగాని, ప్రత్యయ స్వరూపంలో గాని వచ్చే మార్పులను సమాపక క్రియా ప్రత్యయాలతో కలిపి ఒకేచోట తరవాత సూచిస్తాం.

12. సమాపక క్రియారూపాలు కాలబోధతో ఉంటాయి. కొన్ని ప్రత్యయాల చేరికతో అవి విశేషణాలుగాకూడా ఉపయోగపడతాయి. వాటి వివరాలివి :

భావరూపం (Positive)			వ్యతిరేక రూపం (Negative)		
కాలం	అర్థం	ప్రత్యయం	కాలం	అర్థం	ప్రత్యయం
భూతం :		ఇన, ఇనా, ఎ, ఏ			+ లేదు
భవిష్యత్తు :		త, తా, తున్			అ + పురుష ప్రత్యయాలు
వర్తమానం :		తున్న, తున్నా, తున్			అటం + లేదు
	ఉభయప్రార్థన	ద			అ + వద్దు
	విధ్యర్థం	-			వద్దు
	సామర్థ్యార్థం	కల, కలుగు			+ లేని
	అనుమత్యర్థం	వచ్చు, ఇచ్చు			-అకపో, - ఇవ్వని
				నిషేధార్థం	రాదు, కూడదు
	నిశ్చయార్థం	ఆవి			ఆక్కరలేదు, అవసరంలేదు.
	కర్మణ్యార్థం	బడు			బడకుండు
	సమీప భవిష్యత్తు	ిపో			పోకుండు
	ప్రయోజనార్థం	ఆ (న్)			ఆక(న్):లేదు

13. సమాపక క్రియల చివర పురుషబోధక ప్రత్యయాలు రెండు వచనాల్లోనూ చేర్తాయి.

పురుష		ఏకవచనం	బహువచనం
ప్రథమ (third person)	మహత్తు	డు	రు
	అమహత్తు	ది	వి/(ఆ)యి
మధ్యమ (second person)		వు	రు
ఉత్తమ (first person)		ను	ము/మ్

14. ధాతువుకు భూతార్థంలో – ఇన, భవిష్యదర్థంలో – ఏ(టి), వర్తమానార్థంలో – తున్న చేరి క్రియావిశేషణాలు ఏర్పడతాయి.

15. పైన చెప్పిన 9, 12, 13, 14 సూత్రాలను 'చేయు' ధాతువుకు అనువర్తిస్తే, క్రియాది రూపాలను ఈ విధంగా ఉదాహరించవచ్చు:

అర్థం/కాలం	వివరణ	ప్రయోగం
అ. క్త్వార్థం	భూతకాలపు అసమాపక క్రియ	చేసి
ఆ. వ్యతిరేక క్త్వార్థం	పై దానికి వ్యతిరేక క్రియారూపం	చేయక/చేయకుండా
ఇ. శత్రర్థం	జరుగుతున్న పని సూచించే అసమాపక రూపం	చేస్తూ/చేస్తా
ఈ. వ్యతిరేకశత్రర్థం	పై దానికి వ్యతిరేక క్రియారూపం	చేయకుండా
ఉ. చేదర్థం	'జరిగినప్పుడు' అనే అర్థమిచ్చే అసమాపకం	చేస్తే
ఊ. వ్యతిరేకచేదర్థం	పై దానికి వ్యతిరేక క్రియారూపం	చేయకపోతే
ఎ. అప్యర్థం	'జరిగినప్పటికీ' అనే అర్థమిచ్చే అసమాపకం	చేసినా
ఏ. వ్యతిరేకాప్యర్థం	పై దానికి వ్యతిరేకార్థకం	చేయకపోయినా
ఐ. భావార్థం	క్రియావ్యాపార సూచకమైన విశేషణం	చేయటం / చేయడం
ఒ. వ్యతిరేకభావార్థం	పై దానికి వ్యతిరేక రూపం	చేయకపోవటం/డం

ఓ. నుజ్యర్థం	అనేక ప్రత్యయాలకు ప్రాతిపదిక	చేయ(న్)
ఔ. భూతకాలం	పని జరిగినట్లు సూచించే సమాపక క్రియారూపం	చేశాను ... చేశాం చేశాడు ... చేశారు చేసింది ... చేశాయి చేశావు ... చేశారు
క. వ్యతిరేక భూతం	పై వాటికి వ్యతిరేక క్రియారూపం (దీనికి మూడు పురుషల్లో, రెండు వచనాల్లో ఒకేరూపం)	చేయలేదు
ఖ. భవిష్యత్కాలం	పని జరగనున్నట్లు సూచించే సమాపకం	చేస్తాను ... చేస్తాం చేస్తాడు ... చేస్తారు చేస్తుంది ... చేస్తాయి చేస్తావు ... చేస్తారు
గ. వ్యతిరేక భవిష్యత్తు	పైవాటికి వ్యతిరేక క్రియారూపాలు	చేయను ... చేయం చేయడు ... చేయరు చేయదు ... చేయవు చేయవు ... చేయరు
ఘ. వర్తమాన కాలం	పని జరుగుతూ పూర్తికాలేదని సూచించే సమాపకం	చేస్తున్నాను...చేస్తున్నాం చేస్తున్నాడు..చేస్తున్నారు చేస్తున్నది...చేస్తున్నాయి చేస్తున్నావు...చేస్తున్నారు
చ. వ్యతిరేక వర్తమానం	పైవాటికి వ్యతిరేక క్రియా రూపం (మూడు పురుషల్లో, రెండువచనాల్లో ఒకే రూపం),	చేయటం/డం–లేదు
ఛ. ఉభయ ప్రార్థన	వక్త, శ్రోత కలిసి పని చేయడం సూచించేది	చేద్దాం
జ. వ్యతిరేక ప్రార్థన	పైదానికి వ్యతిరేకరూపం	చేయవద్దు
ఝ. విధ్యర్థకం	ఆజ్ఞ, ఆకాంక్ష వగైరా	చెయ్యి...చెయ్యండి

		సూచించేది (మధ్యమ పురుషమాత్రం - రెండు వచనాల్లోనూ)	
ట.	వ్యతిరేక విధి	పైదానికి వ్యతిరేక రూపం	చెయ్యవద్దు...వద్దండి
ఠ.	సామర్థ్యార్థం	శక్తి సూచించేది, సమాపకం	చేయగల...చేయగలుగు
డ.	వ్యతిరేక సామర్థ్యం	పైదానికి వ్యతిరేకం	చేయలేని
ణ.	అనుమత్యర్థం	ఒప్పుకోలు సూచించే సమాపకం	చేయవచ్చు, చేయనిచ్చు
త.	వ్యతిరేకానుమతి	పైదానికి వ్యతిరేక రూపం	చేయకపోవచ్చు, చేయనివ్వని
థ.	నిషేధార్థం	కాదు, కాకూడదనే సమాపక రూపం	చేయరాదు,చేయగూడదు
ద.	నిశ్చయార్థం	తప్పదని సూచించే సమాపకం	చేయాలి
ధ.	వ్యతిరేక నిశ్చయం	పైదానికి వ్యతిరేక రూపం	చేయనక్కరలేదు/ అవసరం లేదు
న.	కర్మణ్యర్థం	కర్మకు ప్రాధాన్యమిచ్చే సమాపకం	చెయ్యబడు
ప.	వ్యతిరేక కర్మణి	పైదానికి వ్యతిరేకరూపం	చెయ్యబడకుండు
ఫ.	సమీప భవిష్యత్తు	క్రియ త్వరలో జరుగుతుందని సూచించేది	చెయ్యబోవు
బ.	వ్యతిరేక సమీప భావి	పైదానికి వ్యతిరేక రూపం	చెయ్యబడకుండు
భ.	ప్రయోజనార్థం	ప్రయోజనం సూచించేది	చేయ (న్)
మ.	వ్యతిరేక ప్రయోజనం	పైదానికి వ్యతిరేక రూపం	చేయక-లేదు

16. కొన్ని ధాతువులకు విధ్యర్థంలో రూపభేదం కనిపిస్తుంది. ఉదా: తెచ్చు→తే, ఇచ్చు→ఇవ్వు,వచ్చు→రా, చచ్చు→చావు, ఆవు→కా,పోవు→పో, లేచు→లే.
17. చేయు, కోయు వంటి వాటికి విధ్యర్థంలో చెయ్యి, కొయ్యి వంటి రూపాలు వస్తాయి.

18. 'ఉండు, కొను' ధాతువులు అనుబంధక్రియలుగా చేరినప్పుడు అవి క్రమంగా ఓ, కో–లుగా మార్తాయి. ఉదా : కూర్చుండు→కూర్చో, చేసుకొను→చేసుకో.

19. ధాతువుల చివరవున్న 'చు' విధ్యర్థంలో 'వు' గానూ, 'వు' లేకుండా పూర్వాచ్చు దీర్ఘమైకూడాను వినిపిస్తుంది. ఉదా: పిలుచు→పిలువు/పిలూ. కొన్నిసందర్భాల్లో 'పిలువ్' వంటిరూపాలు వస్తాయి. ఏదోఒకటి నియతంగా వాడండి.

20. విధ్యర్థంలోని ఏకవచన రూపాల చివర 'అండి' చేరిస్తే బహువచనరూపం వస్తుంది. దీర్ఘాచ్చులతర్వాత 'అండి'లోని అకారం లోపిస్తుంది. ఉదా: విను—అండి→వినండి, రా—ఆండి→రాండి.

21. 'రా, పో'లవంటి ధాతువులను రెండుసార్లు వాడినప్పుడు రెండోసారి వచ్చిన 'రా, పో'ల దీర్ఘం హ్రస్వమవుతుంది. ఉదా :రాండి+ రాండి→రారండి, పోండి +పోండి→పోపొండి.

21. ఆకారంతో మొదలయ్యే ప్రత్యయం చేరినప్పుడు ధాతువు మధ్య 'ఉ' కారం అకారమవుతుంది. ఉదా: అరుచు + అండి→అరవండి,పలుకు + అండి→పలకండి.

23. విధ్యర్థంలోని ఏకవచనరూపాలకు 'వద్దు/ఒద్దు/వొద్దు' అనే ప్రత్యయం చేరినప్పుడు దానికి ముందున్న హ్రస్వాచ్చు 'అ'గా మారుతుంది. దీర్ఘాచ్చు మారదు. బహువచనంలో వచ్చే 'అండి' 'వద్దు/ఒద్దు/వొద్దు/'ల చివర చేరుతుంది. ఉదా: చెయ్యి—వద్దు→చెయ్యవద్దు, చెయ్యవద్దండి/చెయ్యొద్దండి. ఏదో ఒకరూపం వాడండి.

24. వ్యతిరేకవిధిలో ప్రతికాభాషలో '(అ)కు, బోకు' అనే ప్రత్యయాలు చేర్తాయి. వాటిలో ఏదోఒకటి నియతంగా వాడండి. ఉదా: చేయకు/ చేయబోకు.

25. 'లేదు, రాదు' చేర్చి వ్యతిరేకక్రియారూపాలు కల్పించేటప్పుడు ధాతువు చివరి 'ఉ' కారం అకారంగా మారుతుంది. ఉదా: చేయు—లేదు→చేయలేదు, చెప్పు—రాదు→చెప్పరాదు.

26. వ్యతిరేక భవిష్యత్తును సూచించడానికి ధాతువు చివర పురుష ప్రత్యయాలు చేర్చినపుడు ధాతువు చివరి ఉకారం అకారంగా మారుతుంది. ధాతువు చివర దీర్ఘాచ్చు ఉంటే ఈ ప్రశ్నలేదు. ఉదా: చేయు + దు→చేయదు. రా + దు →రాదు.

27. ధాతువు చివర 'అటం/అడం'చేర్చి సిద్ధం చేసిన భావార్థకరూపానికి 'లేదు' చేరి వ్యతిరేక వర్తమానక్రియ ఏర్పడుతుంది. ఈరూపం పురుష నిర్దేశం చేయదు. ఉదా: చేయు—అటం/అడం—లేదు→(నేను, వాడు, నీవు) చేయడంలేదు.

28. ఉత్తమ పురుష బహువచనరూపంలో మాత్రమే ఉండే ఉభయప్రార్థనార్థకంలో ధాతువు చివర 'దాం' చేరుతుంది. అప్పుడు ధాతువు చివరి అచ్చు లోపించి దానిముందున్న హల్లు దకారంతో సమీకరణం పొందుతుంది.ఉదా: చేయు—దాం→చేద్యాం→చేద్దాం. అయితే ధాతుగతంగా నకారం ఉంటే అది సమీకృతంకాదు (విను—దాం→విన్దాం/విందాం).మకారం ఉంటే చివరి అచ్చు లోపించదు (అమ్ము—దాం→అమ్ముదాం).

29. ధాతురూపాల చివర హ్రస్వాచ్చు ఉంటే 'అ' చేర్చి, దీర్ఘాచ్చు ఉంటే 'ను' చేర్చి తిట్లు, దీవెనలు సూచించే ప్రార్థనాద్యర్థక రూపాలు కల్పించవచ్చు. ఉదా: నీకొంపకూల (కూలు—అ), నీ ఇల్లు బంగారంగాను (కా—ను). అకర్మక ధాతువుల క్త్వార్థకరూపం చివర 'పోను' చేర్చి ఈఅర్థం సాధించవచ్చు. ఉదా: నీతెలివి మండిపోను (మండు—పోను).

30. ధాతువు చివర 'అ(న్)' ప్రత్యయం చేరిన క్రియలను అన్నంతాలంటారు. నిషేధార్థాల్లో వీటితర్వాత కాలబోధక ప్రత్యయాలుకాని, క్రియావిభక్తులు గాని చేరినప్పుడు ప్రత్యయం మొదటిపరుషాలు (క,చ,ట,త,ప-లు) సరళాలుగా (గ,జ,డ,ద,బ,-లు) మారుతాయి.ఉదా: చేయు—అ—కూడదు→ చేయగూడదు.

31. నిశ్చయా
విధ్యర్థంలో ధాతువు చివర 'ఆలి' చేరుతుంది. దీర్ఘాచ్చు చివర వుంటే 'వాలి' చేరుతుంది. ఉదా: విను—ఆలి→వినాలి. 'అక్కరలేదు, అవసరంలేదు' వంటివి ఈ రూపం చివర చేరి వ్యతిరేకార్థం ఇచ్చేటప్పుడు ధాతువు చివర 'అన్' చేరుతుంది. ఉదా : విననక్కరలేదు, పోనవసరంలేదు.

32. 'వచ్చు, కూడదు, కలడు, లేడు' వంటివి చేరి విధినిషేధ రూపాలు ఏర్పడేటప్పుడు ధాతువు అన్నంతరూపంలో ఉంటుంది. వచ్చు చేరినప్పుడు మాత్రం పురుషనిర్దేశం ఉండదు. ఉదా : నీవు/నేను/వాడు–చెయ్యవచ్చు.

33. లిపిలో 'ఆ' రాసినా భూతకాల ప్రత్యయం 'ఇ' గానే ఉంటుంది. ఉదా: చెప్పాను. 'చెప్పేను' అని 'ఏ'రాయవద్దు. కొన్ని ప్రాంతాల్లో 'ఏ'ఉన్న రూపాలకు భవిష్యదర్థముంది. ఉదా: చెప్పాను (భూతం), చెప్పేను (భవిష్యత్తు).

34. 'అను,కొను' వంటి ధాతువులమీది భూతకాలిక ప్రత్యయం 'నా' 'ది'అనే

అమహత్ ప్రత్యయానికి ముందున్న దీర్ఘాచ్చు హ్రస్వమవుతుంది. ఉదా: అను-నా-డు → అన్నాడు, అను-నా-ది → అన్నది/అనింది(మొదటిరూపం మెరుగు).

35. భూతకాలంలో 'పడు, చెడు'వంటి ధాతువుల డకారం ద్విత్వమవుతుంది. ఉదా:పడు-ఇనా-డు → పడ్డాడు, చెడు-ఇనా-ది → చెడ్డది/చెడింది (మొదటి రూపం నయం).

36. 'ఉండు' ధాతువుకున్న 'ఉన్నాడు, ఉన్నది' వంటి రూపాలు భూత, వర్తమానాలు రెంటినీ సూచిస్తాయి. ఉదా: వాడు (నిన్న) ఉన్నాడు, వాడు (ఇప్పుడు) ఉన్నాడు.

37. 'పోవు, అవు (అగు)' ధాతుపుల చివరి వకారం భూతకాలంలో యకారంగా మారుతుంది. ఉదా: పోవు-ఏ-డు → పోయాడు, అవు/అగు-ఏ-డు → అయ్యాడు.

38. వస్తి, చేస్తి(ని) వంటి భూతకాలిక రూపాలుకూడా అరుదుగా వాడుకలో ఉన్నాయి. కాని వాడవద్దు.

39. 'కలియు, పిలుచు' వంటి ధాతువుల చివరిహల్లు 'లేదు' మొదలైనవాటి ముందు వకారంగా మారుతుంది. ఉదా కలియు-లేదు → కలవలేదు, పిలుచు-లేదు → పిలవలేదు.

40. భవిష్యత్కాలరూపాల్లో 'ది' అనే పురుషప్రత్యయానికి ముందు 'తున్', ఇతరాలకు ముందు 'తా'అనే కాలబోధక ప్రత్యయం చేరుతుంది.'అను,కొను, విను' వంటి వాటిమీది తకారం టకారంగా మారుతుంది. ఉదా: వెళ్లు-తున్-ది → వెళ్ళుతుంది, చెప్పు-తా-డు → చెప్తాడు, అను-తున్-ది → అంటుంది, విను- తా-డు → వింటాడు.

41. ద్విరుక్తహల్లు చివరవున్న ధాతువులు భూతకాలప్రత్యయాలకు ముందు అద్విరుక్తమవుతాయి. ఉదా:వెళ్ళు-తున్-ది → వెళు-తున్-ది → వెళుంది. ఈ సూత్రం 'నట్టు మెట్టు, మట్టు' తప్ప తక్కిన ద్విరుక్తటకారాంత ధాతువుల్లో అద్విరుక్తడకారంగా మారుతుంది. ఉదా: నట్టుతుంది, కొడుతుంది.

42. 'ఇచ్చు, వచ్చు' వంటి ద్విరుక్త చకారాంత ధాతుపుల చివరి చకారం భూతకాల ప్రత్యయానికి ముందు అద్విరుక్త సకారంగా మారుతుంది. ఉదా: వచ్చు-తుస్-ది → వస్-తుంది → వస్తుంది.

43. 'జయించు, అనుభవించు' వంటి ధాతువుల చివరి 'ంచు', 'లేచు, కోయు'

వంటి చకార యకారాంత ధాతువుల చివరి 'చు, యు'లు భూతకాల ప్రత్యయానికి ముందు సకారంగా మారుతాయి. ఉదా: జయించు-తున్-ది→జయిస్-తుంది→జయిస్తుంది ('జయించుతుంది, అనుభవించుతున్నాడు' వంటి తప్పు రూపాలు రావు; అవి రాయకూడదు), లేచు-తున్-ది→లేస్-తుంది→లేస్తుంది, కోయు-తున్-నాడు→కోస్తున్నాడు.

44. 'అను, విను' మొదలైన ధాతువుల చివరి ఉకారం, 'పోయు, పోసు' వంటి వాటి చివర ఉకారం, తకారదకారాదిప్రత్యయాల ముందు లోపిస్తాయి. ఉదా: అను-తాడు→అన్-తా-డు→అంటాడు, పోయు/పోసు-తాం→పోస్-తాం→పోస్తాం, వినుదాం→విన్-దాం→విందాం.

45. భూతకాల ప్రత్యయాల ముందు'పోవు' ధాతువు చివరి 'వు' లోపిస్తుంది. ఉదా: పోవు-తాడు→పోతాడు, పోవు-దాం→పోదాం.

46. ధాతువులకు కింది ప్రత్యయాలు చేరి క్రియాజన్యవిశేషణాలేర్పడతాయి.

కాలం	భావార్థంలో	వ్యతిరేకార్థంలో
భూతం	ఇన	అని
భూతేతర/తద్ధర్మ	ఏ(ది)	
వర్తమాన	తున్న	

47. 'అను, వినుపడు, చెడు' వంటి ధాతువులకు 'ఇన' చేరినప్పుడు సంధివల్ల 'అన్న, విన్న, పడ్డ, చెడ్డ' వంటి క్రియాజన్యవిశేషణాలు వికల్పంగా ఏర్పడతాయి. సంధి జరగనప్పుడు 'అనిన, వినిన, పడిన, చెడిన' అనే రూపాలుంటాయి. మొదటిరూపాలు వాడండి.

48. దీర్ఘాచ్చు చివరఉన్న ధాతువుల తరవాత చేరిన 'అని' ప్రత్యయం మొదటి అచ్చులోపిస్తుంది. ఉదా: రా-అని→రాని; పో-అని→పోని.

49. క్రియాజన్యవిశేషణాల తరవాత కొన్ని అవ్యయాలు అర్థవిశేషాల్లో వస్తాయి. ఉదా: చేసే- సరికి, చేసే-వరకు, చేసే-ముందు, చేసే-లాగా, చేసే-దాకా, చేసిన-తరవాత.

50. క్రియా(జన్య)విశేషణాలమీద అకారాది అవ్యయాలే సాధారణంగా చేర్తాయి. అప్పుడు కొన్నిసందర్భాలలో అవ్యయాల మొదటి అచ్చు ముఖ్యంగా దీర్ఘాచ్చు తరవాత లోపిస్తుంది. ఉదా : చేసే/చేసిన/చేస్తున్న/చేయని-అట్టు/అట్లు, అప్పుడు, అంత, అన్న, అందుకు→చేసేట్టు, చేసినప్పుడు, చేస్తున్నంత, చేయనందుకు-మొ.

51 దీర్ఘాచ్చు చివర ఉన్న క్రియాజన్య విశేషణాల తరవాత అచ్చుతో మొద

లయ్యే అవ్యయాలు వచ్చినప్పుడు పొడిగా టుగాగమం వస్తుంది. ఉదా: చేసే-అట్టు→చేసేటట్టు/ చేసేట్టు. చేసే - అందుకు→చేసేటందుకు/ చేసేందుకు. రెండో రూపాలు వాడండి.

52. క్రియాజన్యవిశేషణాలతో సమాపకక్రియలు లేని వాక్యాలు రాయవచ్చు. ఉదా: అమె కట్టిన చీర→ఆమె చీర కట్టింది.

53. క్రియాజన్య విశేషణాల మీద సర్వనామపదాలు చేర్చి సార్వనామికవిశే ష్యాలు (pronominalized verbs/ conjugated nouns) కల్పించ వచ్చు. ఇవి తెలుగులో ప్రత్యేకం - ప్రచురం. వీటితో పురుషబోధ చేయ వచ్చు గాని కాలబోధ సాధ్యంకాదు. ఉదా: వచ్చే-వాడు, వచ్చిన-అది→ వచ్చినది, రాని-అది→రానిది మొ.

54. నామ, సర్వనామాదులకు లాగానే సార్వనామికవిశేష్యాలకు లింగవచన భేదంతో పురుషబోధతో అన్ని విభక్తుల్లోనూ రూపాలుంటాయి. ఉదా: వాడు వచ్చేవాడు, వారు వచ్చేవాళ్లు, ఆమె/అది వచ్చేది, అవి వచ్చేవి, నీవు వచ్చే వాడివి, మీరు వచ్చేవారు, నేను వచ్చేవాడిని, మేము వచ్చేవాళ్ళం; వచ్చేది, వచ్చేవి, వచ్చేదాన్ని, వచ్చేవాటిని, వచ్చేవారితో, వచ్చేవారికి, వచ్చే వాళ్లలో మొ.

55. సార్వనామిక విశేష్యాలను అన్ని కాలార్థాల్లో ప్రయోగించవచ్చు. ఉదా: నిన్న వచ్చేది, నేడు వచ్చేది, ఎప్పుడూ వచ్చేది, రేపు వచ్చేది.

56. క్రియారూపాలు తెలిసినప్పుడు నామవాచకాల మీద 'చేయు' వంటివి చేర్చి సిద్ధం చేసిన సమస్త క్రియాపదాలు వాడవద్దు. ఉదా: రక్షించాలి ('రక్షణ కల్పించాలి' కాదు), అభిలషిస్తున్నారు ('అభిలాష వ్యక్తం చేశారు'అనవద్దు).

57. సంస్కృత నామధాతువులకు 'ఇంచు' చేర్చి సిద్ధం చేసిన క్రియారూపాల విషయంలో ద్వితీయాక్షరం నుంచి (second syllable) నామరూపంలోని దీర్ఘాచ్చు కొన్ని సందర్భాల్లోనే హ్రస్వమవుతుంది. ఉదా: (నామరూపం) ఉదాహరణ-(క్రియారూపం) ఉదాహరించు ('ఉదహరించు' కాదు). అయితే నిర్ధారణ→నిర్ధరించు అవుతుంది; అభిలాష→అభిలషించు అవుతుంది.

58. 'జరుగు, ఇముడు, కలుగు' వంటి క్రియలను పరిమితంగా వాడండి. *

16. పదజాలం

1. తెలుగులో వాడుకలో వున్న మాటలను దేశ్యాలని, అన్యదేశ్యాలని రెండుగా విభజించడం మంచిది. సంస్కృతం, ప్రాకృతం, ఇంగ్లిషు, హిందీ వంటి అనేకేతరభాషలనుంచి వచ్చి చేరిన పదాలు వాడుతున్నాం. అవన్నీ అన్యదేశ్యాలే. కొన్ని అన్యదేశ్యాలు తెలుగు వర్ణ స్వరూపంతో ఉంటాయి. అవి తెలుగే అనిపిస్తాయి. మరి కొన్ని ధ్వనిభేదాలతో ఉంటాయి. కొన్ని అన్యదేశ్య ధ్వనులను తెలుగు ధ్వనులుగా మార్చి వాడుతుంటాం. పత్రికాభాషలో దేశ్యం, అన్యదేశ్యం అనే విచక్షణతో నిమిత్తం లేదు. వ్యవహారమే పరిమాణం. పీలయినంతవరకూ దేశ్యాలను, అన్యదేశ్యాలనూ కలిపి కొత్తగా సమాసం చేయవద్దు. ఇప్పటికే వాడుకలో ఉన్నవాటిని వాడవచ్చు. ఉదా : భూతద్దం, గర్భగుడి.

2. కొన్ని మాటలు పరుషాదిగా, సరళాదిగా వాడుకలో ఉన్నాయి. ఏదో ఒక రూపం నియతంగా వాడండి: కడప/గడప, పొక్క/ బొక్క, కుంట/గుంట.

3. కొన్నిమాటలు జంటలుగా వాడుకలోకి వచ్చాయి. వాటిలో రెండూ చెల్లుబాటయ్యేవే అయినా రెండో మాట అర్థం తెలియనివున్నాయి. ఉదా : రవికారటా 9, పులీపుటా 9. కొన్ని అన్యదేశ్యాలతో జతకట్టి ఉన్నాయి. ఉదా : సిగ్గూ బిడియం, సిగ్గూ శరం, సేమ్ అదే. రెండూ అన్యదేశ్యాలే లేకపోలేదు. ఉదా: పేపర్ కాగితాలు మొ. వ్యవహారపరియోజనాన్నిబట్టి వాటిని వాడండి.

4. అన్యదేశ్యాలు వాడేటప్పుడు ఏక, బహువచనాల్లో వాటికున్న అర్థభేదాలు గుర్తించి వాడండి (చూ. రూపవైవిధ్యం). ఇంగ్లిష్ వచ్చిన తెలుగువాటికి రెండు బహువచన ప్రత్యయాలు చేరాయనిపించే మాటలు వాడవద్దు. ఉదా: బాక్టీరియాలు అని రాయవద్దు. 'బాక్టీరియం'కు బహువచనం ఆంగ్లంలో 'బాక్టీరియా'. అందువల్ల 'బాక్టీరియములు' అసంది. లేదా 'క్రిములు' అని అనువదించండి.

5. సంస్కృత శబ్దాలు వాడేటప్పుడు వాటిప్రస్తుతోచ్చారణ ఎట్లా ఉన్నా రాతలో మూలరూపాలే వాడాలి. ఉదా: వృషం (ఉచ్చారణలో ఇది సాధారణంగా 'వ్రుషం'తో, పండిత వ్యవహారంలో 'వ్రిషం'తో సమానం).

6. సంస్కృతంలోని ప్రకృతి ప్రత్యయస్వరూపంమార్చకుండా,విస్తరించకుండా రాయటమే మంచి పద్ధతి. ఉదా: 'పటిష్టవంతం, ప్రయాణీకులు, గౌరవనీయం, సౌహార్ద్రం, యజమాన్యం, శక్తివంతం, (ని)బంధితం, వ్యాపితం,

చారిత్రాత్మకం, నైపుణ్యత' మొదలైనవన్నీ తప్పురూపాలు. 'పటిష్ఠం, ప్రయాణికులు, గౌరవప్రదం| స్థాసం(లేదా 'మాసనీయం' ఉత్తమం), సౌహార్దం, యాజమాన్యం, శక్తిమంతం, (ని)బద్ధం, వ్యాప్తం, చరిత్రాత్మకం/ చారిత్రకం, నైపుణ్యం' అనే రాయాలి.

7. రెండుగాని, అంతకుమించిన పదాలుగాని కలిపి ఒకే మాటగా వాడితే అది సమాసం. సమాసాల్లోని మొదటి మాట చివరి ఏకవచనంలోని విభక్తి ప్రత్యయం ఎప్పుడూ లోపిస్తుంది. ఉదా: రాముడి యొక్క బాణం⟶ రాముడి బాణం; రాముడు—లక్ష్మణుడు⟶రాములక్ష్మణులు.

8. సంస్కృత పదాలతో సమాసం చేసేటప్పుడు కింది సాధారణనియమాలు పాటించండి :

   1. అజాది పదాలు ముందుంటాయి. ఉదా : రామలక్ష్మణులు (వర్ణక్రమంలో లకారం రేఫ తరవాతిది కాబట్టి లక్ష్మణ శబ్దం ముందురాదు).

   2. స్త్రీ పురుష వాచకాల్లో సాధారణంగా స్త్రీవాచకమే మొదటి మాటగా ఉంటుంది. ఉదా: సీతారాములు.

   3. రెండూ స్త్రీవాచకాలయినప్పుడుగానీ, స్త్రీవాచకం పురుషవాచకం కన్నా సుదీర్ఘమైనప్పుడుగానీ అల్పాక్షరాల శబ్దమే మొదటిమాటగా ఉంటుంది. ఉదా: కృష్ణాగోదావరులు ('గోదావరీకృష్ణలు'కాదు), నలదమయంతులు ('దమయంతీనలులు') కాదు.

   4. రెండూ ఒకేలక్షణంగల పదాలైతే వాటిలో అధికగౌరవప్రదమయింది మొదటి మాటగా ఉంటుంది. ఉదా: గంగాకృష్ణలు (గంగ, కృష్ణ కన్నా అభ్యర్హితం).

   5. సంస్కృతంలోని పుం, నపుంసక, లింగశబ్దాల చివర సమాసంలో దీర్ఘం రాదు. ఉదా: రామలక్ష్మణులు (రామ శబ్దం పుంలింగం), శిక్షణపథకము (శిక్షణ నపుంసకం).

   6. సంస్కృతంలోని స్త్రీలింగశబ్దాల చివరి దీర్ఘం సమాసంలో హ్రస్వం కాదు. ఉదా : ఇందిరాప్రియదర్శిని (ఇక్కడ 'ఇందిర' అనరాదు. విడిగా వాడేటప్పుడు సంస్కృతపదాలచివరి దీర్ఘం హ్రస్వమవుతుంది. ఉదా: ఇందిర (ఇందిరా కాదు).

9. దేశ్యపదాలను, అన్యదేశ్యాలను కలిపి సమాసం చేసేటప్పుడు రూఢి సిద్ధాల విషయంలో తప్ప అన్యదేశ్యాలను మొదటిమాటగా వాడవద్దు.

ఉదా: భూతద్దం అనవచ్చుగాని, వర్గ కీచులాటలు, సార్వ్రాతిక సమ్మె వంటివి పరిహరణీయాలు (వర్గాల కీచులాటలు/వర్గవైమనస్యాలు అనండి; ఆలాగే సార్వ్రాతికమైన సమ్మె / పూర్తి సమ్మె అనండి).

10. పైరకం అవసరం లేనప్పుడు (రెండు అన్యదేశ్యాల మధ్య) 'పు' గాని, తెలుగుక్రియా విశేషణం 'అయిన/ఐన' గాని చేర్చవద్దు. ఉదా : దేశ విదేశాంగమంత్రి ('దేశపు' కాదు), శోభన కార్యం ('శోభనపు' కాదు), ప్రజాస్వామ్య లక్షణాలు ('ప్రజాస్వామ్యపు' కాదు), తీవ్ర సంక్షోభం ('తీవ్రమైన' కాదు), ప్రత్యేక శ్రద్ధ ('ప్రత్యేకమైన' కాదు.)

11. దేశ్యాలనూ అన్యదేశాలనూ కలిపి (మిశ్ర)సమాసం చేసేటప్పుడు విశేషణంగా వాడే మొదటిమాట తెలుగైతే మెరుగు. ఉదా : 'నూతన పోప్ ఎన్నిక'కాదు, 'కొత్త పోప్' అనండి; 'అధిక పాల ఉత్పత్తి' కాదు, 'ఎక్కువ పాల ఉత్పత్తి'. ఇంతకన్న 'పాల అధికోత్పత్తి' సర్వోత్తమం.

12. సమసించేటప్పుడు తద్ధితరూపాల వాడుక అనవసరం. ఉదా: 'వ్యావసాయిక ప్రపర్శన'కు బదులు 'వ్యవసాయ' ప్రదర్శన. 'రాసాయనిక చర్య'కు బదులు 'రసాయన చర్య', 'సాంఘికవ్యతిరేకచర్య'కు బదులు 'సంఘ వ్యతిరేకచర్య', 'ప్రాకృతిక వైపరీత్యాలు' బదులు, 'ప్రకృతి'వైపరీత్యాలు అని రాయండి.

13. అన్యదేశ్యాల సమాసం విషయంలో తత్సమ, తద్భవ భేదం గుర్తించాలి. ఉదా: 'నావికాదళం' కాదు. 'నౌకాదళం/నావికదళం' అనాలి.

14. ఇంగ్లిష్ సమాసాల్లోని పదక్రమం పాటించి తెలుగు సమాసాలు కల్పించవద్దు. ఉదా : "ex- central ministers" ⟶ 'మాజీ కేంద్రమంత్రులు' తప్పు. 'కేంద్ర మాజీమంత్రులు' అనాలి.

15. తెలుగు, ఇంగ్లిష్ నుడికారాలను సంస్కృతీకరించి సమాసాలు చేయవద్దు. ఉదా : 'దారిద్ర్య శీతల స్పర్శ' అసంగతం ('the cold touch of poverty' కి ఇది అనువాదం. 'దుర్భర దారిద్ర్యం' అంటే అర్థవంతమవుతుంది). 'శీతలగర్భం' అసందర్భం ('చల్లని కడుపు' కిది అనువాదం).

16. సంఖ్యావాచకాల తరవాత '-ఆది' గాని, '-మంది' గాని రావచ్చు. రెండూ రావు. ఉదా : 'వందలమంది ప్రజలు/వందలాది ప్రజలు' ('వందలాది మంది' తప్పు).

17. వాక్య రచన

1. తెలుగు వాక్యాలు ప్రధానంగా రెండు రకాలు. 1. క్రియారహితాలు, 2. క్రియాసహితాలు. క్రియారహిత వాక్యాలు చెప్పడం నామాఖ్యాన మని, క్రియాసహిత వాక్యాలు చెప్పటం క్రియాఖ్యానమనీ అంటారు. ఉదా: అది చెట్టు (ఇందులో క్రియలేదు – ఇది నామాఖ్యానం), వాడు వచ్చాడు (ఇందులో క్రియ ఉంది – ఇది క్రియాఖ్యానం).

2. ఒకే పదార్థాన్ని బోధించే రెండునామాలను (సర్వనామ,విశేషణాలనుకూడా నిర్మాణాన్నిబట్టి నామవాచకాలుగానే భావించాలి) ఒకేచోట చేర్చి క్రియా రహితవాక్యాలు నిర్మించవచ్చు. వీటిలో మొదటిది ఉద్దేశ్యం; రెండోది విధేయం. మొదటిది సర్వనామంగాని, సర్వనామం విశేషణంగా ఉన్న నామవాచకంగాని, విశేషనామంగాని కావచ్చు. రెండోది సిద్ధనామంగాని, విశేషనామంగాని, విశేషణాదులనుంచి నిష్పన్నమైన నామంగాని కావచ్చు.

3. విశేషణాదులకు మహద్వాచకంలో 'వాడు, వారు/వాళ్లు', అమహత్తులో 'ది, వి' చేరి నామవాచకాలు నిష్పన్నమవుతాయి. ఉదా : మంచివాడు, మంచివాళ్లు; మంచిది, మంచివి.

4. ఉత్తమ, మధ్యమ పురుష సర్వనామాలు ఉద్దేశ్యాలుగా ఉన్నప్పుడు విధేయ నామ (వాచక)ం చివర పురుషప్రత్యయాలు చేర్తాయి. ఉదా: నేను మనిషిని, నువ్వు పెద్దవాడివి.

5. క్రియారహిత వాక్యాలు, ఉపవాక్యాలుగా (subordinate clauses) ప్రయుక్తమయినప్పుడు 'అగు' ధాతురూపాలను అనుబంధించాలి. ఉదా: వాడు పేదవాడయినా గుణాల్లో పెద్దవాడే.

6. విధేయనామం చివర 'కాదు' చేర్చి అన్ని పురుషల్లోనూ వ్యతిరేకరూపాలు కల్పించవచ్చు. ఉదా: వాడు మంచివాడు కాడు, ఆమె చెడ్డది కాదు, నీవు దుర్మార్గుడివి కాదు, మీరు ధనవంతులు కాదు. ఏక బహువచనాల్లో 'కాడు, కారు, కావు, కారు, కాదు, కావు' అనే రూపాలనుకూడా ప్రత్యామ్నాయంగా వాడవచ్చు.

7. 'ఉండు' ధాతువునుంచి (ఇంగ్లిష్ 'be' వంటిది) నిష్పన్నమయిన క్రియా రూపాలు వాడకుండా కొన్ని క్రియారహితవాక్యాలు రాయవచ్చు. ఇంగ్లిషులో 'copula' (= be) నిత్యం. తెలుగులో అది వాడకపోవటం సహజం. ఉదా: ఆమెకు సిగ్గు తక్కువ, ఆవూరు చాలా చిన్నది.

8. 'ఉ' అనే ధాతురూపం చివర క్రియా విభక్తులు చేర్చి వ్యతిరేక వాక్యాలు సిద్ధం చేయవచ్చు. ఉదా: ఆయనకు పిల్లలు లేరు.

9. క్రియాసహిత వాక్యాలు రెండు రకాలు: 1. కర్తృసహితాలు, 2. కర్తృ రహితాలు.

10. కర్తృసహితవాక్యాలు క్రియాస్వభావాలను బట్టి అకర్మక, సకర్మక, ప్రేరణార్థక వాక్యాలని మూడు విధాలు. ఉదా: అకర్మక వాక్యం:వాడు నిద్రపోతున్నాడు (ఈ వాక్యంలో కర్మ ఉండదు). సకర్మక వాక్యం: ఆమె అన్నం తిన్నది (ఈవాక్యంలో కర్మ ఉంటుంది. ఇక్కడ 'అన్నం' కర్మ). ప్రేరణార్థక వాక్యం: ఆమె పాపను నిద్రబుచ్చింది (ఈవాక్యంలో కర్తను ప్రేరేపించే నామవాచకం ఉంటుంది).

11. అకర్మకక్రియ అప్రేరణార్థంలో ఉంటే దాని కర్తృపదానికి 'ను' విభక్తి (ద్వితీయ), సకర్మకక్రియ అదే అర్థంలో వస్తే దాని కర్తకు 'చేత' విభక్తి (తృతీయ) వస్తాయి. ఉదా: ఆమె అతణ్ణి ఆడిస్తున్నది ('ఆడు' అకర్మకక్రియ); ఆమె అతనిచేత ఆటలాడిస్తున్నది ('ఆటలాడించు' సకర్మకం).

12. కర్తృరహిత వాక్యాల్లో 'ఉంది' అనే క్రియారూపం ఉంటుంది. ఈవాక్యాల్లో దేహస్థితిని, మనస్థితిని బోధించే నామవాచకాలుంటాయి. 'గా' అనే అవ్యయం వాటికి చేరుతుంది. ఉదా: వాడికి ఆకలిగా ఉంది, ఆమెకు దుఃఖంగా ఉంది.

13. సాధారణంగా తెలుగువాక్యాల్లో 'కర్త - కర్మ - క్రియ'లు వరసగా వస్తాయి. (ఇంగ్లిషుక్రమం కర్త - క్రియ - కర్మ). కర్తకు తరవాత, క్రియకు ముందు క్రియావిశేషణాలుంటాయి. విశేషణం నామవాచకానికి ముందుంటుంది. కొన్ని సందర్భాలలో ఈ క్రమాన్ని మార్చి ప్రాధాన్య వివక్ష చేయవచ్చు. అలాగే క్రియాపదాన్ని నామవాచకంగా మార్చి విధేయస్థానంలో ఏక్రియేతరపదబంధమైనా వాడి ప్రాధాన్యవివక్ష చేయవచ్చు. ఉదా: అతను నిన్న ఊరినుంచి వచ్చాడు, అతడు ఊరి నుంచి నిన్న వచ్చాడు, నిన్న ఊరినుంచి అతడు వచ్చాడు, అతడు ఊరినుంచి వచ్చింది నిన్న, అతడు నిన్న వచ్చింది ఊరినుంచి, నిన్న ఊరినుంచి వచ్చింది అతడు.

14. కర్తకు వ్యాపారాదేశం చేసే వాక్యాలు విధివాక్యాలు. అవెప్పుడూ తద్ధర్మార్థకాలుగానే ఉంటాయి. వాక్యంలోని కర్త ఎప్పుడూ మధ్యమ

పురుషక ర్తృకంగానే ఉంటుంది. క ర్తృపదం లేకుండా చెప్పినా ఆవాక్యం మధ్యమపురుషక ర్తృకమే. క్రియాపదం ఎప్పుడూ ధాతురూపంలోనే ఉంటుంది. కాకపోతే ధాత్వంతాల్లో రూపభేదాలు కనిపించవచ్చు. ఉదా: (నీవు) రా, అటు (నీవు) పో. (చేయు, కోయు వంటి వాటి చివరి 'యు' ద్విరు క్తమై ఇకారాంతమవుతుంది. పూర్వాచ్చు హ్రస్వమవుతుంది. ఉదా : చేయు → చెయ్యి, కోయు → కొయ్యి. రాయు చివర ఇకారం వస్తుందిగాని, దీర్ఘాచ్చు హ్రస్వం కాదు; చివరి యకారానికి ద్విరు క్తి రాదు. ఉదా: రాయు → రాయి).

15. విధివాక్యాల్లో మూడక్షరాల ధాతువు మధ్యనున్న ఇకారం ఉకార మవు తుంది. ధాతువు చివరి 'చు, యు' - లు 'వు' గా మారుతాయి. ఉదా : కలియు → కలువు, పిలుచు → పిలువు.

16. కొన్ని ధాతువుల చివరి 'య, వ'లమీద అచ్చు లోపించి, ద్విరు క్తయవర్ణం అద్విరు క్తమై, చివరి వకారానికి ముందున్న హ్రస్వాచ్చు దీర్ఘం కావటం కద్దు. ఉదా: చెయ్యి → చెయ్య్ → చెయ్; పిలువు → పిలువ్ → పిలూ.

17. 'ఎరుగు, చెడు, జంకు, జడియు, తగు, నచ్చు, బెదురు' వంటి ధాతువులకు విధ్యర్థంలో ప్రయోగం లేదు. వ్యవహారం గు ర్తించండి.

18. కొన్ని ధాతువుల చివర ఆత్మార్థకమైన 'కొను' అనే సహాయకక్రియను చేరిస్తేనే గాని విధ్యర్థంలో ప్రయోగం లేదు. ఉదా: తెలియు — కొను → తెలుసుకో.

19. కొన్ని వాక్యాల్లో విధ్యర్థకమైన రూపాలు లేకుండానే విధిబోధ సాధ్యం. ఉదా: మీరు మా యింటికి రావాలి, తమ రిక (బయటికి) దయచేయవచ్చు.

20. తెలుగువాక్యాల్లో క ర్తరి ప్రయోగాలు (active constructions) సహజం. అయినా సంస్కృతాంగ్లాదుల ప్రభావంవల్లనూ, ఒక్కొక్కప్పుడు క ర్తృత్వం అస్పష్టంగా ఉంచవలసివస్తేనూ క ర్తృపదాన్ని విధేయంలో భాగం చేసి కర్మణిప్రయోగం (passive construction) చేయక తప్పదు. అనివార్య పరిస్థితుల్లో తప్ప ఈ అసహజ వాక్యం రాయవద్దు. ఉదా: (క ర్తరి) ఎల్లయ్య పుల్లయ్యను చంపాడు. (కర్మణి) పుల్లయ్య చేత ఎల్లయ్య చంపబడ్డాడు. (గమనిక : హత్య విషయం ఏకోర్టులోనో రుజువయ్యేదాకా పత్రికల్లో ప్రచురించకుండా ఆపలేము. కాని రుజువు లేకుండానే ఒకరు మరొకర్ని హత్య చేశారంటే ఒకప్పుడు ప్రమాదం రావచ్చు. అటువంటి సందర్భాలలో 'ఎల్లయ్య పుల్లయ్యను చంపా

ఠంటున్నారు' అని సందిగ్ధవాక్యం రాయటం క్షేమం).

21. 'ఏది...అది, ఎవరైతే...వారు' లాంటి సర్వనామరూపాలు వాడి యత్త దర్థకవాక్యాలు (**relative constructions**) రాయటం అన్యభాషా ప్రభావం వల్ల ఇటీవల వచ్చిన అలవాటేగాని, తెలుగులో సహజసిద్ధం కాదు. ఇటువంటి వాక్యాలు వీలయినంత వరకూ రాయవద్దు. ఉదా: ఎవరు తవ్విన గోతిలో వారే పడ్తారు ('ఎవరైతే గొయ్యి తవ్వారో వారే.....' అనవద్దు).

22. అసమాపక క్రియలతో ఉపవాక్యాలు (**clauses**) సంఘటిస్తే, సామాన్య వాక్యాలు సంశ్లిష్టవాక్యాలవుతాయి. ఉదా: 'వాడు వచ్చాక వీడు పొయ్యాడు' అనేది సంశ్లిష్ట వాక్యం. దీనికి 'వాడు వచ్చాడు. వీడు పొయ్యాడు' అనే రెండు సామాన్యవాక్యాలు సమాసం.

23. రెండు క్రియా పదాలకు ఒకే కర్త ఉన్న వాక్యాల్లో (=సమాన కర్తృక వాక్యాల్లో) మొదటి క్రియ ఎప్పుడూ క్త్వార్థకంగానే ఉంటుంది. ఉదా: హనుమంతుడు పిడికిలి *బిగించి* దెబ్బ కొట్టాడు ('బిగించి' క్త్వార్థకం).

24. కొన్ని సందర్భాల్లో క్రియాపదం (వ్యతిరేక) క్త్వార్థకమైనా దాన్ని హేత్వర్థకంగా ప్రయోగించవచ్చు. ఉదా: వాడు రోగం వచ్చి బాధ పడుతున్నాడు (రోగంతో అని అర్థం), అతగాడు లంచాలు తిని పొట్ట పెంచాడు (తినటం వల్ల / తినటంతో అని అర్థం). అలాగే 'వాడు తిండి లేక ఏడుస్తున్నాడు' అనవచ్చు (లేనందువల్ల అని అర్థం).

25. వాక్యాల్లో క్త్వార్థకాలు వాడి కొన్ని సమయాల్లో కాలబోధ సాధించవచ్చు. ఉదా: వాడు వచ్చి పది రోజులయింది, ఆమె పొద్దెక్కి నిద్ర లేస్తుంది, వానలు పడి పంట పండింది.

26. క్త్వార్థకాలను ద్విరుక్తం చేసి భావ తీవ్రతను, వ్యతిరేకక్త్వార్థకాలను ద్విరుక్తం చేసి కాలదీర్ఘతను వాక్యాల్లో సూచించవచ్చు. ఉదా: చెప్పిచెప్పి విసుగు పుడ్తున్నది, పడకపడక వానలు పడ్డాయి.

27. కర్త జడవాచకమైతే వాక్యంలో క్త్వార్థకం వాడి, పరిణామం సూచించవచ్చు. ఉదా: అద్దం పడి పగిలింది, పాళీ విరిగి కలం రాయడం లేదు.

28. ఏకకర్తృక క్రియలున్న వాక్యంలో ప్రధాన క్రియతో సూచించే కార్యాన్ని శత్రర్థకక్రియను ఉపవాక్యంలో వాడి సూచించవచ్చు. ఉదా: ఆమె ఎప్పుడూ నవ్వుతూ పలకరిస్తుంది, ఆయన తింటూ మాట్లాడుతుంటాడు.

29. విరుద్ధ వ్యాపారం గల క్రియలతో రెండు సామాన్యవాక్యాలనూ ఆప్యర్థక క్రియతో ఉపవాక్యాన్ని నిర్మించి ఒకే సంశ్లిష్టవాక్యంగా రాయవచ్చు. ఉదా : వాడు వస్తాడు, వీడు పోతాడు→వాడు వచ్చినా వీడు పోతాడు; వాడు రాడు, ఆమె వస్తుంది→వాడు రాకపోయినా ఆమె వస్తుంది.

30. ఒకదానిమీద మరోటి ఆధారపడిన రెండు వ్యాపారాలు బోధించే వాక్యంలో మొదటి క్రియ చేదర్థకంగా ఉండవచ్చు. ఉదా: నన్నడిగితే సమాధానం చెప్తాను, ఊరెళ్తే ఈ పని చేస్తాను.

31. ఒక వాక్యంలోని కొన్ని క్రియాపదాలు మార్చి, నామీకరించి వాటిని మరో వాక్యంలో కర్తగానో, కర్మగానో వాడవచ్చు. దీన్ని 'అనుకృతి' అంటారు. ఇది రెండు విధాలు: ప్రత్యక్షం, పరోక్షం అని. ఒకరన్న మాట తానే గాని, మరో వక్తగాని తిరిగి చెప్తే అది అనుకృతి. ప్రత్యక్షానుకృతిలో మొదటి వక్త మాటలు శబ్ద ప్రధానంగా అనుకృతమైతే పరోక్షానుకృతిలో ఆమాటల అర్థం మాత్రమే అనుకృతమవుతుంది. రెండు సందర్భాలలోనూ అనుకృతపదాల చివర వైకల్పికంగా 'అని' చేరుతుంది. ఉదా: (ప్రత్యక్షం) రామయ్య 'నా మాట విను' (అని) అన్నాడు. (పరోక్షం) రామయ్య తన మాట వినమన్నాడు/వినమని అన్నాడు. ప్రత్యక్షానుకృతిలోని ఉత్తమపురుష సర్వనామాలు ప్రథమపురుషలోకి మారినా క్రియా విభక్తుల్లో మార్పు రాదు. 'అను' ధాతువుముందు 'అని' వాడుక వైకల్పికం. పరోక్షానుకృతిలో తెలుగుభాషా వాక్యాలే ఉంటాయి. ప్రత్యక్షానుకృతిలో శబ్దాలుగాని, అర్థరహిత ధ్వనులుగాని, చేష్టలుగాని, అన్యభాషావాక్యాలుగాని ఉండవచ్చు. పరోక్షానుకృతిలో విధివాక్యాదులేమయినా ఉండవచ్చుగాని కొన్ని మార్పులు జరుగుతాయి. ఉదా: (ప్రత్యక్షవిధి) రాముడు సీతతో 'నీ వీపని చెయ్యి' అన్నాడు. (పరోక్షవిధి) రాముడు సీతను ఈపని చెయ్యమన్నాడు.

32. అనుకృతవాక్యంలో కర్త లోపించవచ్చు. ప్రధానవాక్యంలోని అముఖ్య కర్మకు 'ని/ను' వికల్పంగా చేరుతుంది. క్రియకు చివర 'ఆమ్' చేరుతుంది. ఉదా : ఈ మాట(ను) చెప్పమని సూచించు.

33. విషయార్థం బోధిస్తూ, కాంక్షను సూచిస్తూ అనుకృతి లేని వాక్యాలు 'అని' చేర్చి రాయవచ్చు. ఉదా : ఆమెకు పెళ్ళయిందని విన్నా, వాడు ఉత్త సన్యాసని నాకు తెలుసు, ఆమెకు కొత్తచీర కావాలని ఉంది, వాడికి గొడుగు కొంటేచాలని సంతృప్తి.

34. 'అని' చేర్చిన వాక్యాలు కొన్ని హేత్వర్థకాలుగా ఉంటాయి. ఉదా : నేను కొండమీది కోతి తెలేదని ఆమె అలక, సరిగా మందుతీసుకోలేదని రోగం తిరగబెట్టింది.

35. విషయార్థం బోధిస్తూ ఒక వాక్యానికి చివరి 'అది' చేర్చి నామీకరించి వాక్యరచన చేయవచ్చు. కాని ఒక్కొక్కసమయంలో భిన్నార్థాలు రావచ్చు. కాబట్టి ఇటువంటి వాక్యాలు రాసేటప్పుడు వ్యవహారబలాన్ని, అర్థస్ఫూర్తినీ గుర్తించాలి. ఉదా : నువ్వు ఏమి తిన్నదీ నాకు తెలుసు (=1 తిన్నపదార్థం, 2.తిసలేదనే సూచన).

36. క్రియాపదాన్ని భావార్థకంగా మార్చి ప్రాధాన్యవివక్షచేస్తూ వాక్యం రాయవచ్చు. ఉదా : నీవెప్పుడు వచ్చావు? → నీవు రావటం ఎప్పుడు ? (మొదటి వాక్యంలో వ్యక్తికి ప్రాధాన్యం, రెండో దాంట్లో రాకకు).

37. సమాపకక్రియల స్థానంలో భావార్థకాలు వాడి వాక్యరచన చేయవచ్చు. ఉదా : ఆమె పాడుతుంది/పాడగలదు → ఆమెకు పాడటం వచ్చు.

38. క్రియను విశేషణంగా మార్చి వాక్యరచన చేయటం సాధ్యం. ఉదా : ఆయన పూలు తెచ్చాడు → ఆయన తెచ్చిన పూలు.

39. ఇంగ్లిష్, హిందీల్లోలాగా రెండు వాక్యాలను కలిపే 'and, or, और పంటి ప్రత్యేకపదాల వాడుక తెలుగుకు సహజంకాదు. ఉదా : వాడు మరియు వీడు, వాడు లేదా వీడు (ఇటువంటి రాతలు రాయవద్దు). ఇలాంటిచోట్ల 'వాడూ వీడూ, వాడో వీడో' అని రాయండి.

40. ప్రశ్నార్థక వాక్యాలను వెంటవెంటనే రాసి సముచ్చయార్థం, వికల్పార్థం సూచించవచ్చు. ఉదా : ఆమె ఎప్పుడు వచ్చింది? ఎక్కడుంది? ఏం చేస్తున్నది ? మాట్లాడుతుందా ? లేదా ?

41. అసమాపక క్రియలతో సుదీర్ఘ వాక్యాలు రాయవచ్చుగాని, రాయవద్దు. ఉదా : వాడు అన్నాడని వీడు చెప్పాడని నాకు తెలిసిందని...; వాడు అన్నం తినక నీళ్ళు తాగక, నిద్ర పోక... మొ.

42. వీలయినంతవరకూ మహావాక్యాలు రాయవద్దు. చిన్నచిన్న వాక్యాలు అవసరంబట్టి రాస్తే సంక్షేపించటం, తొలగించటం, తిరగరాయటం సులభం.

43. అన్యదేశ్యాలు గుప్పించి వాక్యాలు రాయవచ్చు. కానీ సాధ్యమయినంత వరకు తెలుగుమాటలు వాడిన వాక్యాలే రాయండి. ఉదా : ఈయేడు వానలు అంతగా లేవు; ఈ year rains బాగా లేవు; ఈ సంవత్సరం వర్షాభావం ద్యోతకమవుతున్నది (వీటిలో మొదటి వాక్యం నయం).

18. విరామ చిహ్నాదులు

పత్రికల్లో వాడే సంకేతాలు, సంఖ్యలు, విరామ చిహ్నాలూ ఎన్నో ఉండవు. కింద సూచించిన జాగ్రతలు తీసుకుంటే చాలు:

1. ఏ వాక్యాన్నీ, పేరానూ అంకెలతో మొదలు పెట్టవద్దు.
2. అంకెలతో కొంత, అక్షరాలతో కొంత సంఖ్యావాచకాలు చెప్పవద్దు. ఉదా: '11 వేల నలభై ఏడు' కాదు. '11,047' అనిగాని, 'పదకొండు వేల నలభై ఏడు' అనిగాని రాయాలి. 'పదకొండు వేల 47' పచ్చితప్పు.
3. 'లక్షలు, కోట్లు' అనేవాటి వాడుక తగ్గించి మిలియన్లలో దశాంశపద్ధతిలో రాయండి. నేటి చట్టం ప్రకారం ఇంచ్- పౌండ్ పద్ధతి నిషిద్ధం. ఉదా: '11 కోట్ల 3 లక్షల 46 వేలు' అని రాయవద్దు. '111.346 మిలియన్లు' అని గాని, 'నూట పదకొండు మిలియన్లకు మించిన' అనిగాని రాయాలి.
4. మైళ్లు, ఫర్లాంగులు, గజాలు, అడుగులు, అంగుళాలు వాడటం శిక్షార్హం. (కిలో) మీటర్లలోకి, సెంటిమీటర్లలోకి పరివర్తనం చేయకతప్పదు. అవసరమైతే జంత్రి (reckoner) వాడండి.
5. ఉష్ణోగ్రత, తూకాలు, కొలతలు - అన్నీ దశాంశమానంలోనే ఉండాలి.
6. ఇతరుల మాటలు ఎత్తి రాసేటప్పుడు - ముఖ్యంగా శీర్షికల్లో - రెండు కామాలు తలకిందులుగా రాయండి. ఒకరు చెప్పిన మాటల్లో మరొకరి మాటలు మధ్యలో కలిస్తే అలా కలిసిన వాటిని ఒక్క inverted comma తో సూచించండి.
7. శీర్షికల్లోగాని, ఇతరత్రాగాని వక్తపేరు కూడా సూచించదలిస్తే డాష్ (-) బదులు కోలన్ (:) వాడండి.
8. ఒక ఉపవాక్యం పూర్తి అయిన తరువాతగాని, భిన్న వ్యక్తుల, వస్తువుల, బిరుదుల పేర్లు వరసవరసగా వచ్చినప్పుడుగాని కామా తప్పక వాడాలి.
9. పీలయినంతవరకూ సంక్షిప్తరూపాలు (abbreviations) మొదటిసారి వాడరాదు. ముఖ్యంగా శీర్షికల్లో వాడవద్దు. మొదట పూర్తి వివరం ఇచ్చినప్పుడు బ్రాకెట్లలో సంక్షిప్తరూపం సూచించి, ఆ మీదట సంక్షిప్తరూపం ఎన్నిసార్లయినా వాడవచ్చు.
10. సుదీర్ఘవాక్యాలు రాసేపని లేదు కాబట్టి, వాక్యం మధ్యలో (;), (:) వంటివి వాడనక్కరలేదు.

11. కులాల, మతాలపేర్ల వాడుకలో నేటి సంప్రదాయాన్ని చట్టంప్రకారం అనుసరించండి లేదా శిక్ష తప్పకపోవచ్చు. ఉదా : 'మాలమాదిగలు' తప్పు; 'హరిజన' అనే రాయాలి. 'తురక' తప్పు; 'ముస్లిం' అనితీరాలి.

అనుబంధం (సాధారణ పదాలు)

వార్తాసంస్థల వాడుకలో మామూలుగా వచ్చే కొన్ని ఇంగ్లిష్ మాటలకు తెలుగులో క్రియారూపాలు, నామ(వాచక) రూపాలు, విశేషణరూపాలు కొన్ని-కిందివిధంగా ఉంటాయి :

ఇంగ్లిష్ (క్రియ)	క్రియ	నామం	విశేషణం
acquiesce	సమ్మతించు	సమ్మతి	సమ్మతం
act	ప్రవర్తించు	ప్రవర్తన	ప్రవర్తితం
add	చేర్చు, కూర్చు	చేర్పు, కూర్పు	చేర్చిన, కూర్చిన
address	ప్రసంగించు	ప్రసంగం	ప్రసక్తం
admit	ఒప్పుకొను	ఒప్పుకోలు	ఒప్పుకొన్న
advise	సలహా ఇచ్చు	సలహా	సలహా ఇచ్చిన
advocate	వాదించు	వాదన	ఉక్తం, వివదితం
affirm	నిర్ధరించు, ధ్రువీకరించు	నిర్ధారణ ధ్రువీకరణ	నిర్ధారితం ధ్రువీకృతం
agree	అంగీకరించు	అంగీకారం	అంగీకృతం
allege	ఆరోపించు	ఆరోపణ	ఆరోపితం
announce	ప్రకటించు	ప్రకటన	ప్రకటితం
answer	సమాధానించు	సమాధానం	సమాధానితం
approve	ఆమోదించు	ఆమోదం	ఆమోదితం
argue	చర్చించు తర్కించు	చర్చ తర్కం	చర్చితం తర్కితం
ask	అడుగు ప్రశ్నించు	అడగటం ప్రశ్న	అడిగిన ప్రశ్నించిన
assent	ఆమోదించు	ఆమోదం	ఆమోదితం
attest	ప్రమాణీకరించు	ప్రమాణీకరణ	ప్రమాణీకృతం
boast	ప్రగల్భించు	ప్రగల్భం	ప్రగల్భితం
caution	హెచ్చరించు	హెచ్చరిక	హెచ్చరించిన
charge	ఆరోపించు	ఆరోపణ	ఆరోపితం

comment	వ్యాఖ్యానించు	వ్యాఖ్యానం	వ్యాఖ్యాతం
complain	మొరబెట్టు	మొర	మొరబెట్టిన
	ఫిర్యాదుచేయు	ఫిర్యాదు	ఫిర్యాదుచేసిన
concede	ఒప్పుకొను	ఒప్పుకోలు	ఒప్పుకొన్న
	అనుకూలించు	అనుకూలం	అనుకూలితం
conclude	ముగించు	ముగింపు	ముగించిన
confide	విశ్వసించు	విశ్వాసం	విశ్వసితం
	నమ్ము	నమ్మిక, నమ్మకం	నమ్మిన
consent	సమ్మతించు	సమ్మతి	సమ్మతం
	ఆమోదించు	ఆమోదం	ఆమోదితం
contend	వాదించు	వాదన	వివదితం
	కలహించు	కలహం	కలహించిన
contest	పోటిచేయు	పోటి	పోటిచేసిన
continue	కొనసాగు	కొనసాగింపు	కొనసాగిన
counter	విరోధించు	విరోధం	విరోధించిన
	ప్రతికూలించు	ప్రతికూలం	ప్రతికూలించిన
cry	రోదించు	రోదన	రుదితం
debate	చర్చించు	చర్చ	చర్చితం
declare	ప్రకటించు	ప్రకటన	ప్రకటితం
deny	అపలాపించు	అపలాపన	అపలాపితం
describe	వర్ణించు	వర్ణన	వర్ణితం
disclose	బయట పెట్టు	(బట్ట)బయలు	బయట పెట్టిన
elaborate	విపులీకరించు	విపులీకరణ	విపులీకృతం
express	వ్యక్తీకరించు	వ్యక్తీకరణ	వ్యక్తీకృతం,వ్యక్తం
fear	భయపడు	భయం	భయపడ్డ
foretell	సూచించు	సూచన	సూచితం
hesitate	సంకోచించు	సంకోచం	సంకుచితం
infer	ఊహించు	ఊహ	ఊహ్యం
	అనుమానించు	అనుమానం	అనుమితం
inquire	విచారించు	విచారం	విచారించిన
jest	అపహసించు	అపహాస్యం	అపహసితం
lament	దుఃఖపడు	దుఃఖం	దుఃఖితం

laugh	హసించు	హాసం	హసితం
lecture	ఉపన్యసించు	ఉపన్యాసం	ఉపన్యస్తం
maintain	పోషించు	పోషణ	పోషితం
	నిర్వహించు	నిర్వహణ	నిర్వహితం
mention	ఉదాహరించు	ఉదాహరణ	ఉదాహృతం
narrate	వివరించు	వివరణ	వివరించిన
note	గుర్తించు	గుర్తింపు	గుర్తించిన
object	అధిక్షేపించు	అధిక్షేపం,అధిక్షేపణ	అధిక్షేపించిన,అధిక్షిప్తం
observe	పరిశీలించు	పరిశీలన	పరిశీలితం
point out	నిర్దేశించు	నిర్దేశం	నిర్దిష్టం
proclaim	ఉద్ఘోషించు	ఉద్ఘోషణ	ఉద్ఘోషితం
pronounce	ఉచ్చరించు	ఉచ్చారం, ఉచ్చారణ	ఉచ్చరితం
prove	నిరూపించు	నిరూపణ	నిరూపితం
quote	ఉట్టంకించు	ఉద్ధరణ	ఉట్టంకితం
	ఉద్ధరించు	ఉద్ధారం	ఉద్ధృతం
refer	ప్రస్తావించు	ప్రస్తావనం	ప్రస్తుతం, ప్రస్తావితం
refute	ఖండించు	ఖండన	ఖండించిన, ఖండితం
relate	సంబంధించు	సంబంధం	సంబంధి
reply	సమాధానించు	సమాధానం	సమాధానితం
request	ప్రార్థించు	ప్రార్థన	ప్రార్థితం
	వేడుకొను	వేడుకోలు	వేడుకొన్న
respond	ప్రత్యుత్తరం చెప్పు	ప్రత్యుత్తరం	ప్రత్యుత్తరంచెప్పిన
resume	పునరారంభించు	పునరారంభం	పునరారబ్ధం
shout	గర్జించు	గర్జ(న)	గర్జితం
snap	తెంచివేయు	తెంచివేత	తెంచి(వేసి)న
threaten	బెదిరించు	బెదిరింపు	బెదిరించిన
warn	హెచ్చరించు	హెచ్చరిక	హెచ్చరించిన *

ఆధార గ్రంథాలు

తెలుగు

1. తెలుగు భాషాచరిత్ర — సంపా : భద్రిరాజు కృష్ణమూర్తి
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ

2. తెలుగు వాక్యం — చేకూరి రామారావు, మొదటి ప్రపంచ
తెలుగు మహాసభల ప్రచురణ, ఆం. ప్ర.
సాహిత్య అకాడమి

3. తెలుగు వ్యాకరణము — రావిపాటి గురుమూర్తి శాస్త్రి, వావిళ్ల
రామస్వామి అండ్ సన్స్, మద్రాసు

4. ఈనాడు భాషాపరామర్శలు—

5. తెలుగు మాండలికాలు — తెలుగు అకాడమి ప్రచురణలు

ఇంగ్లిషు

1. The News Machine — Thomson Foundation, Cardiff,
2nd revised edition, 1972

2. Textbook on Journalism —, Czechoslovik News
Agency(C T K)

3. Chicago Manual of Style — Chicago Univ. Press,
12th edition

4. Report of the Language — ed. M.R. Appa Rao,
Committee Andhra University
Publication.

తప్పొప్పులు

పేజి	లైను	తప్పు	ఒప్పు
8	13	29	28
9	13	ఉంటుంది	తప్పవు
9	17	వ్యవస్థల్లో	పరిస్థితుల్లో
12	28	తీసుకొంటుంది	తీసుకొంటాయి
13	6	రోజువారి	రోజువారీ
14	14	రాయగూడదు	రాయకూడదు
18	7	సహ	సహా
21	5	నేను	వాడు
28	24	కళ్లం	కళ్లేలు
30	1	డి/డు	టి/టు
30	12	ది, డు, లి,	డి, డు. లి
30	19	'ది, డు'	'డి, డు'
30	21	బడి_లు	బండి_లు
44	6	22, 23	17, 18
44	10	ఈపని	ఆపని
46	5	'ఆ'	'అ'
48	14	ఇ, ఈ, ఏ, ఏ	ఇ, ఈ, ఎ, ఏ
48	22	ఆబీష్టం	అభీష్టం
50	2	నాన్న	నా అన్న
50	16	హలాది	అజాది
54	9	క్వార్థం	క్త్వార్థం
55	5	భాపరూపం	భావరూపం
55	15	అవి	ఆలి
60	21	విద్యర్థం	నిశ్చయార్థం
65	15	కన్న	కన్నా
69	28	హత్యా	హత్య
75	6	విశేషణ రూపాలు కొన్ని	కొన్ని విశేషణ రూపాలు

EENADU BHASHA SWAROOPAM

ఈనాడు

వ్యవహార కోశం

తెలుగు దినపత్రికలు దశాబ్దాలుగా దేశ విదేశాల రాజకీయ, సామాజిక సమస్యలతోబాటు అనేక విషయాలను కూడా జనరంజకంగా అందిస్తున్నాయి. అయితే అప్పటప్పటికి తోచిన పద్ధతిలో సాంకేతిక పదాలు సృష్టించుకోవలసి వస్తున్నది. అందుకు ప్రధాన కారణం పత్రికా ప్రయోగానికి కావలసిన పరిభాష సిద్ధంగా లేకపోవటం.

ప్రభుత్వ సంస్థలూ, కొన్ని వైజ్ఞానిక సంస్థలూ ప్రచురించిన పదకోశాలు కొన్ని లేకపోలేదు. పత్రికలవారు కల్పించుకున్న పరిభాషా లేకపోలేదు. ప్రజాసామాన్యం వాడే మాటలు కొన్ని వీటిలో చేరలేదు. ఈ వైవిధ్యం నుంచి భిన్న సందర్భాల్లో భిన్న పదాలకున్న అర్థ భేదాలను కూడా గుర్తించి పత్రికా వ్యవహారానికి కావలసిన పరిభాషా కోశాన్ని ఈనాడు నిర్మించవలసి ఉంది.

ఈనాడు పత్రికలకు మార్గదర్శకంగా వ్యవహార కోశ మొకటి సిద్ధం చేస్తున్నది. ఇది త్వరలో వెలువడుతుందని ప్రకటిస్తున్నాం. ఇది ముఖ్యంగా పాత్రికేయులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం.